RNI NO. APTEL/2008/23088




# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 220 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం , నవంబర్, 13 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## అభివృద్ధిని అడ్డుకోవడంలో ప్రతిపక్షాలు పీహెచ్‌డీ చేశాయి

ముంబయి,నవంబర్ 12: ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్రమోదీ మరోసారి విరుచుకుపడ్డారు. అభివృద్ధిని అడ్డుకోవడంలో వారు పీహెచ్‌డీ చేశారంటూ దుయ్యబట్టారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. చంద్రాపుర్‌లో నిర్వహిం చిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా, శివసేన, ఎన్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మహారాష్ట్ర గత రెండు న్నరేళ్లలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి చెందిందన్నారు. అయితే.. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నా యని ఆరోపించారు. "రెండున్నర ఏళ్లలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడాన్ని ప్రజలంతా చూశారు. అత్యధిక విదేశీ పెట్టుబడులున్న రాష్ట్రం మహారాష్ట్ర. ఈ గడ్డపై 12 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. 100 రైల్వేస్టేషన్లను ఆధునికీకరించాం. నూతన విమానాశ్రయాలు కూడా అందుబాటులోకి వచ్చాయి" అని పేర్కొన్నారు. "ఈ అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి.

## నా పోటీ ఆంధ్రప్రదేశ్‌తో కాదు...

# న్యూయార్క్, సియోల్‌లతో పోటీ



### బెంగళూరుతో పోటీపడితే మజా ఏముంటుంది..?: రేవంత్ రెడ్డి

### బెంగళూరు, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై నగరాలతో పోటీ పడితే మజా ఏముంటుందని వ్యాఖ్య

### 'నార్త్ సౌత్' కాదు... 'సౌత్ నార్త్' ఎందుకు అనడం లేదన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్,12, తెలంగాణ పత్రిక :** తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి విషయంలో తాను పోటీపడేది పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లతో కాదని, న్యూయార్క్ సిటీ, సియోల్ వంటి నగరాలతోనే పోటీ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇంటర్వ్యూలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడేలా ముందుకు సాగుతున్నామన్నారు. బెంగళూరు, ముంబై, ఢిల్లీ,కోల్‌కతా, చెన్నై నగరాలతో పోటీ పడితే మజా ఉండనే ఉండదన్నారు. ప్రస్తుతం ప్రపంచం కుగ్రామంగా మారిపోయిం దని, కాబట్టిప్రపంచ నగరాలతో పోటీ పడాల్సి ఉందని అభిప్రాయప డ్డారు. తెలంగాణలో అదానీ పెట్టుబడులు పెడితే... అభివృద్ధి చేస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. ఇతరుల చేతుల్లో ఉన్న వాటిని లాక్కొని అదానీకి ఇవ్వాలని తమకు లేదన్నారు.
అదే బీజేపీకి, కాంగ్రెస్‌కు ఉన్న తేడా అన్నారు.ఎన్నికలకు ముందు సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలు ఇచ్చారని, వాటిని క్రమంగా అ మలు చేస్తున్నామన్నారు. తాను ఏడో గ్యారెంటీగా డెమోక్రసీని తిరిగి తెస్తానని ప్రజలకు హామీ ఇచ్చానన్నారు. అందుకే కేసీఆర్ మూసేసిన ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌ను తాను తెరిచానన్నారు. కేటీఆర్, హరీశ్ రావు కూడా అక్కడకు వచ్చి ధర్నా చేసేందుకు అవకాశం ఇచ్చాన న్నారు. 2004-2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో గుజరాత్ మోడల్ ప్రచారం కోసం కేంద్రం తరపున పూర్తి సహకారం అందించారని, అందుకే ఆరోజు సీఎంగా ఉన్న మోదీ గుజరాత్‌ను అభివృద్ధి చేసుకోగలిగారన్నారు.
ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాగే వ్యవహరించాలన్నారు. ప్రధాని మోదీ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేస్తామని చెబుతున్నారని, మరి తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు లేకుండా ఎలా చేయగలుగుతారని ప్రశ్నించారు.

**సౌత్ నార్త్ ఎందుకు అనడం లేదు?**

మీడియా ప్రతినిధి 'నార్త్, సౌత్' అంటూ ఓ ప్రశ్నవేయగా...
మీ ప్రశ్న లో వివక్ష ఉందని, 'నార్త్ సౌత్' కాదు... 'సౌత్ నార్త్' అని ఎందుకు అనడం లేదన్నారు. దానికి మీడియా ప్రతినిధి, ఓకే 'సౌత్ నార్త్'అని కరెక్ట్ చేసుకున్నారు. తెలంగాణ రూపాయి కేంద్రానికి ఇస్తే తమకు 40పైసలు మాత్రమే వస్తున్నాయన్నారు. అదే బిహార్‌కు రూ. 7, యూపీకి రూ. 2కు పైగా పోతోందన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు వస్తున్నాయన్నారు. తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఎందుకు ఉండాలని ప్రశ్నించారు.



## బడ్జెట్‌కు సిద్ధమవుతోన్న


# నిర్మలమ్మ..

### వచ్చే నెల రాష్ట్రాల ఆర్థికమంత్రులతో భేటీ

**న్యూఢిల్లీ,నవంబర్ 12:**
వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కోసం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతా రామన్ కసరత్తులు చేస్తున్నారు. దానిలోభాగంగా రాష్ట్రాల ఆర్థిక మం త్రులతో ఆమె భేటీ కానున్నారు. డిసెంబర్ 21-22 తేదీల్లో ఈ సమావేశం ఉండనుందని సంబంధిత అధికారులు వెల్లడించారు.రాజస్థాన్‌లో ఈ సంప్రదింపులు జరగనున్నాయి. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌కు సంబంధిం చి రాష్ట్రాలు తమ సూచనలు తెలియ జేసేందుకు రెండురోజుల పాటు ఆర్థిక మంత్రులతో సీతారామన్ భేటీ కానున్నా రు. అప్పుడే జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కూడా ఉంటుందని అధికారులు వెల్లడిం చారు. ఈసారి జరగబోయేది 55వ జీఎస్టీ మండలి సమావేశం. ఇదిలాఉంటే.. జీవి త, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతు న్నవేళ సెప్టెంబర్‌లో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వెలువడుతు ందని అందరూ ఆశించారు. కానీ, దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మండలి.. మం త్రుల బృందానికి ఆ బాధ్యతను అప్పగిం చింది. బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలో జీఎస్టీ రేట్ల హేతుబ ద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందానికే ఈ బాధ్యతనూ కట్టబె ట్టింది. కొంతమంది కొత్త సభ్యులు అక్టోబర్ చివరికి నివేదిక సమర్పిస్తారని ఆ సందర్భంగా నిర్మలా తె లిపారు. కాగా,జీవిత, ఆరోగ్యబీమా ప్రీమి యంలపై జీఎస్టీ తగ్గించడం పైనే మంత్రు ల బృందం మొగ్గుచూపింది.

## భూములను ఆక్రమిస్తున్న

# వక్ఫ్ బోర్డుకు ముకుతాడు: షా..



**రాంచీ,నవంబర్ 12:**
కనిపించిన ప్రతి భూమి, ఆస్తి తమదేనంటూ వాటిని వక్ఫ్‌బోర్డు తమ నియంత్రణలోకి తీ సుకుంటోందని కేంద్ర హోం మంత్రి అమి త్‌షా ఆరోపించారు. వక్ఫ్‌బోర్డులో మార్పులు తీసుకురావడానికి, సంబంధిత చట్టాన్ని సవరి ంచడానికి సమయం వచ్చిందని చెప్పారు. జార్ఖండ్‌లోని బాఘ్‌మారాలో మంగళవారం నాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ, భూములను తమ నియంత్రణ లోకి తీసుకోవడం వక్ఫ్ బోర్డుకు ఒక అలవా టుగా మారిందన్నారు. కర్ణాటకలో గ్రామస్థుల ఆస్తులనువక్ఫ్ బోర్డుకబళిస్తోందని, వారి భూ ములతో పాటుఆలయ భూములు, రైతుల భూములను తమ నియంత్రణలోకి తెచ్చు కుంటోందని అన్నారు. "ఇప్పుడు చెప్పండి. వక్ఫ్ బోర్డులో మార్పులు చేయాలా? వద్దా?" అని సభికులను ఉద్దేశించి ఆయన ప్రశ్నించా రు. వక్ఫ్‌బోర్డులో మార్పులను తాము వ్యతిరే కిస్తున్నట్టు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్,కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెబుతు న్నారని,అయితే వాళ్లుఎన్ని చెప్పినా వక్ఫ్ చ ట్టానికిసవరణలు తెచ్చే బిల్లును బీజేపీ ఆమో దిస్తుందని స్పష్టంచేశారు. చొరబాటుదా రుల కుఅడ్డుకట్ట వేసేందుకు ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతినికచ్చితంగా అమలుచేస్తామని అన్నా రు.అయితే గిరిజనలను మాత్రం ఆపరిధిలోకి తేమని ఆయన హామీ ఇచ్చారు.

## రేవంత్ నిన్ను

# వదలను..

### - ఢిల్లీలో కేటీఆర్ సవాల్



**న్యూఢిల్లీ,నవంబర్ 12:**
అనంతరం కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... రాహుల్ గాంధీ క్రోనీ క్యాపటలిజం, అవినీతి గురించి మాట్లా డుతున్నారని.. కొందరు పారిశ్రామికవేత్తలు అధికారవర్గానికి దగ్గరగా ఉండి లక్షల కోట్లు కొల్లగొ డుతున్నారని ఆరోపి స్తున్నారు... కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగా ణలో సరిగ్గా ఇలాగే జరుగుతోందని తెలిపారు.
తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా మారిందని ప్రధాని అన్నారని చెప్పారు. అలాగే తెలంగాణలో (రాహుల్-రేవంత్) ట్యాక్స్ వసూలు చేస్తున్నారని కూడా ఆరోపించారన్నారు.
"నేను ఆధారాలు తీసుకొచ్చి మీకు అందించాను. అయినా సరే ఎందుకు చర్య లు తీసుకోవడం లేదు" అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వందల కోట్ల రూపాయల కాంట్రాక్ట్‌ను తన సొంత బామ్మర్దికి అప్పగించారని.. రేవంత్ రెడ్డి తన సొంత బా మ్మర్దికి అమృత్ పంచి,
అల్లుడి కోసం కొడంగల్‌లో ఫార్మా కంపెనీ పెడు తున్నారని.. ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కొంటున్నా రని తెలిపారు. తెలంగాణలో ప్రజలను వంచించి ఎన్నికల హామీలు అమలు చేయకుండా మహారాష్ట్ర ఎన్నికల్లో రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



## నాకు నువ్వు.. నీకు నేను..

### కిమ్-పుతిన్ మధ్య రక్షణ ఒప్పందం!

న్యూఢిల్లీ,నవంబర్ 12: ఉత్తరకొరియా-రష్యా మధ్య స్నేహం మరింత బలపడుతోంది. శత్రుదేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు ఒకదానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. జూన్‌లోనే దీనిపై సంతకాలు జరిగాయని ఉత్తరకొరియా మీడియా తాజాగా వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధం, కొరియా ద్వీపకల్పంలో అమెరికా మిత్రపక్షాల మధ్య పెరుగుతోన్న సైనిక భాగస్వామ్యంతో కిమ్, పుతిన్ ప్రభుత్వాలు మరింత దగ్గరవుతున్నా యి. ఈ రెండు దేశాల స్నేహం పాశ్చాత్య దేశాలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తోన్న రష్యాకు సహకరించేందుకు ఉ.కొరియా వేలాదిమంది తన సైనికులను పంపిందని కథనాలు వెలువడ్డాయి.

## అన్నివర్గాలకు రేవంత్ వెన్నుపోటు : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**ముంబయి,నవంబర్ 12:**
తెలంగాణలో ఏడాదిగా ప్రభుత్వం నడుపు తున్న కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలతో నిత్యం ప్రజలను మోసం చేస్తోందని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిష న్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ము ంబయిలో ఎన్నికల ప్రచారం సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వచ్చి అబద్ధాలను చెప్పా రన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 సబ్ గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ తర్వాత ఎలా మోసం చేస్తోందో.. మ హారాష్ట్ర ప్రజలకు వివరించేందుకు.. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మీ ముందు కు వచ్చానని అన్నారు. ఇచ్చిన హామీల్లో 99% ఇంకా ప్రారంభంకాలేదని చెప్పారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని కిషన్‌రెడ్డి చె ప్పారు.రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ జోడీ. తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో.. అదే తరహాలో మహారాష్ట్ర ప్రజల ను కూడా మభ్యపెట్టాలని చూస్తున్నారని, ఎవరూ నమ్మొద్దని చెప్పారు.

# ఇష్టారాజ్యంగా వెలిసిన ఫ్లెక్సీలు

**- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు.**

సుల్తానాబాద్,నవంబర్-12 (తెలంగాణ పత్రిక):సుల్తానాబాద్ పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే తెలంగాణ చౌరస్తాలో, ఫ్లెక్సీలు ఇష్టారాజ్యంగా వెలిసినా మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారి ముఖ్య కూడళ్లలో ఇలాంటి ఫ్లెక్సీలు తొలగించకపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రమాదాలు సైతం జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు గుసగుస లాడుతున్నారు. మా వ్యాపార సముదాయాలకు అడ్డుగా ఉన్నాయని వర్తక వ్యాపారులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు



ఇకనైనా దృష్టి సారించి ఫ్లెక్సీలను తొలగించి, ఇక ముందు ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని కోరారు.

# అఖండ జ్యోతి కార్యక్రమానికి కలెక్టర్‌కి ఆహ్వానం

పాలకుర్తి, నవంబర్12(తెలంగాణ పత్రిక): శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ఈ నెల 15 న కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో నిర్వహించే అఖండ జ్యోతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రిక ను, స్వామి వారి ప్రసాదాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) రోహిత్ సింగ్ కి అందజేసిన ఆలయ పర్యవేక్షకులు కొత్తపెల్లి వెంకటయ్య, ఆలయ ఉప ప్రధాన అర్చకులు డీ.వి.ఆర్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్ తదితరులు.



# మంత్రి పొన్నం ను కలిసిన గ్రంథాలయ చైర్మన్

సుల్తానాబాద్,నవంబర్-12 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తన ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కందునూరి పోచయ్య ,టి.కే రాజు తదితరులు పాల్గొన్నారు



# రైతు పండించిన అన్ని రకాల వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించాలి

**- మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,11)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో పత్రికా సమావేశం సందర్భంగా మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు రైతు పండించిన వడ్లకు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పుడు సన్న రకం వడ్ల కు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పి అనడం రైతాంగాన్ని తప్పు పట్టించడమే అవుతుంది. ఈ తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం దొడ్డు వడ్లు పండిస్తారు కాబట్టి ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల వడ్లకు బోనస్ ఇచ్చి రైతుల పక్షాన నిలబడాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో



మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురుజల శ్రీధర్, మండల నాయకులు సింగిరెడ్డి శంకర్, అనుమల రవి,ఎర్ర నాగరాజు, ఆవుల మల్లయ్య, ఆవుల రాములు, కదుదుల రవి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై అవగాహన...

పాలకుర్తి నవంబర్12(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఈ రోజు విద్యార్థులకు సోషల్ మీడియా మరియు సైబర్ క్రైమ్ ల పై అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, మరియు ఎం.ఇ.ఓ పోతుగంటి నర్సయ్య సార్, ఎస్సై దూలం పవన్ కుమార్ మరియు కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు..



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఆకస్మిక తనిఖీ**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్12:సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు నిబద్ధత, అంకిత భావంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతుండగా, మంగళవారం కలెక్టర్ 17వార్డ్, 28వ వార్డ్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో భాగంగా తీసుకుంటున్న సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. సమాచారం ఇవ్వడానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పలు గృహాల వాసులను వివరాలు అడిగి ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో తు.చ. తప్పక ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయాలన్నారు.సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వేపై ప్రజలకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని, అన్ని కుటుంబాల వివరాలు సేకరణ సమగ్రంగా సేకరణ చేయాలని ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సర్వేను అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. ప్రజలు సమాచారాన్ని అందించి సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. తనిఖీలో



ఎన్యూమరేటర్లను, సూపర్వైజర్లు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ఫారాల నమోదును పరిశీలించారు. కోడ్‌లు స్పష్టంగా రాశారా, ఫార్మాట్‌లో ఉన్నాయా లేదా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా వ్రాయాలని దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ రైతులకు అవగాహన సదస్సు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 12) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నర్సింగాపూర్ రెవెన్యూ గ్రామం,నీలోజీపల్లి గ్రామానికి చెందిన కొనుకటీ అంజన్ కుమార్, తోటలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు లో సాగు లో మెలుకువలు, సస్యరక్షణ చర్యలు, నీటి యాజమాన్యం , 2022-23 సంవత్సరంలో వేసిన రైతులకు 2025 నాటికి దిగుబడి వస్తుందని ఈ తోట సాగు చేస్తున్నపటి నుండి 30వ నెల వరకు పూత తొలగించాలని తెలిపారు.మరియు రైతులందరూ సమయానికి ఎరువులు వాడాలని, తోటలను కలుపు లేకుండా ఆరోగ్యంగా కాపాడుకోవాలని, ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ గెల ధర 19144 రూపాయలు ఉందని, ఆయిల్ పామ్ టెక్నికల్ మేనేజర్ కరుణాకర్ రెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ లోకేష్, జిల్లా మేనేజర్ ప్రేమ్ సాయిరెడ్డి,రైతులు పాల్గొన్నారు కొత్త గా ఆయిల్ పామ్ సాగు చేయాలనుకుంటున్న రైతులు ఈ క్రింది నంబర్స్ నీ సంప్రదించగలరు ప్రేమ్ సాయి రెడ్డి - 9154864927. మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, సంబ లక్ష్మీరాజం, మాజీ సర్పంచ్ రామిడి శ్రీనివాస్, రైతులు ఎర్ర కిషన్, ఎర్ర బాల్రెడ్డి, కూస రవి, కమలాకర్,పెంతల రాజు, పాల్గొన్నారు.



# రహదారి పై ఉన్న చెట్ల పొదలు తొలగింపు...

పాలకుర్తి,నవంబర్12 (తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలం మైలారం విస్నూర్ గ్రామాల మధ్యలో రహదారులపై ఇరువైపులా వాహనా దారులకు రాకపోకలకు ఇబ్బందిగా మారిన చెట్లను డోజర్ సహాయముతో తొలగిస్తున్న ఎస్ఐలు పవన్ కుమార్, లింగారెడ్డి.ఈ కార్యక్రమంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# ఓర్సు గురువమ్మ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 12): వైరా మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన గొల్లపూడి మాజీ ఉప సర్పంచ్ ఓర్సు నర్సింహారావు మాతృమూర్తి గురువమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. గురువమ్మ మృతి వార్తను బీఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు ఫోన్ ద్వారా నామకు తెలియజేయగా, నామ మృతురాలి కుమారుడితో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నామ ఓర్సు నర్సింహారావు, కృష్ణ తో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా గురువమ్మ మృతికి నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# ప్రయాణికుల ఆభరణాలు కొట్టేసిన ఆర్టీసీ డ్రైవర్...

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 12): తరచుగా ప్రయాణికులు తమ వస్తువులను బస్సులోనే మర్చిపోతుంటారు. మానవతా ధృక్పథంతో చాలా మంది కండక్టర్లు , డ్రైవర్లు నిజాయితీగా వస్తువులను డిపో డీఎం కు లేదా సమీప పోలీస్ స్టేషన్ల లో అప్పగించి తమ నిజాయితీని చాటుకుంటారు. కానీ, ఇప్పుడు చెప్పే మ్యాటర్ రొటీన్‌కు భిన్నంగా జరిగింది.తాజాగా, ఆర్టీసీ బస్సులో వరంగల్ నుంచి ఓ మహిళ నిజామాబాద్ కు వెళ్తుంది. అయితే, తన బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను సదరు మహిళ, డ్రైవర్ సీటు వెనకాలే భద్రంగా పెట్టింది. ఈ క్రమంలోనే ఆ బ్యాగ్‌పై కన్నేసిన బస్సు డ్రైవర్ బంగారు ఆభరణాలను సైలెంట్‌గా నొక్కేశాడు. అయితే, ఆ తతంగాన్ని అంతా అక్కడే ఉన్న ఓ ప్రయాణికుడు తన సెల్‌ఫోన్‌లో రికార్డ్ చేశారు. దీంతో ఆగ్రహించిన ప్రయాణికులు బస్సు డ్రైవర్‌ను ప్రశ్నించగా.. మొదట కింద పడితే తీసుకున్నా అంటూ బుకాయించాడు. ఆ తరువాత వీడియో చూపించి



నిలదీయగా తానే తీశానని తప్పును ఒప్పుకున్నాడు. ప్రయాణికులు భద్రత కల్పించాల్సిన ఉద్యోగి ఇలాంటి పనులకు పాల్పడుతుండటంతో సదరు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# గులాబీ జెండా రైతన్నకు అండా

**-బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-12 (తెలంగాణ పత్రిక): రైతులందరికి రుణమాఫీ చెయ్యాలని, రైతుబంధు నిధులు విడుదల చెయ్యాలని, దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాదయాత్ర లో సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, రైతుల కోసం పోరాటం చేస్తున్నామని, సగటు రైతుకు న్యాయం జరిగే వరకూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామని అన్నారు. కెసిఆర్ రైతు బాంధవుడని, రైతును ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలు బాగుపడ్డట్టు చరిత్రలో లేవని



అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల నిరసన...

పాలకుర్తి,నవంబర్12 (తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో నిన్న కొడంగల్ లో కలెక్టర్ పై దాడిని ఖండిస్తూ రెవెన్యూ అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన పాలకుర్తి మండల రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది



# సిపిఎం మండల కార్యదర్శి గా సైదులు..

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 12:సిపిఎం మండల కార్యదర్శి గా మండలంలోని మునిగల వీడు గ్రామానికి ఆ పార్టీ సీనియర్ నాయకులు సంపెల్లి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నెల్లికుదురులో నిర్వహిస్తున్న పార్టీ మహాసభలలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఈ మేరకు సైదులును ప్రకటించారు. సభ్యులుగా తిలక్, పెరుమాండ్ల బాబు గౌడ్, తోట నరసయ్య బాణాల యాకయ్య నలమాస ఏకాంతం రామరాజు సమ్మయ్య ఉప్పలయ్య తోటయాకయ్య లు ఎంపికైనట్లు చెప్పారు. సైదులు 1993 నుంచి సిపిఎం లో పనిచేస్తూ పలు పదవులు నిర్వహించారు. మండల కార్యదర్శిగా మూడుమార్లు ఎంపికయ్యారు.

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# 1931 జనాభా లెక్కలేనా..?

దేశంలో సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించాలన్నా.. వెనుకబడిన వర్గాలు ముందుకు వెళ్లాలన్నా.. కులగణన ఒకటే మందు అని చాలా మంది నమ్ముతున్నారు. జమానా లెక్కలు కాకుండా లేటెస్ట్ సెన్సెస్ తోనే అసలైన పేదల గుర్తింపు సాధ్యమవుతుందన్నారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం చేయబోతున్న సర్వే దేశానికే రోల్ మోడల్ గా ఉంటుందంటున్నారుబీసీలకు రిజర్వేషన్లు, వారి జనగణన ఇష్యూ దేశవ్యాప్తంగా మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. దేశంలో బీసీల జనాభా లెక్కలు తీయాలన్న డిమాండ్లు ఈనాటివి కావు. అయితే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మాత్రం ఈ లెక్కలు తీసేందుకు ముందుకు రావడం లేదంటున్నాయి విపక్షాలు. అసలు బీసీల్లో ఏయే కులాల్లో ఎంత మంది ఉన్నారన్న విషయం తెలిస్తే వారి సమగ్ర సంక్షేమానికి వీలవుతుందని బీసీ సంఘాల ఆలోచన. అందుకోసం బీసీ జనగణన ఒక్కటే మార్గమంటున్నారు.దేశ జనాభాలో ఎక్కువ శాతం బీసీలే ఉన్నారు. బీసీల సంఖ్య 70 కోట్ల ఉన్నట్లు ఓ అంచనా ఉంది. ఆ లెక్కన ఇది 56 శాతం. 90 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే ఇప్పటికీ బీసీ రిజర్వేషన్లు కొనసాగుతున్నాయంటున్నారు. పదేళ్లకోసారి దేశంలో జనాభాను లెక్కిస్తున్నా.. అందులో దళితులు, గిరిజనుల సంఖ్యపై మాత్రమే స్పష్టమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. అయితే జనాభాలో ఓబీసీతో పాటు ఏ ఏ కులాల వారు ఎంతమంది ఉన్నారన్న సమగ్ర సమాచారం సేకరించడం లేదు. దేశంలో 1931లో చేసిన జనాభా లెక్కలే సంపూర్ణంగా కులగణనలతో చేసిన సమగ్ర లెక్కలుగా ఉన్నాయంటున్నారు.ఇప్పటికీ అవే ఆధారంగా మారాయి. 1979లో బీపీ మండల్ నేతృత్వంలో రెండో బీసీ కమిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ బీసీల జనాభాను 52 శాతంగా లెక్కగట్టి వీరికి విద్య, ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని 1980లో రిపోర్ట్ ఇచ్చింది. ఈ సిఫార్సులు 1992 నుంచి అమల్లోకి వచ్చాయి. దేశంలో 3,743 కులాలను బీసీలుగా మండల్ కమిషన్ తేల్చింది. అయితే కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ లిస్టులో 2,479 కులాలు మాత్రమే ఉన్నాయి. సర్వే చేస్తేనే బీసీల్లో ఉన్న కులాల లెక్క తేలే ఛాన్స్ ఉందంటున్నారు.2017లో జస్టిస్ రోహిణి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ను నియమించింది. ఓబీసీ జాబితాను వర్గీకరించడం ఈ కమిషన్ పని. ఇప్పటికి ఈ కమిషన్ గడువును 13సార్లు పొడగించారు. ప్రస్తుతం బీసీల జనగణనపై కాంగ్రెస్, జేడీయూ, సమాజ్ వాదీ సహా మరికొన్ని పార్టీలు అగ్రెసివ్ గా వెళ్తున్నాయి. వీలైన ప్రతిసారీ మోడీ సర్కార్ పై ఒత్తిడి పెంచుతున్నాయి. బీసీ కుల గణనతో చాలా లాభాలు ఉన్నాయని బీసీ సంఘాలు, విపక్షాలు అంటున్నాయి. వెనుకబడిన మెజార్టీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలు చేయడం, జనాభాకు తగ్గట్లుగా విద్యా, ఉద్యోగాల్లో తగినంత ప్రాతినిథ్యం దొరకడం, బీసీల్లోని పేదలకు రిలీఫ్ లభిస్తుందని అంటున్నారు.సీన్ కట్ చేస్తే బీసీల లెక్కలు తీసేందుకు మోడీ ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తోందన్న ప్రశ్నలు వస్తున్నాయి. కులగణనపై సుప్రీంకోర్టు అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం కులాల వారీగా వెనుకబడిన తరగతుల జనగణన చేపట్టడం పాలనాపరంగా కష్టమని తెలిపింది. అయితే దీన్ని విపక్షాలు, బీసీ సంఘాలు తప్పు బట్టాయి. బీసీ కులాల వారీ లెక్కలు తీస్తే అందరికీ రిజర్వేషన్లు కల్పించడం కష్టమన్న ఆలోచనతో ఉన్నారా అన్న డౌట్లు వస్తున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్ల కోటా 50 శాతం దాటొద్దని సుప్రీం తీర్పు ఉంది. ఆ లెక్కన చూసినా ఈ సబ్జెక్ట్ ముట్టుకుంటే మొదటికే ఇబ్బంది వస్తుందన్న ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఉందా అన్నది కీలకంగా మారింది.నిజానికి 2010లో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు.. ఇదే బీజేపీ నాయకులు.. బీసీ కులాల వారిగా లెక్కలు తీయాలని పార్లమెంటులో డిమాండ్ చేశారు. ఇప్పుడు అదే బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. అటు బీసీల కులాల వారీ జనాభా లెక్కలు తీయడంతో పాటే పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆర్.కృష్ణయ్య వంటి నేతలు డిమాండ్ చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తేలాలంటే, బీసీల లెక్కలు తప్పనిసరిగా ఉండాలని గతంలో సుప్రీం ఆదేశించింది. లేకపోతే రిజర్వేషన్లు లేకుండానే ఎన్నికలు జరపాలని గతంలో తీర్పు ఇచ్చింది. దీంతో చాలా రాష్ట్రాల్లో కన్ఫ్యూజన్ మొదలైంది. కొన్ని రాష్ట్రాలు సొంతంగా బీసీల లెక్కలు తీసే పనిలో పడ్డాయి. ఇక తెలంగాణలో ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులను సర్వే చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఆయా ప్రాంతాలలోని జనాభాను బట్టి అక్కడ సిబ్బందిని నియమించారు. ఎన్యూమరేటర్ రోజువారీగా తనకిచ్చిన షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తయ్యే వరకు పనిచేస్తారు. నేటి నుంచి జరిగే ఈ సర్వేలో ప్రతి కుటుంబ యజమానిని నేరుగా ఎన్యుమరేటర్ కలిసి వివరాలు సేకరిస్తారు. యజమాని లేకుంటే తగిన ఆధారాలు చెప్పే ఏ కుటుంబ సభ్యుడున్నా సరిపోతుంది. ఇలా సేకరించిన సమాచారం మొత్తం ఈ నెల చివరి నాటికి ఆన్‌లైన్‌లో అప్లోడ్చేస్తారు. సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల, విద్య, ఉపాధి వంటి అంశాలను సేకరించనున్నారు. వివరాల సేకరణ అనంతరం సంబంధిత ఇళ్లకు స్టిక్కర్లు అంటించనున్నారు. ఏ రోజు.. ఏ గ్రామంలో.. ఏ వార్డులో.. ఏ సమయంలో.. సర్వే చేయపట్టనున్నారనే సమాచారాన్ని ముందే ఆయా ప్రాంతాల్లోని వారికి చాటింపు, మైకుల్లో ప్రచారం ద్వారా తెలియజేస్తారు. సర్వేలో భాగంగా ఎలాంటి ఫోటోలు, గుర్తింపు పత్రాలు స్వీకరించరు.

# సకాలంలో సర్వే పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝజిల్లాలో 26 శాతం సర్వే పూర్తి

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్12:**ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ జిల్లాలో సకాలంలో పూర్తి చేసేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, ప్రతి రోజు నిర్దిష్ట లక్ష్యం మేరకు ఇండ్ల సర్వే జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు .మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్ష నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, ఎదురవుతున్న ఇబ్బందులు, చేపట్టాల్సిన చర్యలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 1531 ఈబీ బ్లాక్ లలో 1 లక్షా 92 వేల 432 ఇండ్లలో సర్వే చేపట్టాల్సి ఉండగా ఇప్పటి వరకు మొత్తం 49 వేల 918 ఇండ్లలో (26 శాతం) సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. గంభీర్ రావు పేట, ముస్తాబాద్ ,ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి మండలాల్లో సర్వే నిర్వహణలో వేగం పెంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి రోజు సకాలంలో ఎన్యుమరేషన్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. మండలాల్లో సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ లతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, టీచర్ల స్థానం లో రిజర్వ్ సిబ్బంది వాడుకొని సర్వే వేగంగా జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి స్వచ్ఛందంగా మాత్రమే సమాచారం తీసుకోవాలని ఎక్కడ ఎటువంటి సమాచారానికి బలవంతం చేయవద్దని కలెక్టర్ సూచించారు. సర్వే కారణంగా ఎటువంటి పథకాలు కోల్పోమని ప్రజలకు భరోసా కల్పించాలని, అపోహలు తొలగిస్తూ ప్రజల నుంచి సమాచారం సేకరించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వేములవాడ, సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారులు రాజేశర్ , వెంకట ఉపేందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## క్షణికావేశంలో ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ఆత్మహత్యలకి పాల్పడడం బాధ కలిగిస్తోంది-వి.సి గోవర్ధన్

### స్వాతి ప్రియ మృతిపై సంతాపం తెలియజేసిన బాసర త్రిబుల్ ఐటీ

### ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం









**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-12-తెలంగాణ పత్రిక:-** బాసర త్రిబుల్ ఐటీ లో పియుసి సెకండియర్ చదువుతున్న స్వాతి ప్రియ ఆత్మహత్య చేసుకున్న ఘటన తమను కలిసివేసిందని క్షణికావేశంలో విద్యార్థులు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమని త్రిబుల్ ఐటీ వి.సి గోవర్ధన్ అన్నారు. మంగళవారం బాసర త్రిబుల్ ఐటీ క్యాంపస్ లో స్వాతి ప్రియ చిత్రపటానికి పూలమాలవేసి సంతపం తెలియజేశారు. విద్యార్థులకు సమస్యలు ఉంటే తప్పకుండా పరిష్కరించే దిశగా యాజమాన్యం ఉందని ఇలాంటి అపోహలకు తావు లేకుండా విద్యార్థులు ఏ సమస్య ఉన్న యాజమాన్యంతో చెప్పుకోవచ్చని కానీ క్షణికావేశంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు ఉజ్వల భవిష్యత్తును విద్యార్థులు కోల్పోవడం బాధాకరమని అందుకు స్వాతి ప్రియ మృతికి సంతాపంగా మంగళవారం త్రిబుల్ ఐటీ క్యాంపస్ లో స్వాతి ప్రియ ఫోటోకి పూలతో సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏ సమస్య ఏ సమస్య ఉన్న తప్పకుండా తమ దృష్టికి తీసుకురావాలని ఇలాంటి తప్పుడు ఆలోచనలు మానుకొని చదువుపై దృష్టి సారించి తమనే నమ్ముకుని ఉన్న కుటుంబాలకు ఆసరాగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం మరియు సిబ్బంది విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## మృతుడి నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**గూడూరు గ్రామ పంచాయతీ పరిధికి చెందిన ఎస్సీ కాలనీ వాసి, నాగుల మహేందర్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా, వారి గృహానికి చేరుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి, మీ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి, తాత్కాలిక సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేసిన, గూడూరు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్. వీరితో పాటుగా గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్నయాదవ్, , టౌన్ ప్రధాన కార్యదర్శి దోమ ఉపేందర్,గోనే శోభన్ బాబు, పత్యం వెంకన్న, మాజీ వార్డు సభ్యుడు హెచ్. శివ, గోపగాని యాదగిరి గౌడ్, మండల మల్లేష్ యాదవ్, పంజరబోయిన శ్రీనివాస్, ఓర్సు ధర్మేందర్, శివరాత్రి నాగరాజ్, మూడు మహేష్, చందులాల్, సూరయ్య, అనిల్, గుండమాల మల్ల స్వామి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులపై దాడిని ఖండిస్తూ

### నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన వెల్దుర్తి రెవెన్యూ సిబ్బంది

### దాడికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలి తహసీల్దార్ కృష్ణ




**వెల్దుర్తి నవంబర్12 తెలంగాణ పత్రిక**మండల కేంద్రమైన వెల్దుర్తి లో మంగళవారం రెవిన్యూ ఉద్యోగులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు.వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి చేయడాని నిరసిస్తూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సంఘాల పిలుపుమేరకు మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో వికారాబాద్ కలెక్టర్ రెవెన్యూ అధికారులపై దాడిని ఖండిస్తూ రెవిన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై అధికారులపై రైతులు గ్రామస్తులు దాడి చేశారు. ఈ దాడిలో అధికారుల వాహనాలు ధ్వంసం అయ్యాయి కార్ల అద్దాలు పగిలిపోయాయి కొంతమంది అధికారులకు గాయాలు అయ్యాయి. దాడి చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ ఉద్యోగుల పక్షాన వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయ భరత్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలబైరవ ఆలయంలో కార్తీక మాస ఏకాదశి పూజలు, ఆకాశ దీపాలంకరణ,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 12( తెలంగాణ పత్రిక)**ఉప్పల్ హెచ్ఎండిఎ లేఔట్ నందు స్వయంభుగా వెలిసిన కాలభైరవ స్వామి ఆలయంలో విశేష కార్తీకమాస ఉత్సవాల లో ఏకాదశి సందర్భంగా ఆలయ కమిటీ తో కలిపి విశేష పూజలు ఏర్పాటు చేశారు, సాయంకాలం విశేష పూజల అనంతరం ఆకాశదీపాలంకరణ ఆలయ నిత్య పూజ ఆలయ అర్చకులు రామకృష్ణ పంతులు ఆధ్వర్యంలో కన్నయ్య పంతులు పూజలు జరిపారు అశేష భక్తజనం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## ఆర్డీవో-తహసిల్దార్ ధాన్యం సెంటర్స్ తనిఖీ





**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 12:**మండలంలోని రామన్నగూడెం పి ఎస్ సి ఎస్ ధాన్యం కొనుగోలు సెంటర్ ను తొర్రూర్ ఆర్డీవో జి.గణేష్ తహసిల్దార్ కోని చింతల రాజుతో కలిసి మంగళవారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. కొనుగోలు సెంటర్లలో రైతులకు కావలసిన సామాగ్రిని సత్వరమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సంబంధిత రికార్డులను సరిగా నిర్వహించాలన్నారు.అనంతరం తహసిల్దార్ రాజు కాచికల్ సెర్ఫ్ ఐకెపి ఆధ్వర్యంలోని, రామన్నగూడెం పిఎసిఎస్ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. సన్న రకం దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా రాసులు పోయాలని సూచించారు.రైతులకు ఇబ్బంది కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు.కార్యక్రమంలో ఆర్ఐ ఎండి అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## 16న కలెక్టరేట్లు, ఆర్డిఓ, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి

### -జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దండుగుల వంశీ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)** :రాష్ట్రంలోని 14 లక్షల మంది విద్యార్థుల స్కాలర్ షిప్ లనుతక్షణమే విడుదల చేయాలని, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఈ నెల 16న రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు చేపడతారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ మాజీ సభ్యుడు కృష్ణయ్య తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆదేశాల మేరకు 16న జగిత్యాల జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు కళాశాలలను బహిష్కరించి జగిత్యాల జిల్లాలోని కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయలు, ఎంఆర్ఓ కార్యాలయాలను ముట్టడిస్తామని జగిత్యాల జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దండుగుల వంశీ ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ ఫీజు బకాయిలు 4 వేల కోట్లు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను అనుగుణంగా విద్యార్థుల స్కాలర్ షిప్ ను రూ. 5500 నుంచి 20 వేలకు పెంచుతూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే 11 నెలలకు గడిచిన్నప్పటికీ ఇంతవరకు స్కాలర్షిప్ లకు ఒక్క రూపాయి కూడా బడ్జెట్లో కేటాయించకపోవడం తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల దురదృష్టమని అన్నారు.

## నర్సాపూర్ పరిధిలోని రామారావు చెరువులో చేప పిల్లను వదలి నా స్థానిక ఎమ్మెల్యే



**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:12( తెలంగాణ దినపత్రిక )** పురపాలక సంఘం నర్సాపూర్ పరిధిలోని రాయారావు చెరువు యందు జిల్లా మత్స్య సహకార సంఘం వారి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి , మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్.మత్స్యకార ఏడి మల్లేష్ చేప పిల్లలను వదలడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో ఎం మధులత వైస్ చైర్మన్ నయీముద్దీన్ మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ కౌన్సిలర్ ఎరుకల యాదగిరి నర్సింగరావు సూరారం నరసింహులు సత్యం గౌడ్ శివకుమార్ మొహమ్మద్ అలీ ఫైజాన్ జ్ఞానేశ్వర్ షేక్ హుస్సేన్ జాన్ రాకేష్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# పెద్దపల్లి జిల్లాలో పాదాచారులను ఢీకొట్టిన కారు



**- ఇద్దరు మహిళలు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-12 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లా కేంద్రం శివారులోని రంగంపల్లి వద్ద మంగళవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది, ఓ కారు వేగంగా వచ్చి, అదుపుతప్పి.. నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు మహిళలను ఢీకొట్టింది. దీంతో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. ఆమెను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ మహిళ పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం, ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ పెద్దపల్లి లోని ఉదయనగర్‌కు చెందిన అమృత, భాగ్య అని అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించేలా చర్యలు

- ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్
- వికారాబాద్ ఘటనలో నిందితులకు కఠిన శిక్ష విధించాలి
- వికారాబాద్ ఘటన పై నిరసన కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా రెవెన్యూ సిబ్బంది



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-12 (తెలంగాణ పత్రిక): రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ సిబ్బంది, వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ సిబ్బంది, కలెక్టర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి వేణు, రెవెన్యూ సిబ్బంది నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ట్రెస్సా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ, వికారాబాద్ ఘటన చాలా దురదృష్టకరమని, అధికారులపై దాడులు చేయడం, ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అనేక రకాలుగా అందించే సేవలను విస్మరిస్తూ, పూర్తి అవగాహన రాహిత్యంతో భౌతిక దాడులకు దిగడం దుర్మార్గమని అన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించాలని, అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. ట్రెస్సా అసోసియేట్ అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే ఫార్మాసిటీ కోసం భూసేకరణ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, కోడా ప్రత్యేక అధికారి, రెవెన్యూ సిబ్బంది పై గ్రామస్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటూ పని చేసే రెవెన్యూ సిబ్బందిపై దాడులు అవాంఛనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులపై దాడులు చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని, వారిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో భూసేకరణ కోసం వెళ్లే రెవెన్యూ సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అనంతరం ట్రెస్సా జిల్లా కమిటీ తరపున రెవెన్యూ సిబ్బంది డిమాండ్లను వివరిస్తూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ట్రెస్సా అధ్యక్షులు వకీల్, పెద్దపల్లి జనరల్ సెక్రెటరీ మహేష్, పెద్ద ఎత్తున రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాటిమీద ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



పాలకుర్తి, నవంబర్12 (తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ పాటిమీద ఆంజనేయ స్వామి ఆలయంలో నవంబర్15 (శుక్రవారం)రోజున కార్తీక పౌర్ణమి పురస్క రించుకుని 'సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు' మరియు సాయంత్రం 5గంటలకు 'దీపోత్సవం' కలదు. ఈ వ్రతంలో పాల్గొనే భక్తులు ఫోన్ నెంబర్ 9963863862 ను సంప్రదించగలరని రఘు శర్మ పురోహితుడు తెలియజేశారు

# ప్రభుత్వ భూమి కబ్జా అడ్డు అదుపు లేకుండా పోతున్న కబ్జాదారుల ఆగడాలు

- ప్రభుత్వాలు మారిన.. ఆగని భూ కబ్జాలు
- ఆందోల్ నియోజకవర్గం లో అడ్డగోలుగా కొనసాగుతున్న భూ ఆక్రమణలు
- పట్టించుకోని అధికారులు గడి పెద్దాపూర్ లో అసైన్డ్ భూమి కబ్జాలు
- ప్రభుత్వ అధికారులు తీరు మార్చుకోవాలి

తెలంగాణ పత్రిక నవంబర్ (12): అల్లదుర్గం ఆందోళ్ నియోజకవర్గం:-అల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ శివారులోని సర్వేనెంబర్ 863 /1లో గల సుమారు 10 ఎకరాల 12 గంటల భూమిని కొందరు వ్యక్తులతో పాటు హైదరాబాద్కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ అసైన్మెంట్ భూమిని కబ్జా చేసుకొని దర్జాగా ఫెన్సింగ్ వేశారు అల్లదుర్గం మండల తహసీల్దార్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఏలాంటి చర్య తీసుకోవడం లేదు తాసిల్దార్ పెడచెవున పెడుతున్నారు దీంతో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో భూకబ్జాలు జోరుగా సాగాయని ప్రచారం చేసుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అదే దారిలో భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి ఇందుకు నిదర్శనమే అల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ లోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కావడం ఈ విషయంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎవరు స్పందించ లేకపోవడం విచారకరం ఇప్పటికైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొవలను ప్రజలు కోరుతున్నారు క్రీడా ప్రాంగణానికి మూడు ఎకరాల భూమి కేటాయించారు అందులో కేవలం ఒక ఎకరా మాత్రమే క్రీడా ప్రాంగణానికి కేటాయించి మిగతాది కబ్జా చేశారని కొందరు గ్రామ యువకులు వపోతున్నారు ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా రెవెన్యూ అధికారులపై ఉంది ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే వారిపై చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలు గ్రామ యువకులు కోరుతున్నారు

# సమగ్ర కుటుంబ సర్వేను బహిష్కరించిన గ్రామస్తులు...



- కులగణనను బహిష్కరించిన ధర్మోరా, అబ్దుల్లాపూర్ గ్రామస్తులు.
- వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వ వైఖరికి నిరసనగా కుల గణనకు సహకరించని గ్రామాలు.

నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 12 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కులగణనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది. ఈ నెల (నవంబరు) 06 నుంచి స్టిక్కరింగ్?ను అధికారులు పూర్తి చేశారు. నవంబర్? 09వ తేదీ నుంచి ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సమాచారాన్ని సేకరించి నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలో లోకేశ్వరం మండలంలోని ధర్మోరా, అబ్దుల్లాపూర్ గ్రామస్తులు కులగణనను బహిష్కరిస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట కోతకు వచ్చి 45 రోజులు గడుస్తున్న గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు నిరసనగా ప్రభుత్వపరంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను తమ తమ గ్రామస్తులు బహిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే వరకు కుల గణనకు సహకరించబోమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రుణ మాఫీ 2024 కింద లబ్ది పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలి

- వరంగల్ జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యాలయంలో బ్యాంక్ మేనేజర్ల సమీక్ష సమావేశం
- తెలంగాణ రాష్ట్ర కో..ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు





హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కో..ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సూచించారు. వరంగల్ జిల్లా సహకార సంఘం కార్యాలయంలో డిసిసిబి బ్యాంకు మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్ లు గా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువు లోగా సాధించాలని, ప్రతి నెల వారీగా వ్యక్తిగత పెర్ఫార్మన్స్ ఇంప్రూవ్ అవ్వని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓ గారిని ఆదేశించినారు. 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ సంవత్సరం కూడా ముగింపు దశకు వస్తున్నందున నిబంధనల ప్రకారం రికవరీ చేసి ప్రతి బ్రాంచి 5% లోపు ఉండేలా చూసుకోవాలని ఆదేశించినారు. నిర్దేశించిన రభి పంట రుణాలను విడుదల చేయాలని మరియు ప్యాక్స్ ల ద్వారా దాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రాలలో ఎలాంటి అవక తవకలు జరగకుండా, రైతులకు తగిన ఏర్పాట్లు చేసేలా చూసుకోవాలని ఆదేశించారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు. లోన్ రికవరీ మరియు పాలసీ మార్గ దర్శకాలపై, డిపాజిట్స్ పై వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం డిసిసిబి బ్యాంకు నుండి 5 లక్షల ఋణము పొంది చనిపోయిన ఒంటిమామిడిపల్లి కి సంబందించిన రైతు మజ్జిగ వెంకట నారాయణ కుటుంబానికి వచ్చిన ఇన్సూరెన్సు మొత్తమును వారి కుటుంబానికి చైర్మన్ అందించటం జరిగినది. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, జిఎం ఉషా, డీజీఎం అశోక్, ఏజిఎంలు మధు, గొట్టం స్రవంతి, కృష్ణ మోహన్, గంప శ్రవంతి, బోడ రాజు, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు..

# వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలి

-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 12 (తెలంగాణ పత్రిక) వసతిగృహాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య పేర్కొన్నారు. కలెక్టర్ దామెర మండలం బాలసముద్రం క్రాస్ రోడ్ వద్ద గిరిజన సంక్షేమ బాలుర ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తణిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల గదులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ స్టోర్ రూమ్‌లో నిలువ ఉంచిన బియ్యం, ఆహార పధార్థాలను పరిశీలించారు. కిచెన్ షెడ్‌లో విద్యార్థులకు అందిస్తున్న బోజనం తయారీని పరిశీలించి వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని మెనూ ప్రకారం బోజనం అందించా లన్నారు. కిచెన్ షెడ్‌లో పరిశుభ్రంగా ఉండేలా ప్రతిరోజు శుభ్ర పర్చాలని బాధ్యులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో 280 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ మధ్యనే పాఠశాలను కేటాయించడం జరిగిందని, త్రాగునీటి సమస్య ఉందని దృష్టికి తేవడం జరిగిందని వెంటనే నీటి నమూనాలను టెస్టింగ్‌కి పంపించడం జరిగిందని, ఐటిడిఏ ద్వారా అదనంగా బోరు, సంపు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదనంగా నిర్మిస్తున్న పనుల వివరాలను సంబంధిత శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతంగా త్వరిత గతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి నారాయణ, దామెర తహశీల్దారు జ్యోతి వరలక్ష్మి ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శి గా సైదులు..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 12: సిపిఎం మండల కార్యదర్శి గా మండలంలోని మునిగల వీడు గ్రామానికి ఆ పార్టీ సీనియర్ నాయకులు సంపెల్లి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెల్లికుదురులో నిర్వహిస్తున్న పార్టీ మహాసభలలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఈ మేరకు సైదులును ప్రకటించారు. సభ్యులుగా తిలక్, పెరుమాండ్ల బాబు గౌడ్, తోట నరసయ్య బాణాల యాకయ్య నలమాస ఏకాంతం రామరాజు సమ్మయ్య ఉప్పలయ్య తోటయాకయ్య లుఎంపికైనట్లు చెప్పారు. సైదులు 1993 నుంచి సిపిఎం లో పనిచేస్తూ పలు పదవులు నిర్వహించారు. మండల కార్యదర్శిగా మూడుమార్లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన పై నమ్మకం ఉంచి మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాపయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసి ప్రజల మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే

తుంగతుర్తి : నవంబర్ 12.( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి. తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ షేక్ జానీ.నాగారం మండలం పసునూరు గ్రామంలో పత్తెపురం పాపయ్య గారు 08-11-2024 న మరణించడం జరిగింది. వారి కుటుంబబానికి తుంగతుర్తి శాసన సభ్యులు గౌరవనీయులు శ్రీ మందుల సామెల్ ఆదేశాల మేరకు నాగారం మండల నాయకులు వంగూరి దామోదర్ వారి కుటుంబానికి హార్ధిక సహాయం 5000 రూ॥ అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నాగారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పత్తెపురం రాఖీ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నరాల నాగయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తెపురం సతీష్,మల్లేపాక సుధాకర్,పత్తెపురం సైదులు,పత్తెపురం శోభన్ బాబు,నరాల గోపి,నరాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎడ్ల పందాల పోటీలను ప్రారంభించిన దయాకర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 12)): ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు మరియు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్,కొడాలి గోవిందా రావు,కోర్లకుంటా నాగేశ్వరరావు,కుక్కల హన్మంతరావు,బచ్చలకూర నాగరాజు,మరియు రాజేశ్వరపురం గ్రామం ప్రజలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..




# బాల్య వివాహాలపై, బాలల అక్రమ రవాణా, లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు

## - షేర్ స్వచ్ఛంద సంస్థ, కైలాస్ సత్యార్థి పిల్లల ఫౌండేషన్ ఆధ్వర్యంలో

(తెలంగాణ పత్రిక):-నవంబర్ 12. మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:- మగళవారం రోజున ఈదులపూసపల్లి లోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, షేర్ స్వచ్ఛంద సంస్థ, కైలాష్ సత్యార్థి పిల్లల ఫౌండేషన్ అద్వర్యంలో, బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, బాలలపైన లైంగిక వేధింపుల అంశాల పైన, అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ ప్రిన్సిపల్ వీరయ్య నేటి సమాజంలో బాలి బాలికల యొక్క పాత్ర, చదువులో ఎలా రాణించాలో అన్న విషయాల గురించి చక్కగా వివరించారు. విద్యార్థిని, విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, వారు తెలియజేశారు. ఇందులో భాగంగా షేర్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ వసుందర మాట్లాడుతూ.. బాల్య వివాహ చట్టం గురించి, బాల కార్మిక చట్టం గురించి, పోక్సో చట్టం గురించి చక్కగా వివరించారు. వారితో పాటుగా సఖి సెంటర్ నుంచి నీకు అడ్వైజర్ ఉషా మాట్లాడుతూ.. సఖి సర్వీసెస్ 181 , 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి పిల్లలకి వివరించారు. ఈ కార్యక్రమాన్ని అనుసరించి మహబూబాబాద్ ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ. సుభాని, రైల్వే వ్యవస్థ గురించి, రైల్వే పోలీస్ వ్యవస్థ గురించి, స్టేషన్ ఆవరణలో వచ్చే సమస్యల గురించి, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి పిల్లలకు వివరించారు. తదుపరి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పిల్లలతో, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో, ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి తస్మాత్ జాగ్రత్త అనే బాల్య వివాహాల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో షేర్స్ లచ్చంద సంస్థ నుండి కోఆర్డినేటర్ వసుంధర, కమ్యూనిటీ మొబిలైజర్ హిమబిందు, సఖి సెంటర్ నుండి లీగల్ అడ్వైజర్ ఉష, పారామెడికల్ నుండి శోభ, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నుండి ఎస్ఐ సుభాని, ఈదుల పూసపల్లి హైస్కూల్ హెడ్మాస్టర్ వీరయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.








# సిఎం సహాయ నిధి ద్వారా చెక్కులు పంపిణీ

రాయికల్ నవంబర్ 12(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.276500/బి వేల చెక్కులను, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదేశాలమేరకు మంగళవారం రోజున కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నాయకులు అందజేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మారంపల్లి గంగాధర్, రైతు నాయకులు జలంధర్ రెడ్డి, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు అంతడుపుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి, కాటిపల్లి గంగారెడ్డి, బుసనా వేణి శ్రీనివాస్ యాదవ్, మిట్టపల్లి రాంరెడ్డి, సురకంటి చిన్న రాజారెడ్డి, కుంట గంగారెడ్డి, కొక్కు శేఖర్ నాయిని రమేష్ గౌడ్, బొమ్మన ముత్తయ్య, ఓరగంటి శేఖర్, చాకలి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికాయుతంగ కల్వర్ట్ పనులు పూర్తి చెయ్యాలి..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 12, (తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా యుద్ధప్రతిపాదకన చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ వరద నీటి కాల్వ నిర్మాణం పనులలో భాగంగా జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ దుర్గా ప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్ లతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కల్వర్ట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్. మాట్లాడుతూ.లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువవచ్చి ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, సురేష్ రాథోడ్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..



# క్షేత్ర స్థాయిలో పని చేసే పోలీసుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

## - పోలీసులకు ఏ ఆటంకాలు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమ పై ఉంటుంది

## - ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలంగాణ పత్రిక మంగళవారం వనపర్తి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా రావుల గిరిధర్ జిల్లా సిబ్బందికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కిట్ ఆర్టికల్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ పోలీసులు చలి వానా ఎండా కాలాల్లో విధులు నిర్వహించే పరిస్థితులు ఉంటాయన్నారు.పోలీసులకు ఏ ఆటంకాలు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా తమ పై ఉంటుందని,అందుకు శీతాకాలంను దృష్టిలో ఉంచుకొని 'వులెన్ జాకెట్' వులెన్ బ్లాంకెట్స్ ముస్కిటోనెట్,టి షర్ట్స్ లను సిబ్బందికి పంపిణీ చేశామని జిల్లా రావుల గిరిధర్ తెలిపారు.క్షేత్ర స్థాయిలో పనిచేసే పోలీసు సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత నిస్తామని,ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్,వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు,సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం,సాయుధల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,శ్రీనివాస్,అప్పలనాయుడువనపర్తి సీఐ కృష్ణ,కొత్తకోట సిఐ రాంబాబు,ఆత్మకూర్ సిఐ శివకుమార్, స్టోర్ ఇంచార్జ్,సుదర్శన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా సర్వే వివరాలు తెలపాలి

## - మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12. తెలంగాణ పత్రికప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచన మేరకు,కామారెడ్డి పట్టణంలోని కొనసాగుతున్న సమగ్రకుటుంబ సర్వేపై ప్రజలు ఎలాంటి అపోహలుపెట్టుకోవద్దని, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంచేస్తున్నాయని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా అన్నారు. జిల్లా కేంద్రంలోని చైర్ పర్సన్ మంగళవారం 19,20, వార్డులో సమగ్ర సర్వే నిర్వహించగా, మున్సిపల్ చైర్ పర్సన్ పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ మాట్లాడుతూ..సమగ్ర సర్వేపై కొందరు అపోహలు సృష్టిస్తున్నారనిఅన్నారు. ఈ సర్వే ఆధారంగానే భవిష్యత్అర్హులకు పథకాలు అందుతాయన్నారు. ప్రణాళికబద్ధంగా ఇంటింటి సర్వేను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్, వేణు,వార్డు కౌన్సిలర్లు, తయబసుల్తానా సలీం,రవీందర్ గౌడ్,లడ్డు మొయినుద్దీన్, సర్వేలో సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి 16వ వర్ధంతి

మెట్పల్లి, 12 నవంబర్ ( తెలంగాణ పత్రిక) మెట్పల్లి మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకటరమణారెడ్డి 16వ వర్ధంతి పురస్కరించుకొని కొత్త బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, ఐఎంఓ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, సుంకేట విజయ్, మరంపల్లి శ్రీనివాస్, కె ఆర్ గణేష్, గంప శ్రీనివాస్, జగన్, ఇల్లెందుల కృష్ణమాచారి, కొండ్లెపు శ్రీనివాస్, శ్రీకర్ గౌడ్, దొంతుల రాజకుమార్, మగ్రి నరసయ్య మరి నరసయ్య నిర్మల్ శ్రీనివాస్ జయ కృష్ణ వేముల రవీందర్ ఆడెపు రాజేశ్వర్ చింతల శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.



# దేశ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని

జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 12 జహీరాబాద్ మండల పరిధిలోని కొత్తూరు బి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు టీ షర్ట్, ఐడెంటీ కార్డు, బెల్ట్ లను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవాటు చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. అప్పుడే దేశ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్,సిద్దన్న,బాబు,భాస్కర్,ప్రసాద్ బాబు, తారా బాయి,మరియు సునీత పాల్గొన్నారు.



# వెల్డింగ్ అసోసియేషన్ సభ్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సభ్యులు

మెట్టుపల్లి, 12,నవంబర్,( తెలంగాణ పత్రిక మెట్పల్లి లోని వెల్డింగ్ మరియు ఇంజనీరింగ్ ఓనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇటీవల సంఘ సభ్యుడు ఎస్.కె ముజాహిద్ అనారోగ్యంతో చనిపోవడంతో అతని కుటుంబానికి బాసటగా నిలవాలని ఉద్దేశంతో 75 వేల రూపాయలు ఆయన కుమారుడు ఎస్ కే ముజ్జుకు ఆర్థిక సహాయాన్ని నగదు రూపంలో అధ్యక్షులు సంఘ సభ్యులు అందజేశారు. అధ్యక్షులు ఎంఏ సలీం మాట్లాడుతూ వెల్డింగ్ మరియు ఇంజనీరింగ్ ఓనర్స్ అసోసియేషన్ లో సంఘ సభ్యులు ఎవరైనా అనారోగ్యంతో చనిపోయినచో వారి కుటుంబలను ఆదుకోవాలని ఉద్దేశంతో 75 .వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎంఏ సలీం, కార్యదర్శి గన్నారపు శ్రీనివాస్, కొండ మురళి, మ్యాడపు శ్రీనివాస్ ,కొడిమ్యాల వెంకటస్వామి, వంగల శ్రీరాములు ,ఏం ఏ సలీం, ఎర్రజి రవి ,శ్రీ గద్దె శ్రీనివాస్, రాజారావు చిన్నయ్య, నాగరాజు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

మెట్టుపల్లి, 12, నవంబర్,( తెలంగాణ పత్రిక ), మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి నర్సింగ్ రావు నివాసంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు పదిమంది మెట్పల్లి మండల పట్టణ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ది దారులకు 2లక్షల 7500 విలువగల చెక్కులను పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం పంపిణీ చేశారు .అనంతరం అధ్యక్షులు జెట్టి లింగం మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని . ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన వారికి కొంతమేర లబ్ది చేకూర్చిన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ద్వారా లబ్ది పొందుతారని ఉద్దేశంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు .

# గాయత్రి విద్యానికేతన్ లో హెల్త్ క్యాంప్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-12 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో గత మూడు రోజులుగా శ్రీ విరాజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ లో డాక్టర్ ఎన్.రాజ్ కుమార్ (బిడిఎస్-డెంటల్) డాక్టర్ జి. ఆంథోని రెడ్డి, డాక్టర్ నవీన్, లయన్స్ క్లబ్ విజన్ కేర్ నేత్ర వైద్య నిపుణులు పూదరి దత్తా గౌడ్, అబ్దుల్ వాసే లు పాల్గొని విద్యార్థులకు దంత సంబంధిత, నేత్ర సంబంధిత, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆరోగ్య సమస్య వచ్చిన తర్వాత బాధపడే కంటే అసలు సమస్య రాకుండా చూసుకోవడమే అత్యుత్తమమని అన్నారు. అనంతరం పిల్లలకు ఆరోగ్య సంరక్షణ విషయంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు...

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%శీ%గ్వాన్

కామారెడ్డి జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి నవంబర్ 12.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ - 3 పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ నెల 17, 18 తేదీలలో జరిగే పరీక్షలకు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కామారెడ్డి పట్టణంలో 20 కేంద్రాలలో 8268 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతీ కేంద్రంలో సి.సి.కెమరాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఎవరిని అనుమతించకూడదని తెలిపారు. అన్ని కేంద్రాలను పోలీసు అధికారులు ముందస్తుగా స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. కేంద్రానికి ప్రహరీ గోడ లేనట్లయితే అదనంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటుతో పాటు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించే ముందు వారిని క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని, మగ, ఆడ అభ్యర్థులను విడివిడిగా వెరిఫై చేయాలని అన్నారు. ప్రతీ కేంద్రంలో సి.సి.కెమెరాలు, ఫర్నిచర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ టీమ్ ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే పరీక్షకు నాలుగు రూట్లలో జాయింట్ రూట్ అధికారులతో విట్ చేయాలని తెలిపారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన ఇన్విగిలేటర్లను నియమించుకోవాలని తెలిపారు. ఈ నెల 14 న శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు సమయానుకూలంగా పరీక్షకు ముందు, పరీక్ష అనంతరం ఆర్టీసీ బస్సులను నడిపించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ సెంటర్ లో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఏ.ఎన్.ఏం. లను నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. అభ్యర్థులు టిజిపిఎస్ సి పోర్టల్ నుండి హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అలాగే కేంద్రాల్లో ఎలాంటి పోస్టర్లు, హోర్డింగ్స్, ప్రచార సామాగ్రి లను తొలగించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల నిర్వహణ సమయంలో మూసివేయించాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్ష హాలులోకి ఎవరిని కూడా సెల్ ఫోన్ అనుమతించబోమని, కేవలం చీఫ్ సూపరింటెండెంట్ లకు మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. బయటి వ్యక్తులు, మీడియా ప్రతినిధులను పరీక్ష కేంద్రల్లోకి అనుమతించకూడదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి అర గంట ముందే హాజరు కావాలని, సెల్ ఫోన్, క్యాలికులేటర్, ఎలక్ట్రానిక్ గూడ్స్, గాడ్జెస్ లను,



ఎలాంటివి పరీక్ష హాలులోకి అనుమతించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలను సాఫీగా ఎలాంటి మాల్ ప్రాక్టీసు కు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ , అదనపు ఎస్పీ కే.నరసింహ రెడ్డి, డిఎస్పీ నాగేశ్వర్ రావు , రీజనల్ కో ఆర్డినేటర్ కే.విజయకుమార్, ఇన్చార్జి మున్సిపల్ కమీషనర్ వేణు గోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జడ్పీ సిఈఓ చందర్, డి.ఈ. ఒ. రాజు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మమ్మద్ నగర్ మండల కేంద్రంలో చేప పిల్లల పంపిణీ

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:మత్స్యకారులు అభివృద్ధికి పెద్దపీట వస్తుందని కాంగ్రెస్ పార్టీ మహ్మద్ నగర్ మండల అధ్యక్షుడు, రవీందర్ రెడ్డి... అన్నారు మంగళవారం తుంకపల్లి,గ్రామంలో చెరువులో చేప పిల్లలు విడుదల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు మత్స్యకారులు జీవనోపాధి కోసం ప్రభుత్వం రాయితీపై చేప పిల్లలను విడుదల చేస్తుందని పేర్కొన్నారు కార్మికులు చేపల వేట కొనసాగిస్తూ జీవనోపాధి పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాగభూషణం గౌడ్,ఖలీల్, కృష్ణ, అంజయ్య,గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# సదర్ కార్యక్రమంలో పాల్గొన్న గొల్ల కురుమ యాదవ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 12 న్యాల్కల్ మండల కేంద్రం న్యాల్కల్ లో ఆకట్టుకున్నాయి గ్రామానికి చెందిన గొల్ల దత్తు గొల్ల పండు ఆధ్వర్యంలో బీసీ కాలనీ సదర్ ఉత్సవాలు నిర్వహించారు ఈ ఉత్సవాలకు మండలంలోని వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు చాల్కి గ్రామానికి చెందిన గొల్ల అశోక్ పెద్ద ఎత్తున హాజరైనారు డీజే చప్పుళ్ళు యాదవుల ఆటపాటల మధ్య అందంగా అలంకరించిన భారీ దున్నపోతులతో గ్రామంలో వీధిల గుండా ఊరేగింపు నిర్వహించారు



# 12వ వార్డులో దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీ





## - విజృంభిస్తున్న దోమలతో వార్డు ప్రజల సతమతం..

## - అధికారుల నిర్లక్ష్యంతో రోగాల బారిన పడుతున్నామని ప్రజల ఆవేదన..

చిగురుమామిడి,నవంబర్ 12(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని 12వ వార్డులో పారిశుధ్యంపై అధికారులు ఆలసత్యాన్ని ప్రదర్శిస్తున్నారని,ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకున్న పాపన పోలేదని ఆ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 12వ వార్డులోని బిఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో డ్రైనేజీ స్తంభించిపోయి మురుగునీరు దుర్వాసన వెదజలుతుందని దీంతో నానా ఇబ్బందులు పడుతున్నామని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు విజృంభిస్తూ విష జ్వరాల బారిన పడుతున్నామని పెనుకుల సాయికిరణ్,మల్లం సదానందం,దాసరి రాజు,గుగ్గిళ్ల సత్తయ్య, పెనుకుల అనూష, మల్లం కళ్యాణి,పెనుకుల శ్రీనివాసులు మండిపడ్డారు. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకున్న పాపను పోవడం లేదని,ఇండ్లలో చిన్న పిల్లలు జ్వరాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. దోమల నిర్మూలనకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, దీంతో దోమలు ఇండ్లలోకి చేరి రాత్రి పగలు తేడా లేకుండా వాటి ప్రతాపం చూపిస్తున్నాయని మల్లం సదానందం,సాయికిరణ్ పేర్కొన్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మించి పారిశుద్ధ్యం మెరుగుపరచాలని వారు అధికారులను కోరుతున్నారు.

# కురుమ లను బి సి లో నమోదు చేసుకోవాలి: జిల్లా కురుమ సంఘ ప్రధాన కార్యదర్శ మల్లేష్ కురుమ

తెలంగాణ పత్రిక నవంబర్ 12 సంగారెడ్డి జిల్లాలోని వివిధ గ్రామాలలో ఈనెల 6 నుంచి సామాజిక ఆర్థిక కుల గణన తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే మంగళవారం జిల్లా కురుమ సంఘ ప్రధాన కార్యదర్శి మల్లేష్ కురుమ మాట్లాడుతూ జిల్లాలోని కురుమలను బీసీ బి లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమం లో కురుమ సంఘ పెద్దలు తదితరులు ఉన్నారు



# కుటుంబ సర్వే పరిశీలన

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)హసన్ పర్తి మండల పరిది లోని అనంత సాగర్ గ్రామ పంచాయతీ లో ఇంటి, ఇంటికి సమగ్ర సర్వేలో భాగంగా మంగళవారం మండల ఎంపీడీవో జె ప్రవీణ్ కుమార్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా సూపర్వైజర్, ఎన్యుమ రేటర్, పంచాయతీ కార్యదర్శి ల తో పాటు అనంత సాగర్ గ్రామంలో ఇంటింటికీ సమగ్ర కుటుంబ సర్వే ఈ బి నెంబర్ 2 పరిశీలించి తగు సూచనలు చేశారు.



# కలెక్టర్ పై దాడి హేయమైన చర్య - ఎమ్మార్వో మోతీరామ్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మరియు ఇతర అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం లోకేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఎమ్మార్వో మోతీరాం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మోతీరామ్ మాట్లాడుతూ ఔషధ (ఫార్మా) పరిశ్రమల ఏర్పాటుకు భూ సేకరణ నిమిత్తం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్రామసభ రణరంగాన్ని తలపించిందని గ్రామసభ నిర్వహించేందుకు వచ్చిన కలెక్టర్ మరియు అధికారులపై గ్రామస్థులు దాడికి పాల్పడటం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. గ్రామస్తులకు ఏదైనా అభ్యంతరం ఉంటే చర్చలతో పరిష్కరించుకోవాలి కానీ ఇలా అత్యున్నత స్థాయిలో ఉన్న అధికారులపై దానికి పాల్పడడం ఏ మాత్రం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడినవారు ఎంతటి వారైనా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ రవీందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలకిషన్,జూనియర్ అసిస్టెంట్ నరేష్, సర్వేయర్ నరేందర్ మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదల పక్షం కాంగ్రెస్ ప్రభుత్వం...

## -స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)పేద ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం జఫర్గడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఫర్గడ్ మండలానికి సంబందించిన 30 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ. 30లక్షల 3వేల 490 రూపాయల విలువగల చెక్కులను, అలాగే 34మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 10 లక్షల 5 6వేల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు అండగా నిలవడమే కాదు వారి అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ల, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయాని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా పేద ప్రజల సంక్షేమానికి ఆటంకం కలగ కూడదనే ఉద్దేశ్యంతో





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైనా దాడిలో లేగ దూడ మృతి...

చిగురుమామిడి,నవంబర్12(తెలంగాణ పత్రిక):కరీనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో సోమవారం ఆవు దూడ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.రైతు పోతరవేని సంపత్ తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు లాగా సోమవారం ఉదయం వ్యవసాయ పనుల నిమత్తం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్ళి చూడగా పశువుల పాకలో ఆవు లేగదూడ మృతి చెంది ఉండడం గమనించిన రైతు సంపత్ వెంటనే చిగురుమామిడి మండల వెటర్నరీ డాక్టర్ విజయ్ భాస్కర్ కు,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శేఖర్ కు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకుని లేగ దూడ మృతి చెందిన స్థలాన్ని పరిశీలించారు,హైనా దాడి చేయగా దూడ మృతి చెందినట్లు తెలిపారు.కాగా మృతి చెందిన లేగ దూడ సుమారుగా 25 నుండి 30 వేల రూపాయలు ఉంటుంని,తమకు జీవనాధారం అయిన ఆవు దూడ మృతి చెందడం పట్ల రైతు సంపత్ కన్నీరు మున్నీరుగా విలపించారు.ప్రభుత్వం నష్టపోయిన రైతు సంపత్ ను ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.



# లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ ఆర్యవైశ్య అధ్యక్షులు బెజగం రాజగోపాల్ కరపత్రాలు పంపి

జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 12 శ్రీ దత్తగిరి మహారాజ్ శ్రమమునందు జరుగు మహా మృత్యుంజయ మంత్ర శత సహస్ర లక్ష జప యజ్ఞం కు ల సంఘాల పెద్దలను అధ్యక్షులు కార్యదర్శి ద్వారా ఆహ్వానం లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ మరియు ఆర్యవైశ్య అధ్యక్షులు బెజగం రాజగోపాల్ ఆహ్వాన పత్రం మరియు కరపత్రాలు ఇవ్వడం జరిగినది





# జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల స్వాగత్ ఉత్సవ వేడుకలు

మెట్టుపల్లి,12, నవంబర్ ( తెలంగాణ పత్రిక ) మెట్పల్లి జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో కళాశాల స్వాగత్తోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ నిరంజన్ రెడ్డి మరియు డాక్టర్ హెప్సీబా కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ హాజరయ్యారు . సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని మారక ద్రవ్యాల బానిసలు కావద్దని తల్లిదండ్రుల కష్టపడి చదివించిన చదువుకు మీరు మంచిగా చదివి ఉన్నత స్థానంలో ఉంటే తల్లిదండ్రులు కోరిక తీర్చిన వారు అవుతారని అన్నారు. కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల మంచిగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అలాగే ఇటీవల ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారని వారిని సందర్భంగా అభినందిస్తూ సన్మానం చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యఅతిథిగా వచ్చేసిన సిఐ కి, డాక్టర్ కి సన్మానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంతోష్ , డైరెక్టర్ బండారి కమలాకర్ రావు అధ్యాపకులు పాల్గొన్నారు .



# పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి...

రాయికల్ నవంబర్ 12(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లి గ్రామాలలో ఇటీవల కాలంలో మరణిచిన అల్లెపు గంగారాజాం, అయోధ్య పాకాల శ్రీ వర్ధన్, కుమ్మరి పల్లి మాధాడి వెంకటేశ్వర్ రావు కూతురు మరియు నిత్య శ్రీ , కిష్టంపేట్ గ్ తిరుమల జ్యోశ్న అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.ఎమ్మెల్సీ వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీ భారతి రవీందర్, రమేష్ , మహిపాల్ రెడ్డి ,హరీష్, వెంకటేష్, రాజేశ్వర్ రావు , భూమయ్య, సంతోష్ ,తిరుపతి ,నిజాం , నవీన్, ఆదిత్య, రాజేందర్ గంగారాం, భూమరెడ్డి ఉన్నారు.



# కుల గణనతో అన్ని వర్గాలకు న్యాయం

**- పండగ వాతావరణం లో సర్వే**

**- సమగ్ర బిసి కులగణలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ (టోనీ)**

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 12 రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్ లో జరుగుతున్న సమగ్ర కుల గననలలో సర్వే చేస్తున్న ఎన్యుమారెటర్ల తో కలసి పాల్గొని వివరాలు తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ (టోని), మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరళ్ల నర్సింగం గౌడ్. అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరుతూ, ఎలాంటి అపోహలకు తావు లేకుండా సర్వే జరుగుతుందని, ప్రతిపక్షాల బూటకపు మాటలు నమ్మద్దు అని,ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో పూర్తిస్థాయిలో పాల్గొనాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, రెడ్డి పరశురాములు, కొత్త రవీందర్, పయ్యావుల శ్రీకాంత్,బండి యోగి, వివేక్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ శ్రీమత్స్యగిరి గుట్ట డైరెక్టర్గా ఈతాప రాములు కురుమ ఎన్నిక

వలిగొండ మండలం నవంబరు 12 (తెలంగాణ పత్రిక). యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోఉన్న పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ గా .కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పార్టీ బలోపేతం కోసం మరియు ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు పనిచేసిన సుంకిశాల గ్రామానికి చెందిన ఈతాపు రాములు కురుమ ను మత్స్యగిరి గుట్ట డైరెక్టర్గా ఎన్నికైనారు. ఈతపు రాములు మాట్లాడుతూ నాఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.



# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్గా గడ్డం దీక్షిత్

**- అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గడ్డం దీక్షిత్**



హుజురాబాద్ నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో జమ్మికుంట పట్టణానికి చెందిన గడ్డం దీక్షిత్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ లో నాకు డైరెక్టర్ గా ఆకాశం కల్పించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు, హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడిదల ప్రణవ్ బాబు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, జమ్మికుంట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి కౌన్సిలర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. నాపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద రెండో మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పక్షాన నా వంతు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించి నా యొక్క పదవికి వన్నె తెస్తానని తెలిపారు.

# హాస్టల్స్ మరమ్మత్తుల ప్రతిపాదనలు సమర్పించాలి



**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- హాస్టల్స్ లో నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-12 (తెలంగాణ పత్రిక): జిల్లాలో ఉన్న ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్స్ రెసిడెన్షియల్ గురుకులాలను తనిఖీ చేసి అవసరమైన మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి జిల్లాలో బీసీ,ఎస్సీ గురుకులాలు సంక్షేమ హాస్టల్లో నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ఎస్సీ బీసీ సంక్షేమ హాస్టల్స్ రెసిడెన్షియల్ గురుకులాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తనిఖీ చేయాలని, అక్కడ విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులు పరిశీలించాలని, హాస్టల్స్ లో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు, పిల్లలకు అవసరమైన ఇతర మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారుచేసి నవంబర్ 20 నాటికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రెసిడెన్షియల్ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పిల్లల భోజనంలో వాడే కూరగాయల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వార్డెన్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పిరితోట గ్రామంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే

ఎలిగేడు, నవంబర్12, (తెలంగాణ పత్రిక)- ముప్పిరితోట గ్రామంలో మంగళవారం రోజున ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియలో గ్రామస్తులు నమోదు చేసుకోవాలని అధికారులు ఇంటికి వచ్చిన సమయంలో ఆధార్ కార్డు, బ్యాంకు బుక్, మరియు, పాస్ బుక్ ఈ మూడింటిని అందుబాటులో ఉంచుకోవాలని గ్రామ కార్యదర్శి శిరీష కోరారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు సమగ్ర కుటుంబ సర్వే ఎంతో గాను దోహదం చేస్తుందని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరికీ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ప్రజలందరూ సామాజిక కుటుంబ సర్వేకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శిరీష, గ్రామ కారోబార్ రమేష్, ఎన్యూమరేటర్స్ పుష్పలత, పద్మ, సంధ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో మాజీ మంత్రి హరీష్ రావు

వేములవాడ నవంబర్ 12 తెలంగాణ దినపత్రిక రాజన్న జిల్లా నవంబర్ 12దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరా జేశ్వర స్వామివారిని మంగళవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు దర్శించుకున్నారు.ముందుగా ఆలయ ఈవో వినోద్ రెడ్డి తో పాటు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. అర్చకులు వారిని ఆశీర్వ దించి తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు, టిఆర్ఎస్ నేతలు ఉన్నారు.



# ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-12 (తెలంగాణ పత్రిక):మండలంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేయాలని ప్రమాణాల ప్రకారం 17 తేనె శాతం రాగానే వరులు కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలు వద్దు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**- కొల్చారం మండల కేంద్రంలో ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే ప్రక్రియ పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా కొల్చారం నవంబర్:12 తెలంగాణ పత్రిక ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వేపై సందేహాలు, అపోహలు అవసరం లేదని, ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళవారం మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో కుటుంబ సర్వేను సంబంధిత మండల అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించిన సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్యూమరేటర్ లు నిర్వహిస్తోన్న సర్వే తీరును పరిశీలించి, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి రోజూ సర్వే నివేదికలను సమర్పించాలని, రిజిస్ట్రార్ లను సక్రమంగా నిర్వహించాలని కోడ్ ల వారీగా ప్రతి ఫార్మ్ ను క్షుణ్ణంగా, ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని సర్వే మెటీరియల్ భద్రతకు స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎన్యుమరేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాన్ని కూల్చేసిన మున్సిపల్ అధికారులు

హుజురాబాద్ నవంబర్ 12 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణంలోని 28వ వార్డు లో గత గణపతి వారోత్సవాలు సందర్భంగా అవార్డు కౌన్సిలర్ మరియు వార్డు ప్రజలు కలిసి రహదారి పక్కన గణపతి నీ పెట్టుటకు షెడ్డు వేయడం జరిగింది. దీనికి సంబంధించిన ఆ నిర్మాణం అక్రమంగా నిర్మించారని మున్సిపల్ అధికారులకు దానిని కూల్చివేయాలని కొంతమంది వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. మున్సిపల్ అధికారులు అవార్డు కౌన్సిలర్ కి పలుమార్లు చెప్పినా కూడా షెడ్డు నిర్మాణాన్ని కూల్చడానికి వచ్చిన అధికారులను నిర్మాణం తీసివేయకుండా అడ్డుపడి కొంత సమయం కావాలని అడిగాడు అధికారులు ఇచ్చిన గడువు లోపు తీసివేయాలని అధికారులు వారికి చెప్పడం జరిగింది. ఇది అక్రమ నిర్మాణమని మున్సిపల్ పాలకవర్గం నిర్ణయించిందని జమ్మికుంట టౌన్ ప్లానింగ్ అధికారి కౌన్సిలర్ ని హెచ్చరించారు. అయినా కూడా కౌన్సిలర్ నిర్లక్ష్యం వహించడంతో రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు ఇచ్చిన గడువు లోపు వారు తీసివేయకపోవడంతో జెసిబి తో ఆ నిర్మాణాన్ని మున్సిపల్ సిబ్బంది కలిసి ఆ నిర్మాణాన్ని కూల్చి వేయడం జరిగింది. అనంతరం అవార్డు



కౌన్సిలర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఎక్కడైతే అక్రమ నిర్మాణాలు ఉన్నాయో వాటన్నిటిని మున్సిపల్ అధికారులు తొలగించాలని, లేనియెడల అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి పై అధికారులకు ఫిర్యాదు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.

# రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సత్యదేవుని వేడుకున్నా మంత్రి పొన్నం ప్రభాకర్

### - ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న మంత్రి

హుస్నాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని శ్రీ రమా సహిత సత్యదేవుడిని వేడుకున్నానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రజల యోగక్షేమం కోరుతూ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించుకున్నామని తెలిపారు. ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో, పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను మంత్రి దంపతులు,



కుటుంబ సభ్యులకు వేద పండితులు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తోపాటు అధిక సంఖ్యలో మహిళలు, నియోజకవర్గం ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

నర్సంపేట నవంబర్ 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేటలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1991-92 సంవత్సరంలో ఏడో తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం నర్సంపేట లోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో తోటి మిత్రులతో గుర్తుచేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. ఉపాధ్యాయులు సురేందర్, సాంబయ్య, కమల, సరోజినీ దేవి, రెహమాన్, కర్ణకుమారి, రజాక్, పూర్వ విద్యార్థులు ఆగారపు స్వామి, శ్యామ్, కృష్ణ, యాకయ్య, ప్రవీణ్, నగేష్, అశోక్, శ్రీధర్, రవి, రవీందర్, రాజేందర్, శంకర్, యశోద, కవిత, ఉమా, సరిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులపై దాడి సిగ్గుచేటు

### - దాడులను నిరసిస్తూ ఉద్యోగ సంఘాల నిరసన

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 12, (తెలంగాణ పత్రిక):జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, రెవిన్యూ సిబ్బందిపై లగ్ చర్ల సంఘటనలో దాడి చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ లో మంగళవారం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు లింగం, రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రకళ, తహశీల్దార్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా, బొమ్మరాసిపేట్ మండల%శీ%, లాగ్ చెర్ల వద్ద జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఫార్మా విలేజ్ ఏర్పాటుకు భూసేకరణ నిమిత్తం గ్రామసభ నిర్వహించడానికి వెళ్లిన కలెక్టర్, కొడంగల్ అభివృద్ధి అథారిటీ అధికారి, తహసిల్దార్ తదితరులపై దాడి చేయడం, వాహనాలు ధ్వంసం చేయడం ఎంత మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనల పట్ల ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించి నిందితులను కఠినంగా శిక్షిస్తేనే అధికారులు స్వేచ్ఛగా సేవలందిస్తారని, పనిచేయగలుగుతారని స్పష్టం చేశారు. ప్రత్యేక రక్షణ కలిగిన జిల్లా కలెక్టర్, పోలీసు సిబ్బందితో వెళ్లిన ఇతర అధికారులపై విచక్షణారహితంగా దాడులు జరిపి భయభ్రాంతులకు గురి చేసిన వారిని వదిలి పెట్టొద్దు న్నారు. కలెక్టర్ పైనే దాడి జరగగా, మరి సాదారణ ఉద్యోగి పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం చేయాలంటేనే పరిస్థితి అధ్వానంగా మారిందని, మరోవైపు భయమేస్తోందని అన్నారు.



రాజకీయ ప్రేరేపిత చర్యలతోనే ఉన్నతాధికారులపై దాడి జరిగినట్లు భావిస్తు%శీ%డగా, తాము ప్రజలు, ప్రభుత్వ%శీ%, నాయకులకెవరికి వ్యతిరేకం కాదని తెలిపారు. విధి నిర్వహణలో రాత్రనక, పగలనక ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా పనిచేస్తున్న ఉద్యోగులను వేధించడం, ఇబ్బందులకు గురిచేయడం, దాడులు చేయడం తగదని, మరీ మహిళా ఉద్యోగుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని, నిన్న జరిగిన సంఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తీవ్రంగా ఖండిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు రాజశేఖర రెడ్డి, భరత్, బిలాల్, శ్రవణ్, కృష్ణ, శ్రీధర్, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లైబ్రరీని ప్రారంభించిన డీఈవో వెంకటేశ్వర్లు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (నవంబర్ 12) జహీరాబాద్ మండలంలోని రంజోల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూమ్ టూ రీడ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. లైబ్రరీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూమ్ టూర్ రీడ్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

### - మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

నర్సంపేట నవంబర్ 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి లక్ష్మినారాయణ గౌడ్ అనే గీత కార్మికుడు ఇటీవల గ్రామ సమీపంలోని తాటి వనంలో వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా మోకుజారీ ప్రమాద వషాత్తు కింద పడగా తీవ్ర గాయాల పా డైనాడు. సమీపంలో ని తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ బుధ వారం గాయపడిన గీత కార్మికుడు



లక్ష్మినారాయణ గౌడ్ ను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్,మాట్లాడుతూ గాయపడిన లక్ష్మినారాయణ గౌడ్ వివరాలను ఎక్సైజ్, బీసీ కార్పొరేషన్ కు పంపించడం జరుగుతుందన్నారు. గత సంహాత్సరం నుండి గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు అబకారి, బీసీ కార్పొరేషన్ నిధులు లేక ఎక్స్ గ్రేషియా మంజూరు చేయలేదన్నారు. ఇప్పటికైనా పెండింగ్ ఎక్స్ గ్రేషియా నిధులు విడుదల చేయాలని,గాయపడిన గీత కార్మికుడు లక్ష్మినారాయణ గౌడ్ కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు మంజూరు చేయాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం లో మోకుదెబ్బ నాయకులు గడ్డం సంతోష్ గౌడ్, పాలకుర్తి సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని అసమానతలను తొలగించడమే సర్వే లక్ష్యం

### -కులగణన సర్వేలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి

### -కులగణన సర్వేను స్వయంగా పరిశీలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 12 (తెలంగాణ పత్రిక) రాష్ట్రంలో ఉన్న వివిధ అసమానతలను తొలగించడంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎంతో దోహదపడుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం కనకదుర్గ కాలనీతో పాటు పలు కాలనీల్లో పర్యటించి కుల గణన సర్వేను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఎన్యుమరేటర్లకు 53 అంశాలకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించాలన్నారు. ప్రతీ ఒక్కరు తమ వివరాలు అధికారులకు అందించి సహకరించాలన్నారు. సర్వేను పూర్తి పారదర్శకంగా, పక ద్బందీగా చేపట్టాలని అధికారు లకు సూచించారు. సంక్షేమ పథకాల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి మేలు చేసేందుకే ఈ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియ వల్ల సంక్షేమ పథకాలకు ఎలాంటి కోత పడదని ఎంపి స్పష్టం చేశారు. సర్వేలో సేకరించిన సమాచారాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ఆ సమాచారాన్ని మరొకరకంగా ఉపయోగించ బడదని భరోసా ఇచ్చారు. సర్వే ప్రక్రియ యొక్క ప్రధాన ఉద్దేశ్యం కులాల జనాభా వివరాలను సేకరించడం, అలాగే రాష్ట్రంలో ఉన్న వివిధ అసమానతలను తొలగించడం అని వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు భయంతోనే సర్వేను



అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీలా అవసరం కోసం, రాజకీయం కోసం చేసిన సకల జనుల సర్వే కాదని గుర్తు చేశారు. కేటీఆర్‌కు జైలు భయం పట్టుకుందని, అందుకే నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. తప్పు చేసిన వారి జైలుకెళ్లడం ఖాయమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 87 వేల మంది ఎన్యుమరేటర్ ఇంటింటికీ తిరుగుతుంటే కొంతమంది దీనిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది అహంకారపూరితమైన చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం ఎక్కడ ఆధార్, పాన్ కార్డు అడగడం లేదని, ఇష్టమైతేనే వివరాలు చెప్పొచ్చని, కులం చెప్పడం ఇష్టం లేకపోతే 999 ఆప్షన్ ఉందని, ప్రభుత్వ జీవో 18 ప్రకారం సర్వేకు వస్తున్న ఎన్యూమరేటర్ల విధులకు ఆటంకం కలిగిస్తే చట్టం తన పని తను చేసుకోపోతుందని హెచ్చరించారు. ఇది బలవంతమైన సర్వే కాదని, బ్రతుకులు మార్చే సర్వే అని అన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ నవంబర్:12త తెలంగాణ పత్రిక మెదక్ మండలం మగ్ధంపూర్ గ్రామానికి చెందిన కంచం స్వామి సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్ మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మెదక్ బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి తక్షణ సహాయంగా రూ. 5,000/- ఆర్థిక సహాయం గ్రామ నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. స్వామి మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన మగ్దుంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్ట్ అధ్యక్షులు గిరిధర్ గౌడ్, నాయకులు నాయకులు హన్మంత్ రెడ్డి,



రజినికాంత్, సుదర్శన్, మధు, యాదగిరి, శామయ్య, నరేష్ తదితరులు ఉన్నారు.

# సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేయాలి

### - రాధిక జైష్వాల్

ముస్తాబాద్ నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండల కేంద్రంలో రైతు వేదిక ప్రాంగణంలో వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సంస్థ సెక్రెటరీ రాధిక జైష్వాల్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా రాధిక జష్వాల్ మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు పురుగుమందులు కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యవసాయ పొలాలలో ఎదురవుతున్న త్రోవ సమస్యలు గట్టు సమస్యలు వాటిని పరిష్కరించుకోవాల్సిన విధానం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకత గూర్చి వివరించడం జరిగింది ఈ సందర్భంగా పాలువురు రైతులు కోతుల బెడద వల్ల కూరగాయలు పండ్ల తోటలు పెంచలేకపోతున్నామని చెప్పారు దీనికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి సమన్వయంతో పరిష్కారం చేసుకోవాల్సిందిగా సూచించారు ప్రతి రైతు కూడా సేంద్రియ పద్ధతిలో పంటలు పండించినట్లయితే ప్రతి




ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. వీలైనంతవరకు సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయంతో పాటు ఇతర పంటలు పండించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిపి పెంట శ్రీనివాస్ సబ్ ఇన్స్పెక్టర్ చిందం గణేష్ లోకార్డ్ నెంబర్ ఆడబివేను మరియు ఈవో రమేష్ ఏ ఈ ఓ లు కీర్తన రేవతి మౌనిక డిఎల్ఎస్ఎ పారా లీగల్ వాలంటీర్లు కూర సంతోష్ మల్యాల రాజ్వీర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి పుస్తె మట్టెలు నిత్యవసర సరుకులు వితరణ...

ముస్తాబాద్ నవంబర్ 12 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామం చెందిన కొమ్మటి రేణుక ఎల్లయ్య కూతురు భార్గవి వివాహానికి చిట్టినే వెంకటేశ్వరరావు మాధవి దంపతులు పుస్తె మట్టలు చీర అలాగే చిప్పలపల్లి గ్రామస్తులు పురం శ్రీనివాస రెడ్డి 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు గాడిచెర్ల కిషన్ 50 కేజీల బియ్యం. గాడిచర్ల రామచంద్రం 25 కేజీల బియ్యం ను నిరుపేద కుటుంబ యువతి వివాహానికి కోమ్మెట రాజమల్లు.



నిరుపేదలకు పుస్తె మట్టలు చీరలు దుస్తులు పాటు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం అందించారని వారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు అలాగే మా గ్రామం కు చెందిన దాతలు పురం శ్రీనివాస రెడ్డి గాడి చెర్ల కిషన్ గాడిచర్ల రామచంద్రం బియ్యం అందించినారు ఈ నిరుపేద కుటుంబానికి ఎవరైనా దాతలు

చేతుల యువతి కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా కొమ్మేట రాజమల్లు మాట్లాడుతూ చిట్టి వెంకటేశ్వరరావు మాధవి దంపతులు విద్యాసాగర్ రావు లు. మా గ్రామానికి ఎంతోమంది ఉంటే ముందుకొచ్చి ఆర్థిక సాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో గాడి చర్ల రామచంద్రం సిలివేరి స్వామి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## చిన్న కోడూర్ మండలంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



చిన్న కోడూర్. తెలంగాణ పత్రిక. నవంబర్. 12 సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం, చిన్న కోడూరు గ్రామంలో. సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను ఆధ్వర్యంలో కార్డ్ సెర్చ్ నిర్వహించారు. అపరిచిత వ్యక్తుల పట్ల, సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాల పట్ల, యువత గంజాయి కి అలవాటు పడకుండా ఉండాలని సూచించారు. ఇక మీదట కూడా ప్రతి గ్రామంలో శాంతి భద్రతలకు విగాథం కలవకుండా కార్డన్స్ సెర్చ్ నిర్వహిస్తామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్సై బాలకృష్ణ, రాజగోపాల్ పేట ఎస్ఐ అసిఫ్, ఎస్సై అపూర్వ రెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల పర్వం-2024 మండల స్థాయి కార్యశాలలో పాల్గొన్న డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట నవంబర్ 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నెక్కొండ లో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సంస్టాగత ఎన్నికల పర్వం-2024 మండల స్థాయి కార్యశాలలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ మండల అధ్యక్షుడు నాయిని అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ సంస్టాగత ఎన్నికల పర్వం-2024 మండల స్థాయి కార్యశాలలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... మండలంలో 75% బూత్ లలో కనీసం 100 సభ్యత్వాలు చేస్తే సంస్టాగత ఎన్నికల పర్వం కు మండలం అర్హత సాధిస్తుంది, కావున మండలంలోని అందరు సమన్వయంతో పని చేసి సంస్టాగత ఎన్నికల పర్వం కు మండలం అర్హత సాధించే విధంగా పని చేయాలని చెప్పడం జరిగింది. అలాగే క్రియాశీల సభ్యత్వం పొందాలి అనుకునే ప్రతి ఒక్కరూ 100 సాధారణ సభ్యత్వాలు ఇప్పించి, 100 రూపాయలు ఆన్లైన్లో చెల్లించి క్రియాశీల సభ్యత్వం పొందాలి అని చెప్పడం జరిగింది...ఈ కార్యక్రమంలో సంస్థాగత ఎన్నికల జిల్లా సహాధికారి గుడిపూడి రాధాకృష్ణ , మండల ఎన్నికల ఇంచార్జ్ బానోతు వీరన్న , నర్సంపేట కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు , పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగం సాగర్ , మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్ మరియు సతీష్ , యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ , సీనియర్ నాయకులు సింగారపు సురేష్ , తాళ్లూరి లక్ష్మయ్య , పెంగిలి మోహన్ రెడ్డి , యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్



రాయికల్ నవంబర్12 (తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణం, మండలంలోని అల్లీపూర్, ఉప్పుమడుగు, అయోధ్య,ఇటిక్యాల్ గ్రామంలోని ఐకెపి, సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బి ఎస్ లత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడాలని అధికారులను సూచించారు .ఆరబెట్టిన ధాన్యాన్ని మ్యాచరు వచ్చిన వెంటనే తూకం వేయాలని అధికారులను తెలిపారు. మరియు తప్ప తాలు లేకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాటి పత్తర్లు మంచినీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఖయ్యూం ఏపీఎం చక్రవర్తి,సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బొబ్బాయిపల్లి "బాద్ షా" ఎవరు..!?...

- నూతన గ్రామపంచాయతీలో రెండవ సారి జరగనున్న ఎన్నికలు
- చిన్న పంచాయతీలో ప్రజల ప్రేమ ఎలా ఉండబోతోంది
- కీలకం కానున్న యాదవ సామాజిక వర్గం ఓటర్లు
- మున్నూరుకాపులు "ముందడుగు "వేస్తారా
- రామునిపల్లి రంగంలో ఉంటుందా
- బీసీలందరు ఐక్యత రాగం పాడుతారా



కుకునూరుపల్లి, నవంబర్ 12,(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు సమాయత్తం అవుతుండడంతో అన్ని గ్రామాలలో మొదలైనట్టే ఈ గ్రామంలో కూడా ఎన్నికల వాతావరణం ఏర్పడింది. ఇంతకుముందు కుకునూరుపల్లి గ్రామపంచాయతీలో అంతర్భాగంగా ఉండే ఈ గ్రామం నూతన గ్రామపంచాయతీల ఏర్పాటులో భాగంగా 2018లో కొత్త గ్రామ పంచాయతీగా పురుడు పోసుకుంది. ఈ పంచాయతీలో రామునిపల్లి గ్రామం కూడా ఉంది. మున్నూరుకాపు, యాదవ, ముదిరాజు, వడ్డెర, దళిత ఇతర సామాజిక వర్గం ఓటర్లు ఈ గ్రామంలో ఉన్నారు. అన్ని సామాజిక వర్గాలతో నిండి ఉన్న ఈ గ్రామపంచాయతీలో తొలి సర్పంచ్ గా మున్నూరుకాపు సామాజిక వర్గానికి సంబందించిన వ్యక్తి బాధ్యతలు నిర్వహించారు.

### నూతన గ్రామపంచాయతీలో జరగనున్న రెండో ఎన్నిక...

నూతన గ్రామపంచాయతీల ఏర్పాటులో భాగంగా ఏర్పడ్డదే బొబ్బాయిపల్లి గ్రామపంచాయతీ. తొలి సారి జరిగిన ఎన్నికలలో ఒక సీనియర్ రాజకీయ నాయకుడు మున్నూరుకాపు వర్గానికి చెందిన వ్యక్తి, ఎలాంటి రాజకీయ నేపథ్యంలేనీ యాదవ సామాజిక వర్గ యువకునికి మధ్య సాగిన తీవ్ర హెూరాహెూరీ పోరులో మున్నూరు కాపు సామాజిక వర్గం ఈ సీటును దక్కించుకుంది. యువకుల రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండే ఈ గ్రామంలో ఈసారి ఎన్నికలు ఎలాంటి వాతావరణంలో జరుగతాయో అన్న ఆసక్తి నెలకొంది.

### చిన్న పంచాయతీలో ప్రజల ప్రేమ ఎలా ఉండనుంది...

దాదాపు అన్నీ సామాజిక వర్గాలతో నిండి ఉండే ఈ గ్రామంలో ప్రజల ప్రేమ, కరుణ ఎలా ఉంటుందోనని అంతటా చర్చ ప్రారంభం అయింది. గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలకు పెద్దగా చదువు లేకున్నా, రాజకీయ చదరంగం ఆడే నైపుణ్యం లేకున్నా తమ గ్రామ అభివృద్ధికి ఎలాంటి వారు అయితే బాగుంటదో అని నిర్ణయం చేయడంలో గ్రామీణ ప్రజల పంథా సరిగ్గా ఉంటుందని విశ్లేకుల అభిప్రాయం.

### రామునిపల్లి రంగంలో దూకుతుందా...

ఉమ్మడి కుకునూరుపల్లి గ్రామ పంచాయతీ ఉన్నప్పుడు ఏ ఎన్నికలో అయినా కీలక పాత్ర పోషించే రామునిపల్లి ప్రజల మనసులో ఏముందో తెలుసుకోవడానికి ఇంకా సమయం పట్టేలా ఉంది. ఈ గ్రామంలో ఒకేఒక్క ముదిరాజు సామాజిక వర్గం ఉంది. ఈ గ్రామం నుండి ఇంతకుముందు ఎంపీటీసీలుగా పదవులు నిర్వహించిన వారు ఉన్నారు. ఈ గ్రామంలో కూడా రాజకీయ, ఆర్థిక చైతన్యం ఎక్కువ. ఎన్నికల సమయం వరకు ఇక్కడ నుండి కూడా సర్పంచ్ పోటీదారుడు పోటీలో ఉన్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఈ గ్రామ ఓటర్లు గెలుపు, ఓటముల విషయంలో ప్రభావం చూపుతారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

### యాదవ సామాజిక వర్గం ఓట్లు కీలకం అవుతాయా ...

ఈ ఎన్నికలలో కూడా గతంలో లాగే యాదవ సామాజిక వర్గ ఓట్లు కీలక పాత్ర పోషించనున్నాయి. గత ఎన్నికల్లో ఈ వర్గం నుండి ఒక యువకున్ని పోటీలో దింపిన యాదవులు గట్టి పోటీని ఇచ్చి ఆఖరి నిమిషం వరకు ఉత్కంఠరేపి తృటిలో ఓటమిని చవిచూశారు. మరి ఈ ఎన్నికలలో ఈ వర్గం వారు ఎలాంటి పాత్ర పోషిస్తారో వేచి చూడాల్సిందే.

### మున్నూరు కాపులు "ముందడుగు "వేస్తారా ..

ఈ గ్రామంలో బలంగా ఉన్న సామాజిక వర్గం మున్నూరు కాపు సామాజిక వర్గం. ఈ వర్గంలో రాజకీయ, ఆర్థిక చైతన్యం చాలానే ఉంది. ఈ సామాజిక వర్గంలో ఎంపీటీసీలుగా, సర్పంచ్ లుగా, రాష్ట్ర స్థాయి నామినేట్ పదవులు నిర్వహించిన వారు ఉన్నారు. ఈ గ్రామ పంచాయతీ ఏర్పడ్డాక జరిగిన తొలి ఎన్నికలలో హెూరాహెూరిగా సాగిన పోరులో ప్రత్యర్థి వర్గాన్ని ఓడించి గ్రామ తొలి సర్పంచ్ రికార్డును వేసుకుంది మున్నూరు కాపు సామాజిక వర్గం. రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తులు ఉన్న ఈ సామాజిక వర్గం గ్రామ అభివృద్ధిలో, వారి అనుభవంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన వీరు ఈసారి జరిగే స్థానిక హెూరులో పోటీలో ఉంటారో లేదోనని జనాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

### బీసీలందరు ఐక్యత రాగం పాటిస్తారా...

మొత్తం మీద బీసీ సామాజిక వర్గ ఓటర్లు ఎక్కువగా ఉండే ఈ గ్రామంలో బీసీలందరు ఏకతాటిపై వచ్చి గ్రామపంచాయితీని ఏకగ్రీవం చేస్తాని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుక పోతారా అన్న అభిప్రాయం కూడా వినిపిస్తుంది. ఏది జరిగిన పూర్తి సమాచారం తెలియాలి అంటే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయి, ఫలితాలు రావల్సిందేనన్న చర్చ ప్రజల నుండి వినిపిస్తుంది. వేచి చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల జిల్లా ప్రతినిధి-నవంబర్-12-తెలంగాణ పత్రిక:- ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. లక్ష్మణ చందా మండలం పీచర గ్రామ కొనుగోలు కేంద్రంలో మంగళవారం సహకార శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన సందర్శించారు. కేంద్రంలో రైతులు తరలించిన ధాన్యం నిల్వలను, వాటి నాణ్యతను, మాయిశ్చర్ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తీసుకువచ్చేలా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సన్నరకం ధాన్యం ఇప్పటివరకు ఎంత పరిమాణంలో కొనుగోలు చేశారు, ఇంకా ఎంత పరిమాణంలో ధాన్యం కేంద్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులను అడిగితెలుసుకున్నారు. గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటదివెంట ధాన్యం కొనుగోళు జరపాలని, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, ప్రతి ఎన్యుమరేటరు సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు తమ పరిధిలోని ఏ ఒక్క ఇంటిని విడిచి పెట్టకుండా సర్వే నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు గ్రామంలో సర్వే పూర్తిచేసిన కుటుంబ వివరాలు, సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లు, గ్రామ జనాభా, గ్రామంలోని బ్లాకులు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. సర్వే లక్ష్యాలను ప్రజలకు వివరించాలన్నారు. అధికారులు అడిగిన అన్ని వివరాలు తెలియజేసి సర్వే విజయవంతానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీవో రత్న కళ్యాణి, డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, డీఎస్ఓ కిరణ్ కుమార్, డీసీవో రాజమల్లు, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, ఎంపీడీఓ రాధ, రైతులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓకి మెమోరండం అందజేత

- కామ్రేడ్ ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి

నర్సంపేట నవంబర్ 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీఓకి మెమోరండం ఇవ్వడం జరిగింది. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి క్రింది విధంగా మాట్లాడుతూ...డిమాండ్స్ :కేంద్రప్రభుత్వం పత్తి సిసిఐ ద్వారా ఏలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో పత్తి వేసిన రైతులకు కన్నీళ్లు, కడగండ్లు తప్పడం లేదు. అనేక చీడపీడనం నుండి రైతు పత్తి పంటను రక్షించుకున్నప్పటికీ,ఒక ఎకరాకు కనీసం నాలుగు నుండి ఆరు క్వింటానులు దిగుబడి మాత్రమే వస్తుంది. దీనికి మార్కెట్ పత్తిని సీసీఐకి అమ్ముదామంటే అనేక షరతులు విధించి ఆంక్షలు మూలంగా మధ్య దళారిల దోపిడీకి గురికావాల్సిన పరిస్థితి వస్తుంది. పత్తి రైతులపెట్టుబడి,ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడంతో రైతులు దివాలా తీస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం షరతులు లేకుండా పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చెయ్యాలనిడిమాండ్ చేస్తూ,విత్తనాల రేట్లు గతం కంటే విపరీతంగా కంపెనీలకు పెంచుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది. కానీ రైతుకు మద్దతు ధర ప్రకటించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. రైతే రాజు అంటున్న ప్రభుత్వాలు స్వామినాథ్ కమిషన్ కమిటీ సిఫారసులను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరలు ప్రకటించకుండా దళారులకు కొమ్ముకాస్తున్న వైఖరిని విడనాడాలి. అలాగే వరి ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సన్నధాన్యానికి ఇస్తానన్న బోనస్ ఇవ్వనందున రైస్ మిల్లర్లు రైతుల నుండి తమ ఇష్టానుసారంగా కొనుగోలు చేస్తూ, రైతులను నిలువన దోపిడీ చేయడం జరుగుతుంది. అనేక కుంటి సాకులతో బస్తాకు రెండు నుంచి మూడు కేజీల తరుగును తీస్తూ మిల్లర్లు స్వేచ్ఛగా దోపిడీ చేయడం జరుగుతుంది కావున వెంటనే ప్రభుత్వాలు స్పందించి ఎలాంటి ఆంక్షలు లేకుండా సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయించాలి. అలాగే ధాన్యం కొనుగోలు సెంటర్లను ఓపెన్ చేసి రైతులకు అందుబాటులో ఉంచాలి. అలాగే కొనుగోలు సెంటర్లో రైతుల ధాన్యాన్ని అకాల వర్షం నుంచి కాపాడడానికి తాడిపత్రిలను అందుబాటులో ఉంచాలి. రైతు కాంటబెట్టిన తర్వాత రైతు బాధ్యత లేకుండా సెంటర్ నిర్వాహకులదే పూర్తి బాధ్యతగా తీసుకోవాలి.డిమాండ్స్ :1) పత్తి కొనుగోళ్లలో ఎలాంటి షరతులు లేకుండా ఒక క్వింటాకు పదివేల రూపాయలను మద్దతు ధరను ప్రకటించి, పత్తి కొనుగోలు చేయాలి.2) రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి,రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలి.అలాగే దొడ్డు, సన్న రకం ధాన్యానికి కూడా బోనస్ 500 చెల్లించాలి. తేమ పేరుతో రైస్ మిల్లర్లు రైతులపై దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఈరెల్లి రామచందర్, శివరాత్రి కుమారస్వామి, గొర్రె మొగిలి, కడారి సురేష్, సుక్క వీరన్న, అజ్మీర శ్రీరామ్,వీరన్న, తిరుపతితదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తొగుట, నవంబర్ 12, (తెలంగాణ పత్రిక): తుక్కాపూర్ గ్రామానికి చెందిన చిక్కుడు నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చేరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు చెరుకు విజయ్ రెడ్డి(అమర్), మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ, గ్రామ అధ్యక్షులు బర్రెంకల స్వామి ముదిరాజ్, బూత్ అధ్యక్షులు దూలం నరస గౌడ్, మరియు సీనియర్ నాయకులు చిక్కుడు గోపాల్, చిక్కుడు భాస్కర్, చెరుకు మధుసూదన్ రెడ్డి, సోషల్ మీడియా చిక్కుడు స్వామి, బోయని స్వామి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు బాగాచదువుకొని మంచి ఫలితాలు సాధించాలి



వెల్దుర్తి నవంబర్ 12 తెలంగాణ పత్రిక:మంగళవారం వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర అకాడమిక్ పర్యవేక్షణ అధికారి వెంకటస్వామి సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖీ విద్యార్థులు మాట్లాడి విద్య బోధన గురించి తెలుసుకున్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నందున ఉదయం సాయంత్రం ఇంటిదగ్గర బాగా చదువుకోవాలని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నర్సింహా రెడ్డి, జయసుధ, శైలజ, పద్మజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పల్లె దావకాన యందు ఆరోగ్య దినోత్సవం




గంగాధర తెలంగాణ పత్రిక అక్టోబర్ 12 గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామంలో ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పల్లె దావకాన యందు జిల్లా వైద్యాధికారి డిఎం మరియు హెచ్ ఓ ఆదేశాల మేరకు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వేత ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా క్యాంపు నిర్వహించడం జరిగింది, గ్రామంలోని 30 సంవత్సరాల దాటిన మహిళలకు 8 రకాల టెస్టులు, రక్త పరీక్షలు నిర్వహించారు మహిళలకు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తినే ఆహారంలో విటమిన్ ల గురించి క్షుణంగా వివరించారు ఎన్ సి డి వ్యాధుల పట్ల అవగాహన తెలిపారు ఈ కార్యక్రమంలో పల్లె దావకాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ మరియు హెల్త్ సూపర్వైజర్ ప్రశాంతి సిస్టర్స్ జయంతి, లతా, కవిత రాజలత, హెచ్ ఏ రవికుమార్ ఆశా వర్కర్లు లావణ్య, భారతి, రూప, కవిత, స్వప్న, పాల్గొన్నారు

## ఫారెస్ట్ భూమి ఆక్రమణ ఫారెస్ట్ ఆఫీసర్ పై దాడికి యత్నం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12. తెలంగాణ పత్రిక:సోమవారం రాత్రి రెండు గంటలకు కొంతమంది డోజర్ ట్రాక్టర్లతో అటవీ ప్రాంతాన్ని చదును చేస్తుండగా సమాచారాన్ని తెలుసుకొని ఫారెస్ట్ సిబ్బంది వెళ్లగా ఫారెస్ట్ సిబ్బందికి, సోమవారం పేట వైపు కొంత దూరం వెళ్ళగా వారికి ఎదురుగా వచ్చిన డోజర్ ట్రాక్టర్లు పంట పొలాల్లోకి తప్పించుకొని పారిపోతుండగా ఫోన్లో వీడియో తీస్తుండగా మాచారెడ్డి మండలం ఎల్లంపేట వడ్డే గూడెంకు చెందిన కొంచెం లింగం మరియు బోదాసు సురేషు అని వ్యక్తులు ఫారెస్ట్ సిబ్బంది జీపు వద్దకు వచ్చి వారి యొక్క యూనిఫాం కాలర్ పట్టుకుని జీపులో నుండి బయటకు లాగుతూ చేతులతో కొట్టి బూతులు తిట్టి విధులకు ఆటంకం పరిచనారని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినైనది తెలిపారు.

## ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక నవంబర్ 12 రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని సమగ్ర కుటుంబ సర్వేను క్షేత్ర స్థాయి లో పర్యవేక్షించి ఎలాంటి తప్పులు లేకుండా మరియు వేగంగా సర్వేను పూర్తి చేయుటకు గానూ ఎన్యుమరెటర్లకు యం. పి . డి.ఓ. జి. సత్తయ్య సూచించినారు. ఇందులో భాగంగా దుమాల, అక్కపల్లి, ఆల్మాస్ పూర్, కిష్టు నాయక్ తండా, రాజన్నపేట, గొల్లపల్లి గ్రామాలను సందర్శించినారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇందులో పాల్గొన్నారు

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి -ఎస్సై హరిప్రసాద్ రెడ్డి

పెబ్బేరు, నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిళ్ళ, కిష్టారెడ్డిపేట ఆరవ వార్డు బేడ బుడగ కులానికి చెందిన, పెద్దయ్య అనే వ్యక్తి (55) సంవత్సరాలు. వృత్తి కూలి పని. అనుమానాస్పదంగా మృతి, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని గత కొంతకాలంగా,తరచుగా వారి కుటుంబంలో గొడవలు జరిగేవని సోమవారం రోజురాత్రి భోజనం చేసిన తర్వాత రేకుల కింద పడుకున్న వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున వంట రూమ్ లో ఉయ్యాలకుండీకి ప్రపంచ తో ఉరి వేసుకున్నట్లు కనిపించడం జరిగింది. ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి వనపర్తి ఏరియా ఆసుపత్రికి, డెడ్ బాడీని పోస్ట్ మార్టమ్ కోసం పంపించడం జరిగింది.

# బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### -ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ
### -ఏబీవీపీ ఆధ్వర్యంలో నేడు నిర్మల్ జిల్లా బందుకు పిలుపు



నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–12–తెలంగాణ పత్రిక:– సోమవారం బాసర ట్రిబుల్ ఐటీ లో స్వాతి ప్రియా ఆత్మహత్య చేసుకున్న ఘటనపై నిజానిజాలేంటో తెలుసుకునేందుకు ఏబీవీపీ నాయకులు ట్రిబుల్ ఐటీ వద్దకు చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలను తెలపాలని ట్రిబుల్ ఐటీ యాజమాన్యాన్ని కోరేందుకు లోనికి వెళ్లేందుకు అనుమతించాలని కోరుతూ శాంతియుతంగానే నిరసన తెలుపుతున్న తరుణంలో ట్రిబుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది ద్వారా అక్కడి పోలీసు అధికారి ఏబీవీపీ నాయకులపై కావాలనే దాడి చేయించారని అందులో తీవ్రంగా గాయపడిన ఏబీవీపీ నాయకుడు ప్రస్తుతం ఆస్పత్రిలో ఉన్నాడని ఏం జరిగింది అనే కోణంలో మాత్రమే అక్కడికి వెళ్లి నిరసన తెలిపే క్రమంలో ఏబీవీపీ నాయకులపై లాఠీచార్జి చేయడం దారుణమని అందుకు బాధ్యులైన వారిపై తక్షణమే కేసు నమోదు చేసి శిక్షించాలని కోరుతూ ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారి జానకి షర్మిల కి వినతి పత్రాన్ని మంగళవారం సాయంత్రం సమర్పించారు. అందులో భాగంగానే శాంతియుతంగా ఉన్న ఏబీవీపీ నాయకుల నిరసనను కావాలనే రెచ్చగొట్టి దాడి చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఏబీవీపీ నాయకుడు వెళ్లడం బాధ కలిగించిందని అందుకు నేడు ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా బందుకు పిలుపునిస్తున్నామని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏబీవీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ మీద జరిగిన దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

### జమ్మికుంట తహసిల్దార్ రమేష్ కార్యాలయ సిబ్బంది..




హుజూరాబాద్ నవంబర్ 12 (తెలంగాణ పత్రిక) : జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ మీద దాడి పై తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్,జెసి లింగ్య నాయక్ మరియు అధికారులపై జరిగిన అల్లరిమోకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.నిన్న దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో ప్రజాస్వామ్య పద్ధతిలో కలెక్టర్ గ్రామ శివారు రెండు కిలోమీటర్ల దూరంలో టీజీ ఐఐసీ సెజ్ భూ సేకరణలో భాగంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల అభిప్రాయం తీసుకుంటూ ఉండగా అక్కడే ఉన్న గ్రామస్తులు కొంతమంది ముందస్తు ప్రణాళికతో గ్రామానికి తీసుకెళ్లి ఎలాంటి అభిప్రాయ సేకరణ జరగకుండా అధికారులపై మరియు సిబ్బందిపై దాడి చేయడం సిగ్గుచేటని హెచ్చరించారు. స్వయంగా కలెక్టర్ రైతులతో ముఖాముఖి అభిప్రాయ సేకరణ చేస్తుండగా కొంతమంది వ్యక్తులు వచ్చి ముందస్తు ప్రణాళికతో దాడి చేశారు. ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఖండిస్తూ జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు.

# మహిళలలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పతకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రతి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో కనీసం మూడు మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి
- మహిళలకు క్యాంటీన్ ఏర్పాటుకు అవసరమైన సహాయం చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది
- స్వయంగా నిర్మాణం చేసుకుంటాం అంటే స్థలం కేటాయించడానికి కూడా చర్యలు తీసుకుంటాం





వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి:వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలంగాణ పత్రిక మహిళలను ఆర్థికంగా,సామాజికంగా బలోపేతం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తున్న వివిధ రకాల పథకాలను గ్రౌండిగ్ చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఏ.పి.యం,డి.పి.యంలను ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి జిల్లాకలెక్టర్, హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాలో మహిళా సాధికారత కొరకు వివిధ పథకాల అమలు వాటి నివేదికలను పరిశీలించారు.జిల్లాలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంక్ లింకేజి రుణాలు,సూక్ష్మ సంస్థలు,పాడి పరిశ్రమ,పౌల్ట్రీ,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు,మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటు వంటి పథకాలు ఆశించిన స్థాయిలో గ్రౌండింగ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక్కో పథకాన్ని మండలాల వారీగా వారు ఇప్పటి వరకు సాధించిన లక్ష్యాలు, వెనకబడిపోవడానికి గల కారణాలను ఏపీయం లను ప్రశ్నించారు. ప్రతి మండలానికి,ఏ.పి యం కు ఇచ్చిన లక్ష్యాలను త్వరగా గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో కనీసం మూడు మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేసి ఆసక్తి ఉన్న మహిళలను గుర్తించి ప్రోత్సహించాలని, క్యాంటీన్ ఏర్పాటుకు అవసరమైన సహాయం చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. స్వయంగా నిర్మాణం చేసుకుంటాం అంటే స్థలం కేటాయించడానికి కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏ.పి.యం లు, డి.పి యం లు మహిళలను ప్రోత్సహించి యూనిట్లు నెలకొల్పేందుకు అవగాహన కల్పించాలన్నారు. లక్ష్యాలు సాధించేందుకు ఏమైనా సమస్యలు వస్తె లీడ్ బ్యాంక్ మేనేజర్ ను లేదా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. అయినప్పటికీ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలు మాత్రం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లోఅదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి పి.ఉమాదేవి, లీడ్ బ్యాంక్ సహా మేనేజర్ సాయి, ఏపీఎంలు డిపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పియస్,యం. యస్పి, నూతన మండల కమిటీ

### ,ఎమ్మార్పియస్, అధ్యక్షుడు ఎనగదుల మొగులయ్య మాదిగ,యం. యస్పి అధ్యక్షుడు పాసుల భద్రయ్య మాదిగ,ఎన్నిక. యం. యస్పి. జాతీయ నాయకులు మందా కుమార్ మాదిగ,



తెలంగాణ పత్రిక నవంబర్ 12,(ములుగు జిల్లా ప్రతినిధి ) గోవిందరావుపేట మండలం పసర పట్టణ కేంద్రంలో మండల సమావేశం యం. యస్పి ములుగు జిల్లా అధ్యక్షుడు మడి పెల్లి శ్యాంబాబు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా:-యం. యస్పి.జాతీయ నేత మంద కుమార్ మాదిగ వేల్పుల సూరన్న కాపు. బొడ్డు దయాకర్మాదిగ.ఎమ్మార్పియస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బోర్ర బిక్షపతి మాదిగ. మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం దేశంలోనే తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా ఎస్సీల వర్గీకరణ ప్రకారం విద్య ఉద్యోగ రంగాలలో వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని ప్రకటించి ఎస్సీల వర్గీకరణ లేకుండా టీచర్ ఉద్యోగాలు 11062 అమలు చేసి మాదిగలకు అన్యాయం చేసి మాదిగలు అభివృద్ధి చెందకుండా మోసం చేయడం జరిగింది వెంటనే సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గౌ శ్రీమందకృష్ణమాదిగనాయకత్వం లో డిసెంబర్ 21 న హైదరాబాద్ లో మాదిగల ధర్మ యుద్ధ మహా సభ ను నిర్వహిస్తున్నాం. విజయవంతం చేయాలని గౌ శ్రీ మంద కృష్ణ మాదిగ ,నాయకత్వం మాదిగల ధర్మ యుద్ధ రథయాత్రను నిర్వహించడం జరుగుతుందిహలో మాదిగ. చలో హైదరాబాద్ డిసెంబర్ 21న మాదిగల ధర్మ యుద్ధ మహా సభ ను విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఎమ్మార్పియస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బర్రి సతీష్ మాదిగ ఎమ్మెస్పీ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కర్ణకర్ మాదిగ. ఎంఎస్ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షుడు పేరాల బలరాం.అనంతరం కమిటీ ఎన్నిక గోవిందారావుపేట మండల కమిటీ.ఎమ్మార్పియస్ అధ్యక్షుడు ఎనగదుల మొగులయ్య.మాదిగ, ఎమ్మార్పియస్ ప్రధాన కార్యదర్శి బొచ్చు అరవింద్ మాదిగ,యం. యస్పి అధ్యక్షుడు పాసుల భద్రయ్య మాదిగ,యం. యస్పి అధికార ప్రతినిధి. బుర్రి వెంకటేష్ మాదిగ,యం. యస్పి అధ్యక్షుడు పెండ్యాల విజయ్ మాదిగ,యం.యస్ ఫ్ గాంగరపు అశ్వనీ తేజ్ మాదిగ ఎమ్మార్పియస్ జిల్లా కమిటీ సభ్యులుతొకల.రాంబాబుమాదిగ,కొయ్యాడ శ్రీకాంత్ మాదిగ నద్దునూరి రతన్ మాదిగ, మచికలపూడి రతన్ మాదిగ పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక





తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం వనపర్తి జిల్లా మూడవ మహాసభలు వీపనగండ్ల మండల కేంద్రంలో ఘనంగా రెండు రోజులపాటు నిర్వహించుకోవడం జరిగింది, సిపిఎం వనపర్తి నూతన జిల్లా కమిటీని. 19 మందితో. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. జాన్ వెస్లీ. సాగర్ గార్ల ఎన్నుకోవడం జరిగింది. పానగల్ మండలం నుండి ఇద్దరికీ జిల్లా కమిటీలో అవకాశం కల్పించడం జరిగింది.సిపిఎం పానుగల్ మండల కార్యదర్శి. బాల్య నాయక్, మండల కమిటీ సభ్యులు జి వెంకటయ్య లకు జిల్లా కమిటీలో అవకాశం కల్పించడంజరిగింది. నూతన జిల్లా కమిటీగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు

## కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం....



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) నవంబర్ 12 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఎస్సీ మరి గూడెం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాపురం యువ నాయకుడు కిరణ్ కుమార్ వర్మ మాట్లాడుతూ.కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికులై కృషి చేయాలని. పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావుల నాని గద్దల రాజేష్ రామటెంకి కుమార్ స్వామి బద్ది శ్రీను చిట్టి మల్ల దేవా గుండెల రాజు యాసం రమేష్ చెన్నం నరేష్. బంటు నరసింహారావు దుర్గం మల్లక్క బద్దిలాలమ్మ జాడి సమ్మక్క రామటింకి చిన్నక్క కొండ గొర్ల సమ్మక్క మరియు తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట మార్కెట్ పాలకవర్గానికి నూతన కమిటీ

### - శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పొన్నం,వొడితల ప్రణవ్



హుజురాబాద్ నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్,వైస్ చైర్మన్ నియమితులైన పుల్లూరి స్వప్న-సదానందం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లను అభినందించిన రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని,మార్కెట్ లో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని మార్కెట్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని మంత్రి పొన్నం అన్నారు..

## రైతులకు కష్టాలు మళ్ళీ మొదలాయ్యాయి. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



కోరుట్ల తెలంగాణ పత్రిక, నవంబర్ 12. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. రైతుల రుణమాఫీ ,రైతు భరోసా, రైతుబంధు, సన్న రకం వడ్లకు బోనస్ వంటి వి ఇవ్వడం లేదని రైతులకు మద్దతుగా మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుండి జగిత్యాల జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్రను నిర్వహించారు. ఈ పాదయాత్రను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బి.ఆర్.ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాబు రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తులా ఉమాలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పక్షాన పోరాడేందుకు తన ప్రాణాలైనా అర్పిస్తానని అన్నారు. రైతులకు పథకాలు అందకపోవడంతో వారు ఎన్నో అష్ట కష్టాలు పడుతున్నారని వారి కడుపు కాలుతుందని కొన్ని ప్రాంతాలలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, 10 ఏళ్ల తర్వాత మళ్లీ రైతులకు కష్టాలు మొదలయ్యాయి అని ఇట్టి కష్టాలను రాకుండా ఉండేందుకే రైతుల కోసం పాదయాత్ర చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వం దిగివచ్చి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు తన పోరాటం ఆగదు అన్నారు.రుణమాఫీ కానీ రైతులు పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా పాదయాత్రలోపాల్గొని మద్దతు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బాన్సువాడ ఆర్ సి నవంబర్ 12 తెలంగాణ పత్రిక:బాన్సువాడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 1988-89 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు అంత ఒక్కచోట కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను ఆత్మీయంగా పలకరించి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మంచి విద్యాబుద్ధులు నేర్పడంతోనే మంచి మంచి స్థానాల్లో స్థిరపడ్డామని అన్నారు. ఈ కార్యక్రమంలో కులకర్ణి కిషోర్, తృప్తి నాగరాజు, డాక్టర్ అనిల్ కుమార్, సుధాకర్, గంగులాల్, అక్బర్, కాంట్రాక్టర్ ప్రశాంత్, శేఖర్ బాబు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆర్డీవో'తో యాదవ రెడ్డి భేటీ..



( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు నవంబర్ 12:మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రెవిన్యూ డివిజన్ నూతన ఆర్డిఓ గా బాధ్యతలు స్వీకరించిన జి.గణేష్ తో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెల్ల యాదవ రెడ్డి, కాంగ్రెస్ నాయకు లతో కలిసి మంగళవారం మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నెల్లికుదురు మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు, మట్ట వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం


### -ఇంజాపూర్ ఏఈ రాములు



తుర్కయంజాల్ మున్సిపాలిటీ,నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):- తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపడుతున్నందున స్వల్ప వ్యవధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇంజాపూర్ ఏఈ రాములు మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11కెవి మునగనూర్ ఫీడర్ పరిధిలోని బ్యాంక్ కాలనీ,టెలిఫోన్ కాలనీ,రామానుజ నగర్,మల్లికార్జున నగర్,ఆదర్శనగర్, వడ్డెరి బస్తి,ప్రగతి నగర్,శనీశ్వర టెంపుల్,అంజనాపురి, గణేష్ నగర్,శివ సాయి రామ్ నగర్ లలో బుధవారం ఉదయం 11:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. చెట్ల కొమ్మల తొలగింపు తోపాటు,మైనర్ మెయింటెనెన్స్ పనుల కార్యక్రమం చేపడుతున్నందున విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని సూచించారు. ఈ విద్యుత్ అంతరాయమునకు వ్యాపారస్తులు, వ్యవసాయ దారులు,ప్రజలు,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పంచారామ శబరిమల యాత్రలకు ఆర్టీసీ బస్ రాయితీ సేవలు

నూతనకల్,నవంబర్12 (తెలంగాణ దినపత్రిక) :ప్రసిద్ధ పంచరామ శివ క్షేత్రాలకు వెళ్లే భక్తులకు రాయితీ పై అసలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని సూర్యాపేట డిపో మేనేజర్ డి.సురేందర్ తెలిపారు. మంగళవారం నూతనకల్ మండల కేంద్రంలో ఆర్టీసీ రాయితీలపై కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమల యాత్రలకు వెళ్లి అయ్యప్ప స్వాములకు రాయితీపై బస్సులను సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఆర్టీసీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ బి సైదులు, శంభు లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సుర్కంటి చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పన్నాల రమ మల్లారెడ్డి,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో వైరం - ప్రతిపక్ష పార్టీలకు వరం

### - గూడూరు కాంగ్రెస్ పార్టీలో తారస్థాయికి చేరిన, గ్రూపు రాజకీయాల ఆధిపత్యపోరు
### - స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం పార్టీ ఆరిపోయే దీపమేనా ?




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల కేంద్రంలో రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీలో, గ్రూపు రాజకీయాలు, అంతర్యుద్ధ ఆధిపత్య పోరులతో, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం పార్టీ ఆరిపోయే దీపమయ్యేనా? ఆకాశానికి ఎగిసి పడేనా? అనే అనుమానాలకు, ఆసక్తికరంగా రేకెత్తిస్తున్న పలు విషయాలకు, కాంగ్రెస్ పార్టీ గూడూరు మండలంలో చేస్తున్న, అనేక సందేహాలకు, వీరు వేరు వేరు వేదికలపై చేసిన కార్యక్రమాలు అద్దం పడుతున్నాయని, మేధావులు రాజకీయ విశ్లేషకులు, అది నిజమే అంటున్న గూడూరు మండల ప్రజలు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మొన్నటి పుట్టినరోజు వేడుకల వరకు, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీలో, వేరువేరు వేదికలపై నిర్వహించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే, ఎంపీ రెండు వర్గాల నాయకులు చేపట్టిన, వివిధ కార్యక్రమాలే? నిలువెత్తు సాక్ష్యంల, నిలువుటద్దముల, కంటికి కట్టినట్టుగా కనబడుతున్నాయి. అలా కాదని! మేమంతా ఒకటే అని గుండె మీద చెయ్యి వేసి చెప్పే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాని , కార్యకర్త గాని ఏ ఒక్కరైనా ఉన్నారా? లేరని గూడూరు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అది నిజమే! అని అంటున్న తమ స్వంత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ఈ గ్రూపు రాజకీయాల వల్ల, ఆవులు ఆవులు కొట్లాడి, లేగదూడల కాళ్లు విరిసేసినట్లుగా, పార్టీ కార్యకర్తలను ఆగం చేస్తున్నారని, మనస్థాపానికి ఎందరో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గురి అవుతున్నారు. మరికొందరు కార్యకర్తలు ఈ కాంగ్రెస్ పార్టీలోని, గ్రూపు రాజకీయ తగాదాలకు అంతం లేదా? తెరదీసే వారే లేరా? ఇలా అయితే మా కార్యకర్తల భవిష్యత్తు ఏమిటి అని, నాయకులను సూటిగా ప్రశ్నించాలని ఉందని చర్చించుకుంటున్నారు. ఇలాగే కొనసాగితే స్థానిక సంస్థాగత ఎన్నికలలో, ప్రతిపక్ష పార్టీలు బలపడి లాభపడతాయని, ఊహకు కూడా అందని, విజయాలను వారి సొంతం చేసుకునే అవకాశం కూడా లేకపోలేదని అంటున్నారు. ఇప్పటికే ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు నెరవేర్చలేదని, ఆశ చూపి మోసం చేశారన్నారు. రైతు రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ప్రతి కింటాకు 500 రూపాయల బోనస్సు ఇలా చెప్పుకుంటూ పోతే చేంతాడంతా అవుతుందని, ఇందులో ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారని, ఆ విషయం నేటికీ ప్రజలకు అర్థమైందని అన్నారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో, మేజర్ గూడూరు గ్రామ పంచాయతీతో పాటు,



మండలంలో ఎక్కువ మొత్తంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లను మేమే అంటే మేము, గెలుచుకుంటామని బీరాలు పలుకుతూ, అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యం లో అధికార పార్టీ మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయకులు, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తారా? పాతాళానికి తొక్కేస్తారా? ఇదంతా అధిష్టానం ఊరికేనే చూస్తూ.. ఊరుకుంటుందా? పార్టీలో సయోధ్య కుదిర్చి, ఒకే తాటిపై నడిపిస్తారా? అనే పలు ప్రశ్నలకు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే సమాధానమిస్తాయని అంటున్న, విద్యావంతులు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు, గూడూరు మండల ప్రజలు వేచి చూడాల్సిందేనని అంటున్నారు.

# గ్రూప్-3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

ఇబ్రహీంపట్నం నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):-ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే గ్రూప్-III పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో పోలీస్,నోడల్ అధికారులు,శాఖ అధికారులతో గ్రూప్-III పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న రెండు పేపర్లు ఉంటాయని,ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించడం జరుగుతుందని 18వ తేదీన ఉదయంIII పేపర్ ఉంటుందని తెలిపారు. అభ్యర్థులను పరీక్షకు ఉదయం 8.30 గంటల నుండి 9:30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లో అనుమతిస్తారని,9.30 గంటల తర్వాత గేట్లు మూసి వేయబడుతాయని,ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరని తెలియజేస్తారు. పోలీస్,నోడల్ అధికారులు,చీఫ్ సూపరిండెంట్లు,డిపార్ట్మెంట్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ గ్రూప్- III పరీక్షకు జిల్లాలో 56,394



మంది అభ్యర్థులు రాస్తున్నారని తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్స్,ఐడెంటిఫికేషన్ అధికారులు,శాఖాపరమైన అధికారులు,నోడల్ అధికారులు చేయాల్సిన పనులపై అదనపు కలెక్టర్ వివరించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని,పోలీస్ నోడల్ అధికారి,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ రావు తెలిపారు. ఈ యొక్క సమావేశంలో నోడల్ అధికారులు రామారావు,జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి,వైద్య ఆరోగ్యశాఖ అధికారి,ఇతర నోడల్ అధికారులు,డిపార్ట్మెంట్ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉన్నతాధికారులపై దాడినీ ఖండిస్తున్నం

### పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



పాలకుర్తి(తెలంగాణ పత్రిక)వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో ఫార్మావిలేజ్ కంపెనీ భూ సేకరణ కోసం నిర్వహించిన సమావేశానికి వెళ్లిన జిల్లా ఉన్నతాధికారులపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం రోజున పాలకుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతీక జైన్,అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,కూడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పై ప్రజలు దాడి చేయడమే కాకుండా,ప్రభుత్వ వాహనాలను ధ్వంసం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో తాహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, డిటి వేణు, ఆర్ఐ రాకేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో వాహనాల వేలం

మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ ఆధ్వర్యంలో పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబరు 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గురువారం రోజున వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు, మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించబడును. ఈ వాహనాలు వివిధ కేసులలో నల్ల బెల్లం, నాటు సారాయి రవాణా కేసులలో పట్టుబడినటువంటి, ఒక అశోక్ లేలాండ్ మిని గూడ్స్, టాటా మాంజా కార్, మిగతా ద్విచక్ర వాహనాలు. వేలంలో పాల్గొనదలచిన వారుస్వతహాగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు, ఉంచబడినటువంటి వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనగలరు. అలాగే అశోక్ లేలండ్ మినీ గూడ్స్ కి, వేలంలో పాల్గొనే వారు 50 వేలు, ద్విచక్ర వాహనాలకు వేలంలో పాల్గొనే వారు 20 వేలు, ఈయండిగా, ఒక్కొక్క వాహనానికి విడి విడిగా గురువారం ఉదయం 10 గంటల లోపు చెల్లించి, వేలంలో పాల్గొనాల్సిందిగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూర్ సీఐ బిక్షపతి తెలిపారు.

## జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు

దమ్మపేట మండలం, నవంబర్ 12, (తెలంగాణ పత్రిక)మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఆర్ గీత మహబూబ్ నగర్ లో నారాయణపేట జిల్లాలోని దువ్వాడ గ్రామంలో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 17 రెజిలిన్ పోటీల్లో పాల్గొని మొదటి స్థానంలో విజయాన్ని సాధించి గోల్డ్ మెడల్ సొంతం చేసుకుంది. అదేవిధంగా 11 వ తారీకు సోమవారం ఖమ్మంలో సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అండర్ 14 బాలికల విభాగంలో వాలీబాల్ ఆటల పోటీల్లో 9వ తరగతి చదువుతున్న జి అక్షయ పాల్గొని అత్యంత క్రీడా ప్రతిభ కనబరిచి పలువురిని ఆకట్టుకుంది.








## వివాహ వేడుకలకు అల్ ది ఫంక్షన్ కు క్లాతు కుర్తాలు తయారు

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 12:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల వివాహ వేడుకలకు అల్ ది ఫంక్షన్ కు క్లాతు కుర్తాలు తయారు కేంద్రంగా మారుతున్న పవర్లూమ్ పరిశ్రమ పీవీ పాలిస్టర్ విస్కో బట్టకు పవర్లూమ్ పరిశ్రమ ఉత్పత్తి రంగంలో ముందంజలో ఉంది. ఈ రంగం రోజురోజుకు పవర్లూమ్ పరిశ్రమపై ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉపాధి రంగంగా మెరుగైన ఉపాధి రంగంగా పవర్లూమ్ పరిశ్రమకే ఒక మంచి గుర్తింపు నోచుకుంటుంది ఒకవైపు పవర్లం పరిశ్రమలోని కార్మికులు డీలర్ రంగంలోని మహిళలకు కూడా ఉపాధి రంగంగా మంచి ఉపాధి రంగంగా పేరందుతుంది. ఈ మధ్యన ఈ పరిశ్రమ చాలా విస్తరించిందని పరిశ్రమ వర్గాల వారు పేర్కొంటున్నారు. రాష్ట్ర మొత్తములో సిరిసిల్ల నుండి ఈ అల్డి కుర్తాలు పోవడం. మంచి డిమాండ్ ఉన్న రంగంగా మారుతుంది. సింపుల్ కుర్తాలు కాకుండా కుర్తా పై ఫ్లవర్ గుర్తులు కూడా వివిధ రకాల గుర్తులతో ఆకర్షణీయంగా తయారు చేస్తూ మంచి మార్కెటు వస్త్ర వ్యాపార కేంద్రంగా సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమ మారుతుంది అనడానికి నిదర్శనం. వివాహ వేడుకలో అల్లి ఫంక్షన్ హల్దీ ఫంక్షన్ మంగళస్థానాలలో కుర్తాలను ధరిస్తారు దాదాపు సిరిసిల్లలో ప్రతిరోజు 50 వేల పైన కుర్తాలులు తయారు చేస్తున్నారని తెలుస్తుంది. కాజా బటన్ తయారు చేసేటువంటి టైలరింగ్ యజమాని గాజుల కనకయ్య ఇచ్చిన వివరాల ప్రకారం ఉపాధి రంగంలో ఖాజా బటన్ మిషిన్లు అనేటివి ఈ మధ్యన ఒక 150 వరకు మన సిరిసిల్లలోని మిషిన్లు ఉన్నాయని టైలర్ రంగంలో వివిధ రోజురోజుకు అభివృద్ధి సాధిస్తుందని దాదాపు ఒక్క రెండు మిషన్లు ఒక లక్ష రూపాయలకు ఒకటి ఉంటుందని ఈ రంగంలో మహిళలు టైలరింగ్ రంగంలో కొడుతూ రోజు 600 నుంచి 700 సంపాదించుతున్నారని వారు పేర్కొన్నారు. టీవీ పాలిస్టర్ విస్కో సిరిసిల్ల పవర్లూమ్ పై తయారుచేసిన బట్ట



సిరిసిల్లలో ప్రాసెసింగ్ కావడం జరుగుతుంది సింపుల్ కుర్తాలు అయితే సిరిసిల్లలోని తయారు చేసుకునే అవకాశం ఉంది. ఫ్లవర్ కుర్తాలు ఆకర్షిణి మీద కుర్తాలు తయారు చేయాలంటే హైదరాబాదు లాంటి ప్రాసెసింగ్ యూనిట్లో తయారుచేసి వచ్చిన తర్వాత కొట్టుకునే అవకాశం ఉంది. పవర్లూమ్ పరిశ్రమలో ప్రజలు ఆదరిస్తున్న వివాహ వేడుకలకు ఎంతో డిమాండ్ ఉన్న క్లాత్ ను తయారు చేసే అవకాశం మన పవర్లూమ్ పరిశ్రమలో ఇప్పుడిప్పుడే కొంత అభివృద్ధి సాధిస్తుందని సిరిసిల్ల వస్త్ర ఉత్పత్తిదారులు వస్త్ర పరిశ్రమ పెద్దలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే రాష్ట్ర మొత్తం సప్లై చేస్తున్న మన పవర్లూమ్ పరిశ్రమ దేశం మొత్తం కూడా విస్తరించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇతర రాష్ట్రాలకు కూడా సప్లై చేసే అవకాశం ఉంది డిమాండ్ ఉన్న రంగం ఇప్పుడిప్పుడే వస్త్ర పరిశ్రమ లోని ఉత్పత్తిదారులకు మంచి అవగాహన ఆర్డర్లు కూడా వస్తున్నాయి . ప్రైవేట్ రంగం ఆర్డర్లు ప్రజల అవసరాలకు అనుకూలంగా డిమాండ్ ఉన్నటువంటి ఈ రకం బట్ట ఉత్పత్తి చేయడం వల్ల సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమకు కొంత ఉపాధి లభిస్తుందని భావిస్తున్నారు.... సిరిసిల్ల పవర్లూమ్ టెక్స్టైల్ జోన్....

## రాజన్న ఆలయంలో బ్లాక్ లో కోడెల టికెట్లు విక్రయం..

# పట్టుకున్న ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది

వేములవాడ నవంబర్ 12తెలంగాణ దినపత్రిక వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో కోడే టికెట్లు విక్రయిస్తున్న ఇద్దరిని రెడ్ హ్యాండెడ్ గా ఆలయ ఎస్పీఎఫ్ అధికారులు పట్టుకున్నారు..కార్తీక మాస సోమవారం సందర్భంగా వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు...స్వామి వారి కి భక్తులు ముందుగా కోడె కట్టడం ఆనవాయితీ..కోడె టికెట్ కోసం క్యూ లైన్ లో సుమారు నాలుగు నుంచి అయిదు గంటలు వేచి ఉండవలసి వస్తుంది..ఇదే అదునుగా భావించిన కామారెడ్డి జిల్లా అన్నారం గ్రామం, రాజంపేట మండలానికి చెందిన రమేష్(45) రాజన్న సిరిసిల్ల జిల్లా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పూరెల శ్రీనివాస్ ఇద్దరు వ్యక్తులు ఆలయ పరిసరాల్లో బ్లాకులో కోడే టికెట్లు విక్రయిస్తుండగా రెడ్ హ్యాండెడ్ ఎస్పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు..



## గ్రూప్-3 పరీక్షను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షను అభ్యర్థులు ప్రశాంతమైన వాతావరణంలో రాసేలా అన్ని ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు సంబందించి చీప్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, రూట్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ముందుగా జిల్లా రిజినల్ కో ఆర్డినేటర్ వి.పి.రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిజిపిఎస్ సి గ్రూప్-3 పరీక్ష నిర్వహణ గురించి క్లుప్తంగా వివరించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలలో 13,408 మంది అభ్యర్థులు గ్రూప్ 3 పరీక్ష రాయనున్నారని చెప్పారు. నవంబర్ 17వ తేదిన ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు జనరల్ స్టడీస్- జనరల్ అబిలిటి పేపర్-1, మద్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5:30గంటల వరకు హిస్టరీ-పోలిటి-సోసైటి పేపర్-2, నవంబర్ 18 వతేది ఉదయం 10గంటల నుండి 12:30 గంటల వరకు ఎకానమీ డెవలప్మెంట్ పేపర్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రాన్ని నాలుగు రూట్ లుగా విభజన చేశాక రూట్ అధికారులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలను ఒక రోజు ముందే చూసుకోవాలన్నారు. పోలీస్ ల రక్షణలో పరీక్ష రోజు స్ట్రాంగ్ రూం నుండి పరిక్ష పత్రాలను సెంటర్లకు చేర్చడం, తీసుకెళ్ళాలన్నారు. పరీక్ష సమయానికి అరగంట ముందే గేటు మూసివేస్తారని చెప్పారు. బయోమెట్రిక్ హాజరు తీసుకుంటారన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని చెప్పారు. సాధారణ చేతి గడియారంకు మాత్రమే అనుమతి ఉందని అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద రెండు ప్రదేశాల్లో తనిఖీ చేస్తారని చెప్పారు. ఏదైనా పరీక్షా కేంద్రంలో ఏదైన సమస్య తలెత్తినా, మాల్ ప్రాక్టీస్ కి పాల్పడితే నిబంధన మేరకు చర్యలు ఉంటాయని తెలిపారు. కంటి చుపు లేని వారికి టిజీపీఎస్సి మార్గదర్శకాల ప్రకారం స్క్రైబ్ లను ఇవ్వడం జరుగుతుంది. నవంబర్ 16,17,18 ముడు రోజులు ఎలాంటి కరెంట్ కోతలు లేకుండా చూసుకోవాల విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక ఆశా, ఎఎన్ఎం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసి అధికారులకు సూచించారు. పోలిస్ అధికారులు పరీక్ష కేంద్రం చుట్టూ 144సెక్షన్ అమలు చేయాలని, చుట్టు ప్రక్కల పరీక్ష కేంద్రం చుట్టూ గట్టి బందోబస్తు, ఫ్రిస్కింగ్ ప్రక్రియ, పోలిస్ ఎస్కార్ట్ అందించాలని అడిషనల్ డీసీపీ(ఏఆర్) సుభాష్ చంద్రబోస్ కి సూచించారు. అధికారులంతా సమన్వయంతో టిజిపిఎస్ సి గ్రూప్-3 పరీక్ష నిర్వహణను విజయవంతం చేసెలా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

## గ్రామాలలో మత్తెక్కిస్తున్న బెల్టు షాపులు.?

*- మండల వ్యాప్తంగా అక్రమ మద్యం సిట్టింగ్లపై అధికారుల చర్యలు శూన్యం.?*
*- స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించిన ఆచరణ శూన్యం*
*-ఎరుకే కిరాణా షాపు అమ్మేది మద్యం. - రాణా షాపుల ముసుగులో బెల్ట్ షాపుల దందా కొనసాగుతోంది*
*-గామాలలో మత్తు వీడని యువత.- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ పోలీస్ అధికారులు.*



రేగోడు నవంబర్ 12: తెలంగాణ పత్రిక :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బెల్ట్ షాపుల వ్యవస్థను అరికడదామని చెప్పి పది నెలలు కావస్తున్నా దానిని మా త్రం సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారుల ఆచరణాలో మాత్రం కనిపించడం లేదు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగల్బాలు పలకడానికే ప్రకటించినట్టా లేక ఆచరణలో చూపెడతారా అనే అనుమానాలు ప్రజలలో వ్యక్తమవుతున్నాయి. మెదక్ జిల్లా రేగోడు మండలంలోని గ్రామాలలో కిరాణా షాపుల ముసుగులో బెల్ట్ షాపుల దందా సెట్టింగులు జోరుగా సాగుతోంది విచ్చలవిడిగా అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తూ బెల్ట్ షాపులు నడుపుతున్నా, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగు తున్నట్టు ప్రజల నుంచి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయనే సందేహం లేదు. గ్రామాలలోని బెల్ట్ షాపులలో విరివిగా మద్యం లభించడంతో రోజువారి కూలీలు మద్యానికి బానిసలై,ఇంటికి పెద్ద దిక్కు తాగుడుకు బానిస అయితే ఆర్థిక ఇబ్బందులతో అప్పులపాలై ఆ కుటుంబాలు బజారున పడుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ పోలీసు అధికారులు తూతూ మంత్రంగా నామమాత్రంగా తనిఖీలు చేసి కేసులు



నమోదు చేస్తున్నామని గాలి మాటలు చెబుతూ వదిలేస్తుండడంతో బెల్ట్ షాప్ నిర్వాహకుల ఆగడాలకు అడ్డు పొదుపు లేకుండా పోయింది. రేగోడు మండలంలో బెల్ట్షాపుల దందా ఓ మాఫియాను తలపిస్తున్నా, ఉన్నతాధికారులు మౌనం వహించడం వెనుక అసలు మతలబు ఏమిటో అంతుచిక్కడం లేదని ప్రజలు అంటున్నారు. మండలంలోని గ్రామాలలో చాలా బెల్ట్ షాపులు రాత్రి పగలు అనే తేడా లేకుండా నిర్వహిస్తూ, ఎన్నోసార్లు గ్రామాలలో మద్యం మత్తులో జరిగిన గొడవల వల్ల ఆ కుటుంబాలు ఆసుపత్రుల పాలనప్పటికీ అధికారుల కళ్లకు కనిపించడం లేదా అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో అయితే వైన్స్ షాపులకు దీటుగా బెల్టు షాపులలో సిట్టింగ్ లు ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఒక్కో బీరు కు రూ.20 నుంచి 30, క్వార్టర్ సీసా పై అదనంగా తీసుకుంటూ, మద్యం బాబులా జేబుకు చిల్లులు పెడుతున్నారు. నెలనెలా ఆశచూపుతున్న మామూళ్లకు అలవాటు పడి బెల్ట్షాపుల వైపు సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవటంతో ప్రజలు మహిళలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇకనైనా బెల్ట్ షాపులపై చర్యలు తీసుకొని, ఈ బెల్ట్ షాప్ వ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రజలను ఆదుకోవాలని స్థానిక ప్రజలు పలు సంఘాల నాయకులు కోరుతున్నారు.

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని బాలుర, బాలికల పాఠశాలలో వివిధ స్వచ్ఛంధ సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన రోబోటిక్ ల్యాబ్ , సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్ , మొబైల్ యాప్ లను సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రోబోటిక్ ల్యాబ్ లో మిని రోబోలు, సెన్సార్ లతో తయారు చేసిన అధునా తన పరికరాలను, సైన్స్ ల్యాబ్ లో పెరిస్కోప్ , డిజిటల్ మైక్రోస్కోప్ , డ్రోన్ , టెలిస్కోప్ , న్యూటన్ క్రడల్ , మోటార్ డేయాన్స్టేషన్ ,మా నవ శరీరంలో ఉండే అవయవాలు , హైడ్రో టర్బన్స్ తదితర 75 రకాల పనితీరును, కంప్యూటర్ ల్యాబ్ లో డిజిటల్ క్లాస్ , డిజిటల్ బోర్డ్స్, సీసీ కెమెరాలు మొత్తం 20 కంప్యూటర్ లను వాటి పనితీరును మంత్రి పరిశీలించారు. సోహం అకాడమి సహకారంతో రోబోటిక్ ల్యాబ్, నిర్మాన్ సంస్థ సహకారంతో కంప్యూటర్ ల్యాబ్, ఇన్ఫినిటీ వైద్య ఫౌండేషన్ సహకారంతో సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు. హుస్నాబాద్ బాయ్స్ పాఠశాల నుండి జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన అశ్వద్ విద్యార్థిని మంత్రి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ల్యాబ్ లు ఏర్పాటు చేశారని వారికి నా పక్షాన , విద్యారుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే హుస్నాబాద్ లోని అన్ని పాఠశాలలో ఈ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్ లో పెరుగుతున్న సాంకేతిక గురించి సైన్స్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు లాంగ్వేజ్ డెవలప్మెంట్ , కమ్యునికేషన్ స్కిల్స్ అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. హుస్నాబాద్ కేంద్రంలో ఉన్న పాఠశాలల విద్యార్థులు తామెవరికీ తక్కువ కాదని చదువులతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. సిద్దిపేటలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఉంటుందని ఈ కంపిటిషన్ లో హుస్నాబాద్ నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లాలో ఉన్న మూడు మండలాల పాఠశాలల విద్యార్థులు పాల్గొని బహుమతులు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, ఆర్డీవో రాంమూర్తి, తహశీల్దార్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, మున్సిపల్ కమిషనర్, మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు , సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, నిర్మాన్ సంస్థ ప్రతినిధి ఉషాకర్ , ఇన్ఫినిటీ వైద్య ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణా రెడ్డి , సోహం అకాడమి ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను అపహరించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### -బి.సి, దళిత సంఘాల నాయకులు- ఇప్పటికి అమ్మాయి ఆచూకీ లభించకపోవడం విడ్డూరం..









నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-12-తెలంగాణ పత్రిక:- "మైనర్ బాలిక కిడ్నాప్ అత్యాచారం" అనే శీర్షికతో "తెలంగాణ పత్రిక"లో వచ్చిన కథనానికి దళిత, బి.సి సంఘాల నాయకులు, పలువురు మేధావులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. గత మార్చి నెలలో బాసర మండలం ఓని గ్రామానికి చెందిన కదం ఆనందరావు పటేల్ అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను మాయమాటలు చెప్పి బయటకు తీసుకువెళ్లి పలుమార్లు అత్యాచారానికి ఒడిగట్టడమే కాకుండా ఈ నవంబర్ నెల ఆరవ తేదీన సైతం బాలికను అపహరించి ఇప్పటివరకు ఆచూకీ తెలియకుండా ఎక్కడికి తీసుకెళ్లాడో సమాచారం ఇవ్వకుండా ఉండడం పట్ల కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం నిర్మల్ జిల్లా పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో "తెలంగాణ పత్రిక" "మైనర్ బాలిక కిడ్నాప్ అత్యాచారం" అనే శీర్షికన పలు విషయాలను ప్రస్తావిస్తూ రాసిన కథనాన్ని చూసిన పలు బిసి, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున బాధిత కుటుంబానికి అండగా నిలబడి ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. ఇంత జరుగుతున్నప్పటికీ ఆరవ తేదీన అమ్మాయిని అపహరించుకుని వెళ్లిన ఆనందరావు పటేల్ పై చర్యలు తీసుకోకపోవడం సరికాదని వెంటనే పోలీసులు స్పందించి బాదిత కుటుంబానికి న్యాయం జరిగేలా బాలికను అపహరించుకుని వెళ్లిన వ్యక్తిపై కేసు నమోదు చేసి మైనర్ బాలికను సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని కోరుతూ ముధోల్ పోలీస్ స్టేషన్లో వినతి పత్రాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ కి అందజేశారు. 14 సంవత్సరాల బాలికను మాయ మాటలు చెప్పి తీసుకెళ్లిన ఘటనలో ఇప్పటివరకు పురోగతి కనిపించకపోగా అసలు వారి అమ్మాయి ఏమైంది అనే కోణంలో ఆలోచించి సురక్షితంగా బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అమ్మాయిని అప్పజెప్పాలని వినతి పత్రం రూపంలో కోరారు. మైనర్ బాలిక ఆయన విషయంలో ప్రతి ఒక్కరు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇలాంటి ఘటనలు జరుగుతుంటే మేధావులు విశ్లేషకులు నోరు మెదపకపోవడం సరికాదని నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు వారి తరఫునుండి నిలబడతామని ఆ కుటుంబానికి ధైర్యాన్నిచ్చేలా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో బిసి సంఘం నాయకులు సుంకేటపోశెట్టి అంబేద్కర్ యువజన సంఘాలు ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు పలువురు మేధావులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టర్ గ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.టీఎన్జీవోస్ యూనియన్మ్ములుగు జిల్లా



తెలంగాణ పత్రిక నవంబర్12 తెలంగాణ పత్రిక( ములుగు జిల్లా ప్రతినిధి )విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ని కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని తెలంగాణ ఎన్జీవోల సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నామని దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ శ్రీ ప్రతీక్ గారి మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజ లకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పట్టికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఒకటి తప్పక ఉంటుంది, అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానికి తెలంగాణ ఎన్జీవోల సంఘం తీవ్రం గా ఖండిస్తున్నదని తెలంగాణ ఎన్జీవోల సంఘం ములుగు జిల్లా అధ్యక్షు లు పోలురాజు, కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి భూక్య లాల్ నాయక్ తదితర టీఎన్జీవో నాయకులు తెలియజేశారు.

## చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమం

*- మహిళలను గృహహింస, మానసికంగా,శారీరకంగా, ఆర్థికంగా శృతిమించినప్పుడు కోర్టును ఆశ్రయించొచ్చు*
*- మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతో ముఖ్యం*
*- 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని,పిల్లల ను పనిలోకి పెట్టుకున్న వారికి కఠిన చర్యలు తప్పవు*
*- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.రజని...*



వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లాలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల నందు వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సధస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు,మహిళలకు,వరద బాధితులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని అదేవిధంగా త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం పొందుటకు **NALSA** టోల్ ఫ్రీ నెంబర్.15100 కాల్ చేసి పొందవచ్చు.ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టి న్యాయ సహాయం పొందవచ్చు.మహిళా చట్టాలలో ముఖ్యమైనవి గృహహింస చట్టం మానసికంగా,శారీరకంగా,మరియు ఆర్థికంగా హింసించడం అవి శృతిమించినప్పుడు కోర్టును ఆశ్రయించవచ్చు,అక్కడ ఇరు కుటుంబీకులను పిలిపించి సమన్వయం చేసే అవకాశం ఉంటుంది.అలాగే అదనపు వరకట్నం నిషేధ చట్టం గురించి వివరించారు. మైనర్ పిల్లలు వాహనాలను నడపరాదని సూచించారు.మైనర్లకు బాల్యవివాహాలు చేయరాదని వివరించారు. అదేవిధంగా పిల్లల చేత పనులు చేయించరాదని వివరిం చారు.చట్టాలను అతిక్రమిస్తే సమాజంలో పలు అనర్థాలు చోటుచేసుకుం టాయని మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సన్మార్గంలో పయనించాలని వివరించారు.లోక్ పదాలతో ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని అర్హులైన సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని, పిల్లల ను పనిలోకి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గాయత్రి విద్యా హక్కులు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒక్కరోజే రూ. 1,500 తగ్గిన బంగారం



దేశవ్యాప్తంగా బంగారం ధరలు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మంగళవారం సైతం దిగొచ్చిన పసిడి నెల రోజుల కనిష్టానికి దిగొచ్చింది. ఆభారణాల తయారీదారులతో పాటు అంతర్జాతీయ మార్కెట్లోనూ డిమాండ్ నెమ్మదించడంతో ధరలు తగ్గుతున్నాయి. తాజాగా హైదరాబాద్లో స్వచ్ఛమైన 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం రూ. 1,470 తగ్గి రూ. 77,290కి చేరుకుంది. ఆభారణాల తయారీలో వాడే 22 క్యారెట్ల పది గ్రాముల పసిడి రూ. 1,350 దిగొచ్చి రూ. 70,850కి తగ్గింది. వెండి కూడా కిలోకు రూ. 2000 తగ్గింపుతో రూ. 1,02,000 గా ఉంది. గ్లోబల్ మార్కెట్లలోనూ బంగారం ఔన్సు 2,597 డాలర్లు ఉండగా, వెండి ఔన్సు 30 డాలర్లుగా ఉంది. ఇటీవల అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో డాలర్ అమాంతం పెరిగి 4 నెలల గరిష్టానికి చేరింది. డాలర్ పెరుగుదలతో బంగారంపై ఇన్వెస్టర్ల ఆసక్తి తగ్గింది. ట్రంప్ విధానాలు డాలర్కు వరంగా మారడంతో ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గవచ్చని, వచ్చే ఏడాది ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు నెమ్మదిస్తుందనే అంచనాలు ఉన్నాయని నిపుణులు తెలిపారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఆల్ ఇండియా ఉలేమా బోర్డు పెట్టిన డిమాండ్లు

## అంగీకరించడం మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ అనడానికి నిదర్శనం

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 12 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం మహారాష్ట్ర లో ఈ నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఇండి కూటమి ఉలేమా బోర్డు అభ్యర్థులకు తమ మద్దతు తెలపడానికి మరియు కూటమి అభ్యర్థులకు ప్రచారం చేయడానికి 'ఆల్ ఇండియా ఉలేమా బోర్డు మహా వికాస్ అఘాది కూటమి అంటే కాంగ్రెస్ శరద్ పవర్ ఎన్సీపీంఉద్ధవ థాక్రే శివసేన కూటమికి డిమాండ్స్ పెట్టింది.కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ బిల్లు వ్యతిరేకించడం ముస్లింలకువిద్యలయాల్లోనూ,ఉద్యోగాల్లోనూ 10% రిజర్వేషన్లు కల్పించాలి అనడం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మతపరమైన రిజర్వేషన్లు ఇవ్వకూడదని చెప్పిన ఇస్తామని ఒప్పుకోవడం రాజ్యాంగాన్ని అవమానించడమే రాష్ట్రలోని 48 జిల్లాల్లో ఉన్నటువంటి మసీదులు, శ్మశానవాటికలు,దర్గాల భూములను కమిషనర్ ద్వారా సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేయాలి అనడం.ప్రతేకంగా నిధులు కేటాయించాలి మసీదుల నుంచి ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం ఇవ్వరు కానీ వాటి అభివృద్ధి కోసం పాటుపడాలి అంటే హిందూ ఆలయాల నుంచి వచ్చినటువంటి ఆదాయం మాత్రం ప్రభుత్వానికి ఇవ్వాలి అనడం ఒకసారి ఆలోచించండి హిందువులారా మహారాష్ట్ర వక్ఫ్ బోర్డు అభివృద్ధికి రూ.1000 కోట్లు నిధులు ఇవ్వాలి అనడం వక్ఫ్ బోర్డ్ ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ హిందూ భూ చట్టం ఎందుకు ఏర్పాటు చేయలేదు 1947 నుంచి హిందూ దేవాలయాల భూములను ప్రజలకు పంచినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వక్ప భూములు ఎందుకు పంచలేదు హిందువులపై కాంగ్రెస్ పార్టీ వివక్ష ఎందుకు చూపింది అదేవిధంగా సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఎందుకు ఏర్పాటు చేయలేదు 2012 నుంచి 2024 వరకు అల్లర్లను వ్యాప్తి చేశారనే ఆరోపణలపై జైలులో ఉన్న ముస్లింలను విడుదల చేయాలి. అనడం అల్లర్లు చేసినటువంటిని ముస్లింలను విడుదల చేయాలి ఇలాంటి డిమాండ్లు పెడుతున్నారు.ఇండి కూటమి ప్రభుత్వం ఏర్పడితే మహారాష్ట్రలోని మసీదుల ఇమామ్లు, మౌలానాలకు ప్రతినెలా రూ.15వేలు ఇస్తామని హామీ ఇవ్వడం మహారాష్ట్రలో ఇండి అలయన్స్ మిత్రపక్షాలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇండికూటమి భాగస్వాములు మహారాష్ట్రలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు ఆర్ఎస్ఎస్ ని నిషేధించాలి అనడం అనుక్షణం దేశం కోసం పనిచేసే ఆర్ఎస్ఎస్ సంస్థ నిషేధించాలి అంట నానా పటోలే,ఉద్ధవ్జీ థాకరే మరియు శరద్ పవార్ కి చెందిన ఇండియా అలయన్స్ హామీ పత్రాన్ని ఇవ్వాలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల 2024 ఇండి కూటమికి ప్రచారం చేయడానికి 48 జిల్లాల్లోని ఆల్ ఇండియా ఉలేమా బోర్డుకు అవసరమైన ఏర్పాట్లు, సహాయం అందించాలి.దీనిపై మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సానుకూలంగా స్పందించి తాము ప్రభుత్వం ఏర్పాటు చేస్తే.ఈ డిమాండ్స్ అన్నిటినీ నెరవేరుస్తామని లెటర్ ద్వారా ఉలేమా బోర్డు కి తెలియచేసింది.మహారాష్ట్రలో సెక్యూలరిజం బలపరచడానికి సెక్యూలర్ కాంగ్రెస్ ఆ విధంగా ముందుకు పోవడానికి నిర్ణయించింది అన్న మాట దీన్నిబట్టి అర్థమైంది ఏమిటంటే సేక్యులరిజం పేరిట కాంగ్రెస్ పార్టీ హిందువుల నాశనాన్ని కోరుకుంటుంది ఎంతవరకు సమాజసం హిందూ బంధువులారా ఆలోచించండి.



# రాజస్థాన్ లో ఎం టెక్ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి సన్మానించిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, నవంబర్ 12 తెలంగాణ పత్రిక** బెల్లంపల్లి పట్టణం స్టేషన్ రోడ్డు కాలనీ 23 వ వార్డు కు చెందిన ఎక్స్ సింగరేణి ఉద్యోగి సయ్యద్ కుమారుడు సయ్యద్ హుస్సేన్ రాజస్థాన్ రాష్ట్రంలో రాష్ట్ర ఉత్తమ ఎం టెక్ మైనింగ్ ఇంజనీరింగ్ విద్యార్థిగా గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పిలిపించి విద్యార్థిని శాలువాతో సన్మానించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆయన మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలో మన తెలంగాణ ముద్దుబిడ్డ గోల్డ్ మెడల్ సాధించడం చాలా ఆనందకరమని, మీరు ఇంకా ఉన్నతమైన చదువులు చదివి మీ తల్లిదండ్రులకు బెల్లంపల్లి నియోజవర్గానికి మన తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని, తెలిపారు. ప్రభుత్వం తరుపున నీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తప్పకుండా మమ్మల్ని సంప్రదిస్తే మీకు తగిన సహాయం చేపిస్తానని ఎమ్మెల్యే తెలపడంతో వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్, నా తర స్వామి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాన్సువాడలో ఒకేరోజు రెండు హత్యలు

## పట్టణంలో ఒకటే రోజు రెండు హత్యలు పోలీసుల నిఘ ఎక్కడికి పోయింది



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 12 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది.ఒకే రోజు బాన్సువాడ పట్టణంలో రెండు చోట్ల ఇద్దరు హత్యకు గురయ్యారు.కల్కి చెరువు వద్ద గుర్తుతెలియని మహిళలు కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తీసుకువచ్చి కాళ్లు చేతులు కట్టివేసి దారుణంగా హత్యకు పాల్పడ్డారు. సోమవారం రాత్రి బాన్సువాడ సరస్వతి ఆలయ సమీపంలో వాచ్మెన్ గా పనిచేస్తున్న సాలె వెంకటి నీ గుర్తుతెలియని వ్యక్తులు పీక కోసి హత్యకు పాల్పడ్డారు. సాలె వెంకటి గత నాలుగైదులుగా ప్రకాష్ అనే స్థిరాస్తి వ్యాపారి వద్ద వాచ్మెన్ గా పనిచేస్తున్నారు.సోమవారం రాత్రి హత్య జరిగిన చోట పేకాట ఆడినట్లు ఎక్కడ పేకాట పచ్చలు పడి ఉన్నాయి, దీంతోపాటు రెండు సెల్ ఫోన్లు,, ఒకటి చిన్న ఫోను హత్య జరిగిన సంఘటన వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పేకాట ఆడిన వారే సాలె వెంకట్ నీ హత్య చేసి ఉంటారని తెలుస్తుంది.సాలె వెంకట్ ని హత్య చేయడానికి గల కారణాలు ఏమిటి ఇంకా తెలియ రావాల్సి ఉంది.కల్కి చెరువు వద్ద సోమవారం రాత్రి 35 సంవత్సరాల యువతుని కాళ్లు చేతులు కట్టివేసి దారుణంగా హత్య చేశారు. వివహేతర సంబంధమే.ఈ హత్యకు కారణమై ఉంటుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.హత్యకు గురైన యువతి ఎవరు అన్నది తేలితే అంతకులు పోలీసులకు చిక్కే అవకాశాలు ఉన్నాయి. ఒకే రాత్రి రెండు ఘటనలు జరగడం బాన్సువాడలో కలకలం రేపుతుంది.ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు తీసిన గల కారణాలను ఆరా తీస్తున్నారు. సమీపంలోని సిసి ఫుటేజ్ లను పరిశీలిస్తున్నారు.ఈ ప్రాంతంలో సిసి కెమెరాలు లేనట్లుగా తెలుస్తుంది.బాన్సువాడ ప్రాంతంలో సీసీ కెమెరాలు పనిచేయక పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలు,హత్యలు, జరుగుతున్నాయి.



ఒకవైపు పోలీస్ ఉన్నతాధికారులు సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన సదస్సులు పెడుతూ వివరిస్తున్నప్పటికీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో ఒకవైపు పోలీస్ యంత్రాంగం,మరొకవైపు ఇంటి యజమానులు పట్టించుకోకపోవడం వల్ల బాన్సువాడ పట్టణంలో దొంగతనాలు,హత్యలు,అసాఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి బాన్సువాడ పోలీస్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో, రహదారుల కూడలి వద్ద సిసి కెమెరాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బత్తిని వీరమల్లు జ్ఞాపకార్థంగా మొదటి బహుమతిరూ 5016 అందించిన బత్తిని రాజేందర్

### -ఓరుగల్లు బాలోత్సవంలో



నర్సంపేట నవంబర్ 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ తండ్రి కీ!!శే!! బత్తిని వీరమల్లు కి జ్ఞాపకార్థంగా మహేశ్వర గ్రామం శివాని స్కూల్లో చైర్మన్ సుబ్బారావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఓరుగల్లు బాలోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బత్తిని రాజేందర్ వాళ్ళ తండ్రి జ్ఞాపకార్థంగా 5016 మొదటి బహుమతి అందజేయడం జరిగింది.

# సకాలంలో ప్రభుత్వ భూముల సర్వే పూర్తి చేయాలి

## -ప్రభుత్వ విప్ శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## - రైతులకు ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-12 (తెలంగాణ పత్రిక):** ధర్మారం మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ విప్,శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ధర్మారం మండలంలోని ప్రభుత్వ భూముల సర్వే, ధాన్యం కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ధర్మారం మండలంలోని భూమి లేని నిరుపేదలకు అసైన్మెంట్ భూమి పంపిణీ చేసే దిశగా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియను చేపట్టామని అన్నారు. ధర్మారం మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ప్రభుత్వ విప్ తెలిపారు. ధర్మారం మండలం పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత ఎక్కడ జరగడానికి వీలు లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు ఎప్పటికప్పుడు జరగాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గని సంచులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, హమాలీల కొరత ఎక్కడ రాకుండా చుట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణు, డి.సి.ఓ.శ్రీమాల, ఏ.డి.సర్వే శ్రీనివాస్,ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై దాడి చేసి గాయపరిచిన పట్టించుకోరా

## కోతులు కుక్కలు రెచ్చిపోతున్నాయి. అధికారులు ఇకనైనా స్పందించండి




**భీమారం నవంబర్12 (తెలంగాణ పత్రిక ):** కోతుల,కుక్కల బెడద నుంచి రక్షించాలంటూ మండల కేంద్రంలో మంగళవారం గ్రామస్తులు బస్టాండ్ ప్రాంతం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా కోతులు మరియు కుక్కలు ప్రజలపై దాడి చేస్తూ గాయపరుస్తూ పంట పొలాలను ధ్వంసం చేస్తూ రైతులను మరియు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి, రోజు రోజుకి కోతుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వృద్దులు కోతుల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ మధ్యకాలంలో కోతుల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. ఇండ్లలోకి చొరబడి ఇంట్లోని వంట సామాగ్రి తదితర వస్తువులు ఎత్తుకుపోవడం సరిపాటుగా మారింది. అడ్డుకున్న మనుషులపై దాడి చేసి గాయపరచడం వంటివి తరచుగా జరుగుతున్నాయి. దీనికి తోడు కుక్కలు కూడా ఈ మధ్యకాలంలో వింత వ్యాధి సోకి వీధుల వెంబట తిరుగుతున్నాయి, ఇండ్లలోకి చొరబడుతున్నాయి, కోతులు, కుక్కల సమస్య పరిష్కరించాలంటూ, గ్రామపంచాయతీకి దృష్టికి తీసుకెళ్లిన ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించి కోతుల కుక్కల బెడద నుంచి రక్షించాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమం లో రామల్ల రాజకుమార్,భారత్ రెడ్డి, గౌతమ్ రెడ్డి,రాపెల్లి రాజన్న, ముక్తా రఘు, పెంద్రు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రేమ్ చందర్ రావు



**సుల్తానాబాద్,నవంబర్-12 (తెలంగాణ పత్రిక):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే విజయరమణా రావు నివాసంలో సుల్తానాబాద్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ చందర్ రావు,గట్టేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజమౌళి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు లక్ష్మి నారాయణ, గడ్డం శంకర్ లు అదేవిధంగా వారి అనుచరులు బి.ఆర్.ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే విజయరమణా రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం లో పలు మండలాల్లో టు బిహెచ్కె లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన

## రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి







**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 12 తెలంగాణ పత్రిక**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ, వర్ని,చందూర్,రుద్రూర్ మండలాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడ నివాసంలో బాన్సువాడ పట్టణ బీడీ వర్కర్స్ కాలని,శాంతి నగర్ 2 బిహెచ్కె లబ్ధిదారులకు 27 లక్షల బిల్లుల చెక్కులను పంపిణీ చేశారు వర్ని మండల కేంద్రం సి సి డి ఫంక్షన్ హాల్ లో వర్ని మండలంలో 85 మంది లబ్ధి దారులకు 85లక్షల 9 వేల 860 రూపాయలు, రుద్రూర్ మండలం 52 మంది లబ్ధి దారులకు 52 లక్షల 6 వేల 32 రూపాయలు,చందూర్ మండలం 30 మంది లబ్ధి దారులకు 30 లక్షల 3 వేల 480 రూపాయలు మొత్తం 167 మంది లబ్ధి దారులకు 1కోటి67లక్షల19 వేల 372 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ శ్రీ వికాస్ మహాతో,బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్,వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా,బాన్సువాడ,వర్ని, చందూర్,రుద్రూర్ మండలాల ప్రజా ప్రతినిధులు,నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధే ప్రజాప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



బెల్లంపల్లి, నవంబర్ 12 తెలంగాణ పత్రిక తాండూర్ మండలంలోని బోయపల్లి గ్రామంలోని పెద్దచెరువులో అధికారులతో కలిసి 9 వేయిల చేప పిల్లలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు.నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, ఏసిపి రవికుమార్, మత్స్యశాఖ అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 12 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో కౌన్సిలర్లు వెంకట్, కిరణ్, హకీమ్, బాలకృష్ణ ఆయనను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. పద్మశాలి ఐక్యతకు కృషి చేస్తానని ఆయన సందర్భంగా తెలిపారు



# సైబర్ క్రైమ్స్ నివారించడానికి మరిన్ని పటిష్ట చర్యలు

-గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజు తమకు కేటాయించిన గ్రామాలకు వెళ్లాలి
-ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలు తెలుసుకుని ప్రజల మన్ననలు పొందాలి
-సైబర్ క్రైమ్స్ ద్వారా పెద్ద మొత్తంలో కేసుల నమోదుతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నారు
-వర్టికల్స్ పనితీరు మెరుగుపరిచి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలంగాణ పత్రిక** రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలను మరింత సమర్ధవంతంగా అరికట్టడం కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మరిన్ని పటిష్ట చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. మంగళవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో స్టేషన్ రైటర్లు, రిస్పెప్షన్,కోర్టుకానిస్టేబుళ్లు, సిసిటిఎన్ఎస్ అపరేటర్లతో ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించి అహగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సైబర్ క్రైం కేసులను త్వరితగతిన పరిష్కారం చేయడం లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదుపై సత్వర న్యాయం అందేవిధంగా విధులు నిర్వర్తించాలని ఆయన అన్నారు. నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా సైబర్ క్రైం బాధితులు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా పిర్యాదు చేయవచ్చని, దీనిపై అవగాహన లేని వారు టోల్ ఫ్రీ నెంబర్ 155260 నెంబర్ కు ఫోన్ చేసి బాధితులు వివరాలు వెల్లడిస్తే నేరుగా పోర్టల్ లో వారు నమోదు చేస్తారని చెప్పారు. దీని ద్వారా పిర్యాదు నమోదు అయిన వెంటనే సంబందిత పోలీస్ స్టేషన్ ద్వారా బ్యాంకుకు సమాచారం ఇవ్వడం ద్వారా సైబర్ క్రైమ్ కు సంబందించిన నగదు బదిలీలను నిలిపి వేయడం ద్వారా బాధితులు నష్టపోకుండా నివారించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్స్ ద్వారా పెద్ద మొత్తంలో కేసుల నమోదుతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ఓటిపిల పేరుతో, ఓఎల్ఎక్స్, ఫేస్ బుక్ నకిలీ ఐడిల రూపంలో, మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపి ఆ లింక్ క్లిక్ చేయడం, క్యూఆర్ కోడ్ స్కానింగ్, మల్టీ లెవల్ మార్కెటింగ్స్, ఉద్యోగాల కల్పన పేరుతో జరుగుతున్న మోసాల లాంటి అనేక రకాల సైబర్ నేరాలు జరుగుతున్న క్రమంలో బాధితుల బ్యాంకు ఖాతాలు ఖాళీ కాకుండా నివారించే అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజు తమకు కేటాయించిన గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలు తెలుసుకుని పై అధికారులకు తెలుపుతూ ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని కానిస్టేబుల్స్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు, సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం, వనపర్తి సీఐ కృష్ణ,కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, డిసిఆర్బి ఎస్సై రవి ప్రకాష్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 12:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ శుభకార్యం చేయగా అందులో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మంత్రి నియోజక వర్గం హుస్నాబాదులో ని క్యాంప్ కార్యాలయంలో సత్యనారాయణ వ్రతం చేసుకొని అందరికీ ఆహ్వానాలు పంపారు దీనిని పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుండాటి రామ్ రెడ్డి డైరెక్టర్ మిండేటి శ్రీనివాస్ పాల్గొన్నారు

## శ్రీరాంపూర్ లో బీసీల సంక్షేమ సంఘం విధి విధానాలు



**నస్పూర్, నవంబర్ 12, తెలంగాణ పత్రిక:** బీసీ సంక్షేమ సంఘం స్టేట్ మరియు ఏరియా నాయకులు ఆర్కె 5లో కలిసి బీసీ సంక్షేమ సంఘం విధి విధానాలు మనకు జరగుతున్న అన్యాయాల రిజర్వేషన్ అయితేనేమి, స్థానిక సంస్థలు అయితేనేమి, మన సింగరేణి లో అయితేనేమి ఇలా అనేక సమస్యలమీద మాట్లాడి ఇక ముందు మనం అందరం కలిసి కట్టుగా ముందుకు పోవాలి అని మున్ముందు జరుగ బోవు మహా సభలకు ఏరియా వైజ్ గా పెద్ద ఎత్తున మన బీసీ సోదరులకు సమాయత్తం చేయాలి అని పిలుపు నివ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఈ రోజు ఆర్కే 5లో బీసీ సంక్షేమ సంఘంగా కన్వీనర్ పంచెర్పుల నరేష్, కొ కన్వీనర్ కొట్టే శ్రీకాంత్ నియామకం కోసం వాళ్ళని సమాయత్తం చేయడం జరిగింది. ఇందులో ఆర్కే 5 నాయకులు సేఫ్టీ ఆఫీసర్ రాందాస్ రాజేందర్, గోపాల్, ప్రభాకర్, మల్లేష్, నంబయ్య, ప్రవీణ్ తదితరులు మరియు రాష్ట్ర నాయకులు పెరం రమేష్, ముస్కే సమ్మన్న, డివిజన్ నాయకులు మారుతి, కొమురన్న, బద్రి బుచన్న, గోళ్ల మహేందర్ పాల్గొన్నారు.

# కులగణనను అడ్డుకున్న గ్రామస్థులు ఐలాపూర్ నుండి సర్వాయి వరకు తారు రోడ్డు నిర్మించాలి రానున్న స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, బహిష్కరిస్తా

- మా డిమాండ్లు నెరవేస్తేనే జనగణ సమగ్ర కుటుంబ సర్వేకి సహకరిస్తాం,

**తెలంగాణ పత్రిక,నవంబర్ 12,**కన్నాయిగూడెం మండ లంలోని ఐలాపూర్ గ్రామంలో 3వ రోజు కులగణన సర్వేకి వచ్చిన ఎన్యూమరేటర్, ఎపిడి మరియు ఐలాపూర్ స్పెషల్ అధికారులను ఐలాపూర్ గ్రామస్థులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మల్లెల లక్ష్మయ్య మాట్లాడుతూ మా గ్రామం భారత రాజ్యాంగ గేజిట్ లో 5వ షెడ్యూల్డ్ ఉన్న ప్పటికీ ట్రైబల్ చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహారించటం బాధాకరమని, ప్రజలు ఎన్నుకోబడిన ప్రభుత్వ ప్రజా ప్రతి నిధులు ప్రజలకు మౌలిక సౌకర్యాలు కలిపించకుండా దొడ్డి దారి సర్వేలు నిర్వహించి ఓట్లేసిన ప్రజలను పక్కతోవా పట్టిస్తున్నారని, అంతేకాకుండా మా రోడ్డుని కూడా పక్కదారి పట్టించి కుర్చీలకె పరిమితం అవుతున్నారన్నారు. మా ఓట్లు కావాలి కానీ అభివృద్ధికి మమ్మల్ని దూరంగా ఎందుకు ఉంచుతున్నారన్నారు. మేము కొనే ప్రతి వస్తువు నుంచి సర్వీస్ టాక్సీ, జీఎస్టీ రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చేరుతలేవా అని ప్రశ్నించారు. మా గ్రామానికి రోడ్డు కావాలని ప్రతి అధికారికి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన, మాకు రోడ్డు నిర్మించలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మా గ్రామానికి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, భారతదేశ ప్రదాన మంత్రిలు రావాలి, మా గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చెసి రోడ్డు పనులను ప్రారంభించే వరకు ఈ తెలంగాణా రాష్ట్రము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వేను జరగనివ్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జెడ్పిటిసి ఎన్నికలను కూడా బహిస్కరిస్తామన్నారు. షెడ్యూలు తెగ ఐలాపూర్ గ్రామస్తులందరూ ముక్తకంఠంతో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోడె సుధాకర్, వెంకటయ్య, మల్లేష్ బాలయ్య, చంద్రయ్య వెంక టేష్, సూర్యం, సమ్మయ్య, కొమరం భీమ్ యూత్ లక్ష్మీ నారా యణ, శివకుమార్, సదానందం, సురేష్ అన్వేష్, లడ్డు, రాజేష్, రవి సావిత్రి, అరుణ, పద్మ, లక్ష్మి, రజిత లతోపాటు గ్రామస్తులందరు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 12:**మండల కేంద్రం ఇనుగుర్తికి చెందిన అనారోగ్య బాధితులు గంజి వసంత,పోతార బోయిన సతీష్ లకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు అందజేశారు. కార్యక్రమంలో గంజి రాజేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య,దేవులపల్లి వెంకన్న,కుంచాల రమేష్,కొంతం రాములు, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# భాజపా సంస్థాగత ఎన్నికల సమావేశం

**పాలకుర్తి,నవంబర్12 (తెలంగాణ పత్రిక):**పాలకుర్తి మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన మండల సంస్థగత ఎన్నికల కార్యశాలసమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనీకి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా మండల ఎన్నికల ఇంచార్జి, క్రియాశీలక సభ్యత్వ కన్వీనర్ దుబ్బరాజశేఖర్ గౌడ్ విచ్చేశారు. ముఖ్య అతిధి మాట్లాడుతూ సభ్యత్వ నమోదుతో పాటు క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియ గురించి వివరించారు. అలాగే ఈ నెల 15వ తారీకు జరుగు సంస్థాగత ఎలక్షన్ల విధి విధానాలను శక్తి కేంద్రం ఇంచార్జిలు, సభ్యత్వ నమోదు ప్రముఖులకు వివరించడం జరిగింది. మండలంలో సాధారణ సభ్యత్వ కార్యక్రమం విజయవంతంగా చేసినందుకు మండల కార్యకర్తలకు అభినందనాలు తెలిపారు. పూర్తి స్థాయి బూత్ కమిటీల ఏర్పాటుకు ఇన్చార్జిలను ఏర్పాటు చేశారు.. ప్రతి ఒక్క కార్యకర్త నిబద్దతతో పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరిమహేందర్ నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్,జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు



కమ్మగాని శ్రీకాంత్, భాగాల నవీన్ రెడ్డి,సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, తొర్రూర్ అర్బన్ అధ్యక్షులు పల్లె కుమార్,పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఐరనేని రామారావు, జిల్లా ఓబీసీ కార్యదర్శి సమ్మయ్య చారీ, మండల ప్రధాన కార్యదర్శిలు మారం రవి, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, మండల ఉపాధ్యక్షులు బోనగిరి శీను,ఈర్ల రాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు లకావత్ రవి, దళిత మోర్చా మండల అధ్యక్షులు కోడిశాల యాదగిరి, పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన

శాస్త్రీయ దృష్టిని పెంచుదాం,
సమాజ ప్రగతికి తోడ్పడుదాం,





**తెలంగాణ పత్రిక నవంబర్ :12** వెల్దుర్తిశాస్త్రీయ దృష్టిని పెంచుదాం సమాజ ప్రగతికి తోడ్పడుదామని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, వెల్దుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి సమావేశానికి వెల్దుర్తి ఎస్సై రాజు, ఉప్పులేటి నరేష్ హాజరైనారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామాల్లోని ప్రజలు యువతి యువకులు విద్యార్థులు సమాజంలోని మూఢనమ్మకాలను వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని చెప్పారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నంత చదువులు చదువుకొని సమాజంలో మంచి అలవాట్లు అలవర్చుకోవాలని ఆయన తెలిపారు.. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ. మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను అవగాహన ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సాదత్ మియా, పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, అధికారులపై దాడి అమానుషం.దాడి చేసిన వారినికఠినంగాశిక్షించాలి.అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.




**తెలంగాణ పత్రిక నవంబర్12 ( ములుగు జిల్లా ప్రతినిధి )**వికారాబాద్ జిల్లాలో సోమవారం జిల్లా కలెక్టర్, అధికారులపై కొంతమంది వ్యక్తులు దాడి చేయడం అమానుషమని, దాడి చేసిన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) సి. హెచ్. మహేందర్ జి అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు భూములను సేకరించడానికి రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసం కలెక్టర్, మరికొందరు అధికారులు వెళ్లిన క్రమంలో కొంతమంది వ్యక్తులు ముందుగానే వేసుకున్న ప్లాన్ ప్రకారం దాడి చేయడం హేయమైన చర్య అని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దాడిని ఖండిస్తూ జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది మంగళవారం నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన తెలుపుతూ విధులు నిర్వహించడం జరిగిందని, అధికారులపై అరాచకారంగా ఎక్కడ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులపై దాడి చేయడమే కాకుండా వాహనాలను ధ్వసం చేయడం బాధాకరమని, ఏకంగా కలెక్టర్ పైన దాడి చేయడం తాను ఎన్నడూ చూడలేదని మహేందర్ జి ఆవేదన వ్యక్తం చేశారు.

## గ్రామైక్య సంఘం లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించాలి

-డి ఆర్ డి ఓ జగదేవ్ ఆర్య

**నంగునూరు, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):**గ్రామ సంఘంలో జరిగే లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించాలని డిఆర్డిఓ జగదేవ్ ఆర్య సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని ముండ్రాయిలో గ్రామైక్య సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు వ్యాపారాలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెప్పారు. గ్రామాలలో వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు ద్వారా, వివో ద్వారా మహిళలకు తక్కువ వడ్డీలో రుణాలు అందజేస్తున్నామని అన్నారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. తద్వారా మహిళలు అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిందని తెలిపారు. రుణం తీసుకొన్న సభ్యురాలు మరణిస్తే రూ.రెండు లక్షల వరకు రుణ బీమా వర్తిస్తుందని,




ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10లక్షలఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. సంఘం పుస్తకాలను ఎప్పటికప్పుడు బుక్ కీపర్ ల(పుస్తక నిర్వాహకుల) లతో వ్రాయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మహిపాల్, సిసి బాలకిషన్, వివో ఏ గ్రామ సంఘ అధ్యక్ష కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలు సర్వే కు వచ్చిన సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించాలి

**సమగ్ర సర్వేలో భాగంగా ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందిగా నిర్వహించాలి**

**ప్రతి రోజు ఎన్ని ఇళ్ళు సర్వే పూర్తి చేశారు అనే వివరాలు సాయంత్రం లోపు స్ప్రెడ్ షీట్ లో నమోదు చేయాలి**

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**







**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలంగాణ పత్రిక** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాల్ పేట మండల పరిధిలోని తాడిపర్తి, చెన్నూర్ గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్, ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సర్వేలో భాగంగా ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందిగా చేపట్టాలన్నారు. సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఏ ఒక్క ఇంటిని వదలకుండా, ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఎన్ని ఇళ్ళు సర్వే పూర్తి చేశారు అనే వివరాలు ప్రతి రోజు సాయంత్రం లోపు స్ప్రెడ్ షీట్ లో నమోదు చేయాలని సూచించారు. సర్వే చేసేటప్పుడు వివరాల నమోదులో అనుమానాలు ఉంటే సాఫ్ట్వేర్ సాయం తీసుకోవాలని సూచించారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శనగోపాల్ పేట మండల పరిధిలోని చెన్నూరులో, వనపర్తి మండల పరిధిలోని చీమనగుంటపల్లిలో పీఏసీఎస్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలన్నారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. పీపీసీ ఇంచార్జిలు సన్న రకం ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. అనంతరం, చిట్యాల శివారులో ఉన్న గోదాం లను సందర్శించిన కలెక్టర్ ధాన్యం నిలువ చేయడానికి ఎంత మేర ఖాళీ స్థలం ఉందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి, గోపాల్ పేట తహసీల్దార్ తిలక్ రెడ్డి, గోపాల్ పేట ఎంపీడీవో, పీపీసీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి): -గూడూరు గ్రామ పంచాయతీ పరిధికి చెందిన ఎస్సీ కాలనీ వాసి, నాగుల మహేందర్ ఇటివలే అనారోగ్యంతో మృతి చెందగా, వారి గృహానికి చేరుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి, మీ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి, తాత్కాలిక సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేసిన, గూడూరు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్. వీరితో పాటుగా గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్నయాదవ్, , టౌన్ ప్రధాన కార్యదర్శి దోమ ఉపేందర్, గోనే శోభన్ బాబు, పత్యం వెంకన్న, మాజీ వార్డు సభ్యుడు హెచ్. శివ, గోపగాని యాదగిరి గౌడ్, మండల మల్లేష్ యాదవ్, పంజరబోయిన శ్రీనివాస్, ఓర్సు ధర్మేందర్, శివరాత్రి నాగరాజ్, మూడు మహేష్, చందులాల్, సూరయ్య, అనిల్, గుండమాల మల్ల స్వామి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి కొనుగోలు కేంద్ర్రాన్ని ప్రారంభించిన, మార్కెట్ చైర్మన్

**-వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి**

**-వైస్ చైర్మన్ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి**

**-పి,ఎ,సి,ఎస్ చైర్మన్ కోదాడ రామిరెడ్డి**

**-జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్**

**ఖప్రభుత్వంచే, క్వింటాలు వడ్లకు 500 బోనస్**





**పెబ్బేరు,నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో, మంగళవారం రోజు ఉమ్మడి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వరి రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి చేత, మార్కెట్ యార్డులో వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభ సందర్భంగా, సింగిల్ విండో వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం ఇస్తున్న క్వింటాలకు 500 బోనస్ ఇవ్వడాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికిసింగిల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, గౌడ్,డైరెక్టర్ మోతె రాములు,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, రైతు కమిటీ మండల అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు,మండలం సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి, శివసాయి,లక్ష్మన్,కె రాము మండల యువజన కాంగ్రెస్ నాయకులు , శివకుమార్ రాజేష్,, జగదీష్, రాములు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర వృత్తి వృత్తాంతనికి చెందిన వీడియో రిలీజ్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12. తెలంగాణ పత్రిక**వడ్డెర వృత్తికి సంబంధించిన విషయాలతో మండలానికి చెందిన ఇద్దరు యువకులు తీసిన వీడియోను మంగళవారం వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తారి మారన్న కామారెడ్డి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర ప్రజలకు సంబంధించిన వీడియోను మాచారెడ్డి మండలంలో లక్ష్మీ రావులపల్లి గ్రామానికి చెందిన కృష్ణ , హరి అను ఇద్దరూ అబ్బాయిలు ఈ వీడియో తీయడం అభినందనీయమన్నారు. ఇటువంటివారు సమాజంలో మాయా వృత్తులకు సంబంధించిన విషయాలకు సంబంధించిన వీడియోలను జనాల్లోకి తీసుకురావాలని, ఇందులో ప్రజలకు మేలుకొలుపు గురించి వివరంగా క్యాసెట్ల ద్వారా చూపించడం చాలా సంతోషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా వడ్డెర సంఘం నాయకులు , లంబాడ హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్, ఐకెపి రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ గౌస్ ఖాన్, గాయకుల సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మాలోత్ శివరాం నాయక్, అంకం కిషోర్, వడ్డె దశరథ్, ఇత్తడి రాజుతదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడికి నిరసన

**షాద్ నగర్ ఆర్డిఓ సరిత తో సహా సహ ఉద్యోగుల నల్ల బ్యాడ్జీల నిరసన**



**తెలంగాణ పత్రిక:-** షాద్ నగర్ నవంబర్ 13సోమవారం కొడంగల్ నియోజకవర్గం లోని లగచర్ల గ్రామంలో భూ సేకరణ నిమిత్తమై గ్రామస్తులతో చర్చించడానికి వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మరియు మిగతా అధికారులపై గ్రామస్తులు చేసిన దాడికి నిరసనగా ఈరోజు షాద్నగర్ లో రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్డీవో సరితతో పాటు కార్యాలయంలో పనిచేస్తున్న సహా ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రభుత్వ నిర్ణయాలకు కట్టుబడి తమ ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తామని అంతేకానీ తమకు ప్రజలపై ఎలాంటి భేదాభిప్రాయాలు ఉండవని, ప్రభుత్వ అధికారులపై ఇలాంటి దాడులు జరగడం చాలా శోచనీయమని, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుకుంటూ వ్యక్తం చేస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపుతున్నామని తెలిపారు.

## ఏబీవీపీ నాయకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి ...

**- బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ కు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు**



**నిర్మల్ జిల్లా భైంసా (లోకేశ్వరం) నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):** బాసర ట్రిపుల్ ఐటీ వద్ద సోమవారం ఏబీవీపీ నాయకులపై పోలీసులు, భద్రతా సిబ్బంది చేసిన దాడి నేపథ్యంలో మంగళవారం బిజెపి నాయకులు బైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం బాసర ట్రిపుల్ ఐటీ లో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా ఏబీవీపీ నాయకులు ట్రిపుల్ ఐటీ వద్ద న్యాయం కోసం శాంతియుతంగా ధర్నా చేస్తున్న సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారి రాకేష్ ఆదేశాల మేరకు ఏబీవీపీ నాయకులపై భద్రతా సిబ్బంది కర్రలు,ఇనుప రాడ్లతో దాడికి పాల్పడడం జరిగిందని ఈ దాడిలో ఏబీవీపీ నాయకుడు సాయి తలకు తీవ్రంగా గాయం కావటంతో వెంటనే బైంసాలోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించడం జరిగిందని పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు నిజామాబాద్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఏబీవీపీ నాయకులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సదరు పోలీసు అధికారి రాకేష్ మరియు భద్రతా సిబ్బందిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పాడిపల్లి గంగాధర్, ముధోల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ తదితరులున్నారు.

## మహబూబాబాద్ డీడీని సరేండర్ చేయాలని, పీవో కు తుడుందెబ్బ పిర్యాదు




**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సైదా మాలోతు, ఈ కార్యాలయంలో తన విధులను నిర్వర్తించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ.. కార్యాలయంలో అందుబాటులో ఉండకుండా, పిర్యాదు దారులకు నిరుపయోగంగా ఉంటున్నారని అదే విధంగా, కార్యాలయం పరిధి లో గల పాఠశాలలు, హాస్టల్ లను సందర్శించడం లేక పోవడంతో, వాటి పని తీరు లో ఎలాంటి మార్పులు రాక పోగా, విధ్యాభివృద్ధి కుంటుబడుతుందని, వయసు రీత్యా సైతం డీడీ సైదా మాలోత్ ఆరోగ్య పరిస్థితి బాగాలేనందునా, ఆయన విధులకు హాజరు కావడంలో శ్రద్ధ చూపించడం లేదని, అందుకే ఆయనను హెడ్ ఆఫీస్ కు బదిలీ చేసి, మహబూబాబాద్ కార్యాలయం కు చిత్త శుద్ధి తో పని చేసే అధికారిని నియమించి, గిరిజన సంక్షేమంను మరింత మెరుగు పర్చాలని తుడుందెబ్బ వినతిపత్రం సంపర్పించగా, పీవో సానుకూలంగా స్పందించి సమస్యను పరిశీలన చేసి, పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కో కన్వీనర్స్ ఆగబోయిన రవి, పడిగే నాగేశ్వర్రావు, సిద్దబోయిన సంజీవ్, పోడెం బాబు, ఈక విజయకుమార్ లు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ గణిత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఒలంపియాడ్ ప్రతిభా పరీక్ష




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12.తెలంగాణ పత్రిక**విద్యార్థులలో అంతరంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి పోటీ పరీక్షలు అంటే భయాన్ని పోగొట్టాలనే సదుద్దేశంతో ప్రతి ఏటా గత 20 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా ఒలంపియాడ్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు శ్రీ తుమ్మ అమరేష్ కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి లో గల బాలరత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభా పరీక్షలను మంగళవారం నిర్వహించారు. చుక్కా రామయ్య మార్గదర్శకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఒలంపియాడ్ పరీక్షలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నారు. కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో అర్థమెటిక్, రీజనింగ్లో ప్రత్యేక శిక్షణ ఇస్తూ, విద్యార్థులను జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు పాల్గొనేలా సంసిద్ధులుగా చేస్తున్న గణిత శాస్త్ర విషయ నిపుణులు శ్రీ విజయగిరి రామకృష్ణ, ఉపాధ్యాయులు ఈ పరీక్షలను పాఠశాల స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాయి రెడ్డి మాట్లాడుతూ ఓ.ఎం. ఆర్. షీట్ ద్వారా ఇటువంటి ఒలంపియాడ్ పరీక్షలు రాస్తే భవిష్యత్తులో ఎటువంటి పోటీ పరీక్ష లోనైనా సులభంగా విజయం సాధించవచ్చు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి ప్రవీణ్ కుమార్, రవి, నర్సిరెడ్డి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు



తెలంగాణ పత్రిక నవంబర్ 12 చేగుంటమండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, కొండి శ్రీనివాస్, ముజామిల్, మండల ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు ,మండల కిసాన్ సెల్ శ్రీనివాస్. పార్టీ సీనియర్ నాయకులు కాశబోయిన శ్రీనివాస్, బాల్ రెడ్డి , మహేష్, మండల సోషల్ మీడియా మోహన్,లింగం. మహేష్ అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపు సకాలంలో జరిగేలా చర్యలు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**ధాన్యం తరలింపు వాహనాలు ఎక్కడ 6 గంటల మించి ఉండవద్దుసన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు సర్టిపై చేయాలిధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్12**:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో తరలించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం, రైస్ మిల్లులకు లేదా ఇంటర్మీడియట్ గోదాములకు తరలింపు తదితర అంశాల పై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 1488 మంది రైతుల నుంచి 107 కోట్ల 86 లక్షల విలువ చేసే 46 వేల 490 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 336 మంది రైతులకు 995 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి 2 కోట్ల 30 ఒక లక్ష నిధులు చెల్లించామని తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంలో రాష్ట్రంలోనే సిరిసిల్ల జిల్లా 5వ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు లేదా ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టం పోయే అవకాశం ఉందని , ఈ నేపథ్యంలో ధాన్యం తరలింపు అలసత్వం వహించ వద్దని అన్నారు. ధాన్యం తరలింపు కోసం ఎక్కడ వాహనాల సమస్య ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర వాహనాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ధాన్యం తరలింపు కేటాయించిన వాహనాలు ఎక్కడ 6 గంటల కంటే ఎక్కువ ఆగడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు ధాన్యం దింపడంలో ఎక్కడైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే ఇంటర్మీడియట్ గోదాములకు ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం తరలింపు వాహనాలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని కలెక్టర్ సూచించారు. 300 క్వింటాళ్ల ధాన్యం కంటే అధికంగా కొనుగోలు చేసిన కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల లోగా ధాన్యం డబ్బులు లభించేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు సర్టిఫై చేయాలని కలెక్టర్ సూచించారు.గంభీర్ రావు పేట్, ఇల్లంతకుంట, ముస్తాబాద్ ఎల్లారెడ్డిపేట, తంగాళపల్లి మండలాల్లో రైస్ మిల్లులకు ఇంచార్జి కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ,డి.ఆర్.డి. ఓ. శేషాద్రి , డి.సి.ఎస్.ఓ. వసంత లక్ష్మి, డి.ఎం. సివిల్ సప్లై రజిత, డి.సి.ఓ. రామకృష్ణ , డి.ఎం.సి. మెప్మ రాజేశం , డి.సి.ఎం.ఎస్. సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి, హనుమాన్ బస్తి లో సమగ్ర ఇంటి సర్వే షురూ





**బెల్లంపల్లి, నవంబర్12 (తెలంగాణ పత్రిక).** బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తి 33 వార్డు కౌన్సిలర్ పోలు ఉమాదేవి, ఆధ్వర్యంలో సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సర్వే అట్టహాసంగా మొదలైంది. కౌన్సిలర్ పోలు ఉమాదేవి సర్వే అధికారి కలిసి వార్డులో ప్రతి ఇల్లు తిరుగుతూ సర్వే సకాలంలో పూర్తి చేయడానికి ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పి అరుణ సర్వే అధికారులు 33 వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రుల పర్యటనకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలి

**జాకరం వై టి సిలో రాష్ట్ర స్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు.**
**భారత ప్రభుత్వ విద్యాశాఖ, బొగ్గు మరియు గనుల శాఖ మంత్రుల పర్యటనను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలి.**
**వైటిసి కేంద్రాన్ని పరిశీలించిన.. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**తెలంగాణ పత్రిక నవంబర్12 (ములుగు జిల్లా ప్రతినిధి )**జాకరం ఎస్ ఎస్ సి టి యూ వై టి సి లో రాష్ట్ర స్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలకు, కేంద్ర మంత్రుల రాక, పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర రెడ్డి, ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ల తో కలసి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం (డిఎ-జెజియుఎ)లో భాగంగా తేది.15.11.2024న రాష్ట్ర స్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు, గిరిజన స్వాతంత్ర్య సమరయోధులుబిర్సా ముండా జయంతి ఉత్సవాలలో పాల్గొనడానికి ములుగు మండలం లోని జాకరం (ట్రాన్సిట్ క్యాంపస్)లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, భారత ప్రభుత్వ బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తో పాటు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారని పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.



అధికారులను ఆదేశించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర రెడ్డి తో కలసి ములుగు మండలం లోని జాకరం (ట్రాన్సిట్ క్యాంపస్)ను సందర్శించి అధికారులకు దిశ నిర్దేశించారు.ఈ కార్యక్రమము లో ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవ్రజ్, ఏ టి డి ఓ దేశిరం, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, పోలీసు అధికాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న శంకరంపేట నూతన విద్యుత్ ఏఈగా దినాకర్

**నవంబర్ 12 తెలంగాణ దినపత్రిక చిన్నశంకరంపేట:**మండల నూతన విద్యుత్ శాఖ ఏఈగా దినకర్ బదిలీపై వచ్చారు. మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏఈ సతీష్ బాబు గద్వాల్ కు బదిలీపై వెళ్లారు. కొంపల్లి లో ఏఈగా పనిచేసిన దినకర్ బదిలీపై వచ్చి చిన్న శంకరంపేట విద్యుత్ శాఖ ఏఈగా పదవి



బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మండలంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పని చేస్తానని తెలిపారు. మండల ప్రజలు రైతులు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా ఫిర్యాదు చేయవచ్చని సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. మండల ప్రజా ప్రతినిధులు ప్రజలు తమకి సహకరించాలని కోరారు.

# మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**- బరిగేలపల్లేలో వికలాంగుడి పంట ధ్వంసం..**
**-అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదని ఆవేదన..**





**చిగురుమామిడి,నవంబర్ 12(తెలంగాణ పత్రిక):** వికలాంగుడు వేసుకున్న మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లే గ్రామ పరిధిలోని బరిగెలపల్లేలో మంగళవారం చోటుచేసుకుంది.బాధితుడు రైతు,వికలాంగుడు బరిగెల సంపత్,వారి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇందుర్తి రెవెన్యూ పరిధిలో గల 184/డి లో ఉన్న దాదాపు ఎకరం భూమిలో ఉన్న మొక్కజొన్న పంటను రాజిరెడ్డితో పాటు మరికొంతమంది ట్రాక్టర్ తో వచ్చి అర్ధరాత్రి తన పంటను రోటివేటర్ వేసి ధ్వంసం చేశారని సంపత్ కంటతడి పెట్టారు.తాను వికలాంగుడిని అయినందునే తన భూమిలోకి వచ్చి తనను తన కుటుంబ సభ్యులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అట్టి భూమిపై తనకు అన్ని ఆధారాలు ఉన్నాయని,రాజిరెడ్డి అనే రైతు కొనుగోలు చేసిన భూమిలోకి వెళ్లకుండా తన భూమిలోకి వచ్చి తన నాన్న ఇబ్బందులకు గురి చేస్తున్నారని సంపత్ వివరించారు.అప్పులు చేసి మొక్కజొన్న పంట వేశానని చేతికొచ్చిన తన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసి,వడ్లను సైతం ఎత్తుకెళ్లారని దింతో తనకు తీరని నష్టం చేశారని సంపత్ కుటుంబం గొల్లుమన్నారు.తన పంటను ధ్వంసం చేసిన వ్యక్తులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని సంపత్ కుటుంబ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ ను,జిల్లా కలెక్టర్ ను,పోలీసులను కోరుతున్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షునిగా ఎల్పీ కిరణ్

**మంగపేట,నవంబర్12 (తెలంగాణ పత్రిక)**ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మా ధిగా,జిల్లా ఆధ్యక్షులు పుల్లూరి కరుణాకర్,ఏంపెల్లి మల్లేష్, గుగ్గిళ్ల సురేష్,వల్లే పోగు రామ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా మంగపేట మండలం లో మంగళవారం రోజునా ఎమ్మార్పీఎస్ మండల కమిటీని వేయడం జరిగింది. మండల అధ్యక్షులుగా ఎల్పీ కిరణ్, అధికార ప్రతినిధి ఎల్ పిఆది, ప్రధాన కార్యదర్శి పూస ఉపేందర్, ఉపాధ్యక్షులు గద్దల ప్రసాద్, ఏల్పి రాజునియమించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా ఎం ఎస్ పి జాతీయ నాయకులు ఇరుగు పైడి మాది గా ఎం ఎస్ పి రాష్ట్రం నాయకులు ఎం ఎస్ పి ములుగు జిల్లా ఆధ్యక్షు లు మడిపల్లి శ్యాంబాబు పాల్గొన్నారు.కిరణ్ మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ న్యాయకత్వంను బలోపేతం చేస్తూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను



సాధించుకునే విధంగా గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కమిటీలు వేసి ధర్మ శాసనం తీర్పు ప్రకారం విద్య ఉద్యోగ రంగాల్లో వర్గీకరణ అమలు చేసి ఎస్సి 59 ఉప కులాలకు మాదిగలకు న్యాయం చేసే విధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తానని తెలియజేశారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి:

**కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్**

**నూతనకల్,నవంబర్12 (తెలంగాణ దినపత్రిక)** కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు మంగళవారం మధ్యాహ్నం నూతనకల్ మండలంలోని ఏఎంసీ గూడెంలో గల గన్ని బ్యాగుల నిల్వలను పరిశీలించారు మద్దిరాల తుంగతుర్తి ఆత్మకూరు అరవపల్లి మండలాల్లోని కొనుగోలు కేంద్రాలకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు 1.25 లక్షల గన్ని బ్యాగులు, సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. నూతనకల్ మండలంలో ఐకెపి ద్వారా 12 కొనుగోలు కేంద్రాలు పిఎసిఎస్ ద్వారా రెండు కొనుగోలు కేంద్రాలు ద్వారా రెండు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు జరుగుతున్నావని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే 24 గంటలలో ట్యాబ్ లో ఎంట్రీ



చేయాలని, రైతుల ఖాతాలో 48 గంటల్లో డబ్బులు జమ కావాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న దాన్యం వివరాలను మిల్లుల వివరాలను ఆర్డిఓ వేణు మాధవరావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో సునీత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**-డిఆర్డిఓ జయదేవ్ ఆర్య**

**నంగునూరు, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):**కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓ జయదేవ్ ఆర్య అదేశించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని పాలమాకుల, ముండ్రాయి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస అవసరాలైన త్రాగునీరు, విద్యుత్, నీడ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇప్పటివరకు మండలంలోని ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ఏడు కొనుగోలు కేంద్రాలలో 312 మంది రైతుల నుండి 13,934 క్వింటళ్ళ ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతులు దళారీల బారిన పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ధాన్యం విక్రయించి మద్దతు




ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,320 లు, కామన్ గ్రేట్ ధాన్యానికి రూ.2,300లు చెల్లిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మహిపాల్, సిసి బాల కిషన్, విఓఎ వెంకటేశం, కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

# రగుడు కలెక్టర్ ఆఫీస్ చౌరస్తా ప్రమాదము

**సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 12**:రాజన్న సిరిసిల్ల జిల్లా రగుడు కలెక్టర్ ఆఫీస్ చౌరస్తా వద్ద బైక్ అదుపుతప్పి బ్రిడ్జ్ కింద బైక్ తో సహా ఇద్దరు యువకులు పడిపోవడం జరిగింది క్షతగాత్రులను అంబులెన్స్లో హాస్పిటల్కు తరలించరు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



# బెల్లంపల్లిలో ఘనంగా లక్ష దీపోత్సవం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెల్లంపల్లి, ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి, నవంబర్ 12** సూర్య రేఖ బెల్లంపల్లి కార్తిక మాసాన్ని పురస్కరించుకుని లోకకల్యాణార్థం బెల్లంపల్లి ఏఎంసీ క్రీడా మైదానంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో సోమవారం రా త్రి లక్ష దీపోత్సవ సహిత లక్ష పుష్పార్చన కన్నుల పండువగా నిర్వహించారు. వినోద్ ఆయన సతీ మణి రమ పూజల్లో పాల్గొన్నారు. ప్రముఖ ప్రవచన కర్త డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రీ ప్రవచ నాలు చేశారు. చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఎమ్మెల్యే వినోద్ కూతురు వర్ష, పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వినోద్, సతీమణి రమమున్సిపల్ చైర్పర్సన్ శ్వేత, మాజీ చైర్పర్సన్ స్వరూప, రమేష్ దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి..

**మద్దతు ధర రాక రైతులు తమ పంటను దళారులకు అమ్ముకుంటున్న గడ్డుకాలం.. ప్రజలు ఏం కోల్పోయారో చెప్పేందుకు నేను రెడీ.. ఏం పొందారో చెప్పేందుకు సిద్ధమా.. రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు చాలెంజ్..**

**వేములవాడ నవంబర్ 12తెలంగాణ దినపత్రిక** వేములవాడలో మాజీమంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్..దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి..ప్రజలు ఎంతో భక్తితో వేములవాడ రాజరాజేశ్వరస్వామిని కొలుస్తారని.. రాజన్న మీద ఒట్టు పెట్టి రేవంత్ మాట తప్పాడని బిఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. వేములవాడ రాజన్న దర్శనం అనంతరం మంగళవారం వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీ నరసింహారావు నివాసంలో మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. పాలకుడే పాపం చేస్తే ఆ రాష్ట్రానికి అరిష్టం పడుతుంది.. ప్రజలకు శాపంగా మారుతుందని తెలిపారు. అందుకే రేవంత్ చేసిన పాపం ప్రజలకు శాపం కావద్దని వేములవాడ రాజన్నకు మొక్కుకున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం చేయాలని వేడుకున్నానని చెప్పారు. పంద్రాగస్టులోపు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారని సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పంటలకు మద్దతు ధర రాక, అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. మద్దతు ధర రాకపోవడంతో రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా గంగుల కమలాకర్ ఉన్నప్పుడు, బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి గింజ దాకా కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణలో రైతులకు పండించిన వడ్లకు బోనస్ ఇచ్చామని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టిండని.. యాసంగి పంటకు అయినా రైతుబంధు ఇచ్చేలా చూడాలని దేవుణ్ని కోరుకున్నానని అన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మాట తప్పిన రేవంత్ రెడ్డి భయం లేదు.. భక్తి లేదన్న అనుమానం కలుగుతుందని వ్యాఖ్యానించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అని ఎన్నికల ముందు చెప్పి.. అధికారంలోకి వచ్చాక మాట తప్పారని హరీశ్‌రావు అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణం ఉన్న వాళ్లు పై డబ్బు ఎందుకు కట్టాలి.. ఆ డబ్బు చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తానన్న నిబంధన ఏంటని ప్రశ్నించారు. నువ్వు చేసిన తప్పునకు రైతులకు ఎందుకు శిక్ష వేస్తున్నావని నిలదీశారు. పాక్షికంగానే రుణమాఫీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 31 రకాల కారణాలు చెప్పి సగానికి పైగా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. తక్షణమే రుణమాఫీ చేసి, దేవుడి దగ్గర చెంపలు వేసుకోవాలని సూచించారు. కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు.. ప్రత్యేక రాష్ట్రం లేదు.. నువ్వు సీఎం అయ్యేవాడికి కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ అన్న మాటల్లో తప్పేముందని నిలదీశారు. మీ పాలనలో ప్రజలకు ఏం మేలు జరిగిందని ప్రశ్నించారు. ఈ 11 నెలల పాలనలో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో చ్పెడానికి రెడీ.. ఏం పొందారో చెప్పడానికి నువ్వు సిద్ధమా అని సవాలు విసిరారు. అప్పులు, రైతుల సమస్యలు, ఆస్పత్రులు, తాగు నీరు, సాగు నీరు, కరెంటు, విద్య, వైద్యం.. ఇలా అన్ని అంశాల్లో చర్చ చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 36 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారని హరీశ్‌రావు తెలిపారు. కొవిడ్ సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. కానీ మీ పాలనలో ఇప్పటికీ రైతుబంధు పడటం లేదని అన్నారు. పోలీసులే తమ పోలీసులు కొట్టేలా చేశావని పేర్కొన్నారు. నేతన్నలు ఆత్మహత్యల పాలు చేస్తున్నావని.. అశోక్ నగర్ లో నిరుద్యోగ యువతను వీపులు పగిలేలా కొట్టారని.. దళిత బంధు కోల్పోయారని.. రైతుబంధు కోల్పోయారని.. గొర్రెలు కోల్పోయారని.. చేప పిల్లలు కోల్పోయారని.. ఉద్యోగాలు కోల్పోయారని.. ప్రభుత్వ ఉద్యోగులు డీఏ కోల్పోయారని.. శాంతిభద్రతలు కోల్పోయారని.. జర్నలిస్టులు ప్రశ్నించే హక్కు కోల్పోయారని.. తెలంగాణ ప్రజలు ప్రశాంతతను కోల్పోయారని



అన్నారు. మొత్తంగా తెలంగాణ నెంబర్ 1స్థానం కోల్పోయిందని తెలిపారు. కేసీఆర్ పాలనలో తెలంగాన నంబర్ వన్ ఉంటే.. రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్డు మీదకు వచ్చారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా పగ, ప్రతీకారం మాని సీనియర్లను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. తెలంగాణ కోసం పోరాడింది బీఆర్ఎస్ పార్టీ అని.. కేసీఆర్ వందేళ్ల అభివృద్ధి చేస్తే.. రేవంత్ ఏడాది కాకముందే రాష్ట్రాన్ని వందేళ్ల వెనక్కి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం మీద, పరిపాలన మీద దృష్టి పెట్టాలని సూచించారు.

# 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకోవాలి

**- ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్**

**నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 12, తెలంగాణ పత్రిక:** 01-01-2025 నాటికి 18 సం?ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ ఈ.ఆర్.ఓ.లు శ్రీనివాస్‌రావు, హరికృష్ణ డి.చంద్రకళ లతో కలిసి ఎన్నికల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణకు ఇది మంచి సమయమని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక దృష్టి వహించాలని, స్పష్టమైన జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల సహకారం అవసరమని అన్నారు. జాబితాలో రెండు / మూడు ఎపిక్ కార్డులు కలిగిన, చిరునామా మారిన, మరణించిన వారి వివరాలు మార్పులు, సవరణలు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే కుటుంబానికి సంబంధించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని, వారాంతపు సమావేశాలు నిర్వహించి 2, 8 వారాలలో ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులపై విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాలని, నూతన ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, 18 సం?లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకునేందుకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటుందని, ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందులో భాగంగా డిగ్రీ కళాశాలల్లో క్యాంపస్ అంబాసిడర్లను నియమించి వారి ద్వారా ప్రచారం ముమ్మరం చేయాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీన విద్యాసంస్థల విద్యార్థులు, యువతతో 2కె రన్ నిర్వహించడం జరుగుతుందని, స్వయం సహాయ సంఘాల సభ్యులతో సమావేశాలు నిర్వహించి, ఓటు ఆవశ్యకత, ఓటరు నమోదు, జాబితాలో మార్పులు ఇతర అంశాలపై ప్రజలకు వివరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టమ్ ద్వారా 397 దరఖాస్తులు రాగా అన్నింటిని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ముసాయిదా జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలను ఈ నెల 28వ తేదీ వరకు తీసుకోవడం జరుగుతుందని, డిసెంబర్ 24వ తేదీ లోపు పరిష్కరించడం జరుగుతుందని, జనవరి 1, 2025న తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది 6వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ముసాయిదా జాబితా ప్రకారం 38 లక్షల 23 వేల 278 మంది పురుషులు, 3 లక్షల 29 వేల 924 మంది మహిళలు, 45 మంది ఇతరులు, 39 మంది ఎన్. ఆర్.ఐ., 684 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు 747 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్.-2025 కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# పూర్తి కేసు విచారణ జరిగే వరకు ఎలాంటి వ్యాఖ్యలు చేయకండి

**-కలెక్టర్‌స్వాతి ప్రియ కుటుంబానికి పరిపాలన యంత్రాంగం తోడుగా ఉంది**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-12-తెలంగాణ పత్రిక:-** ఈనెల 11వ తేదీ సోమవారం బాసర త్రిబుల్ ఐటీ లో పియుసి సెకండియర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దురదృష్టకరం. అందుకు సంబంధించిన అంశంలో స్వాతి ప్రియ రాసిన సూసైడ్ నోట్ సైతం లభించినట్లు సమాచారం ఈ విషయంపై పోలీసులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందని ఇలాంటి తరుణంలో విద్యార్థిని కుటుంబానికి పరిపాలన యంత్రాంగం తరపు నుండి సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎఫ్ఫైర్ నమోదు అయినందున పోలీసులు పూర్తి విచారణ జరిపి అందుకు గల కారణాలు నిజనిర్ధారణ జరిగే వరకు రాజకీయపరంగాను వ్యక్తిగత పర్యంగాను ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని తెలిపారు. ఇప్పటికే స్వాతి ప్రియ కుటుంబానికి పరిపాలన యంత్రాంగం వారికి తోడుగా ఉంది అని తెలిపారు. పూర్తి వివరాలు వచ్చేవరకు పూర్తి విచారణ చేపట్టి అసలేం జరిగింది అనే అంశం తేలే వరకు ఎవరు ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని కలెక్టర్ మంగళవారం సాయంత్రం ఓ ప్రకటన విడుదల చేశారు.





GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE, NIRMAL

Dated 12.11.2024

PRESS NOTE

On 11.11.2024, it was informed that at IIIT Basar, one student studying in PUC IInd Year has committed suicide due to personal issues. It is informed that a suicide note was also retrieved.

However, to further inquire into the matter and in order to understand the cause, an FIR has been booked by the Local police. The investigation is under process.

It is appealed to abstain from passing any unwanted political, personal remarks till the final investigation is completed.

The administration is already in touch with her family and any help will be extended to them. In this time of grief, it is appealed to all to avoid unnecessary statements and let the department complete its investigation.

Sd
Collector & District Magistrate
Nirmal.

To
The District Public Relation Officer
Nirmal.

# క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కష్టపడి పని చేయాలి





**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 12 తెలంగాణ పత్రిక**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా దెగ్లూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిలోలి తాలూకా లోని కొండల్ వాడి గ్రామములో నాందేడ్ పార్లమెంట్ అభ్యర్థి రవీంద్ర చౌహాన్ కలిసి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి వారిని చేతన పరిచి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. పార్లమెంట్ అభ్యర్థి రవీంద్ర చౌహాన్ దెగ్లూర్ కాంగ్రెస్ అభ్యర్థి నివర్తి రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.


# ధాన్యం బస్తాలు అన్లోడ్ చేయకుండా ఇబ్బంది పెడుతున్న రైస్ మిల్లులు

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,12)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఐకేపీ సెంటర్ల లో వడ్లు కొనుగోలు ప్రారంభమైనప్పటికి బోయినిపల్లి సెంటర్ కు జగ్గారావుపల్లి సమీపంలోని సువాస్ రైస్ మిల్లు కి అలార్ట్మెంట్ ఇవ్వడం జరిగింది కాని రైస్ మిల్లు కు పంపిన వడ్లు మాత్రం మూడు నాలుగు రోజులు ఐనా వడ్ల లోడుతో ఉన్న లారీలు అన్లోడ్ చేసుకోవడం లేదు ఏమైనా అంటే మ్యాచర్ రాలేదని మరియు కటింగ్ పెడుతూ లారీలను అన్లోడ్ చేసుకోక ఇబ్బందులకు గురిచేస్తున్నారు రైతులను ఇబ్బంది పెట్టవద్దు అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్, చెప్పినా కూడా రైస్ మిల్లు యాజమాన్యం పట్టించుకోవడం లేదు అక్కడ లారీలలో వడ్ల బస్తాలు దించుకోకపోవడంతో ఇక్కడ మార్కెట్ లో వడ్లు అరబెట్టడానికి రైతుల నానాఅవస్థలు పడుతున్నారు మార్కెట్ లో బస్తాలలో నింపిన ధాన్యం ఉండటం వల్ల వర్షం వస్తే బస్తాలు మొత్తం తడిస్తే మళ్ళీ బస్తాలు విప్పి అరబెట్టే పరిస్థితి వస్తుందని రైతులు ఆందోళన య్యక్తం చేస్తున్నారు కాబట్టి సువాస్ రైస్ మిల్లు వాళ్ళతో మాట్లాడి తొందరగా లారీలు అన్లోడ్ చేయించాలని అలాగే ఇంకా వేరే మిల్లులకు వడ్లు దించుకోవడానికి అనుమతి ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు


**జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్12:**వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పలు వైద్య పోస్ట్ లు కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. ప్రాంతీయ ఆసుపత్రిలోని సర్జన్, ఫిజీషియన్, పిడియాట్రీషియన్, గైనకాలజిస్ట్, మెడికల్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, ఫిజీషియన్, గైనకాలజిస్ట్ పోస్టులకు అభ్యర్థులు గైర్హాజరు కాగా, మిగిలిన పోస్టులకు అర్హులైన వారిని ఎంపిక చేసినట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.వసంత రావు తెలిపారు. ఈ



ఇంటర్వ్యూలలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఎంహెచ్ఓ డా.వసంత రావు, డీసీహెచ్ఎస్ డా. పెంచలయ్య, డీఎస్సీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

# కోటగిరి పోతంగల్ నూతన ఏవోల బాధ్యతల స్వీకరణ





**తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 12:** పోతంగల్ మండల నూతన మండల వ్యవసాయ అధికారినిగా నిషిత మంగళవారం బాధ్యత చేపట్టారు. కోటగిరి మండల వ్యవసాయ అధికారిగా టి. రాజు పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఉమ్మడి కోటగిరి మండలాల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ రావు రెంజల్ మండలం వెళ్లడం జరిగిందన్నారు.

# బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ నవంబర్ 12తెలంగాణ దినపత్రిక** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికిష్టమైన రోజు మంగళవారం నేపథ్యంలో బోనాల నైవేద్యాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో సందడిగా మారాయి. ధర్మ దర్శనంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు పర్య వేక్షిస్తున్నారు.



# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడికు సన్మానం

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 12 తెలంగాణ పత్రిక**బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ నూతన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారంకాంగ్రెస్ పార్టీ నాయకుడు యండి దావూద్ ఆయనను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# సిద్దిపేటలో చిరుతల కలకలం

**- రెండు చిరుత పిల్లలతో పాటు తల్లి కూడా ఉందని అంటున్న స్థానికులు**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని బూరుగుపల్లి గ్రామ రైతులకు మంగళవారం వ్యవసాయ పొలాల వద్ద చిరుత పిల్లలు కనిపించడంతో సదరు రైతులు పరుగులు తీశారు. కొందరు రెండు చిరుత పిల్లలతో పాటు తల్లి కూడా ఉందని.. చూసామని చెబుతున్నారు.
.వెంటనే స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించటం ద్వారా అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు ఒక సమీప రైతులతో మాట్లాడి బోన్లు ఏర్పాటు చేశారు.
వాటి అడుగుల గుర్తులను పట్టి అది ఏ జంతువు అని చెప్పడానికి అవకాశం ఉందని, ఎక్కడెక్కడ సంచరిస్తుందో తెలుసుకునేందుకు చదివిన చేపట్టామన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మంగళవారం రాత్రి ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో శ్రీకర్ రెడ్డి



**కోడిమ్యాల ప్రతినిధి నవంబర్ 12.(తెలం గాణ పత్రిక)**కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన సింగిరెడ్డి శ్రీకర్ రెడ్డి స్వాతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉంటన్నామన్నారు. ఈ సందర్భంగా శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం బతకాలంటే కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ నిజామాబాద్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో నన్ను గెలిపించి శాసన మండలికి పంపాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని డబ్బులు పెట్టి కొనాలని కొంతమంది నాయకులు ప్రయత్నిస్తున్నారని వారి ఆగడాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల పట్ల అంకిత భావంతో పనిచేస్తారని చెప్పుకొచ్చారు. చట్ట సభలో బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించేవిదంగా తమవంతు శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు .వారివెంట పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలతో పోలీసులు ఫ్రెండ్లీగా మెలగాలి

**- గజ్వేల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి**

**- వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలన**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 12, (తెలంగాణ పత్రిక):పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి సిబ్బందికి సూచించారు. ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో సంబంధిత సీఐలు మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూసుకోవాలన్నారు.



కేడీలు, బీసీలు, సస్పెక్ట్ లు, రౌడీలపై మరింత నిఘా ఉంచాలన్నారు. అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు. ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్లు, సైదా, ముత్యంరాజు, ఎస్ఐలు యాదవ రెడ్డి, శంకర్, గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్‌ను సస్పెండ్ చేయాలి

**-బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్- టి.రాజ్ కుమార్.**

సుల్తానాబాద్, నవంబర్–12 (తెలంగాణ పత్రిక): భూమి కొనుగోలు పేరిట గర్రెపల్లి సింగిల్ విండో సొమ్మును కాజేసిన చైర్మన్ జూపల్లి సందీప్ రావును పదవి నుంచి తొలగించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగళ్లపల్లి రాజ్ కుమార్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రూ.39 లక్షలకు భూమి కొని, రూ.44 లక్షలకు కొనుగోలు చేసినట్లు పత్రాలు సృష్టించి, రూ.5 లక్షలు అక్రమంగా కొల్లగొట్టాడని ఆరోపించారు. అంతేకాకుండా భూమి విక్రయించిన అమాయకుడైన బీసీ వర్గానికి చెందిన సందెవేని శ్రీనివాస్ వద్ద రూ.2 లక్షలు బెదిరించి తీసుకున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో బీసీలపై అగ్రవర్ణాలు చేస్తున్న దాడులకు ఇది ఒక నిదర్శనమని అన్నారు. వెంటనే కలెక్టర్ విచారణ చేపట్టి విండో చైర్మన్ నుంచి రూ.5 లక్షల సంఘం సొమ్మును రికవరీ చేయడమే కాకుండా, బెదిరించి తీసుకున్న రూ.2 లక్షలను భూమి విక్రయించిన బాధితుడికి



ఇప్పించాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లాకు చెందిన ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# బి ఆర్ ఎస్ నాయకుడు తిరుమల రావు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక )దివంగత బి ఆర్ ఎస్ యువ నాయకుడు తిరుమల్ రావు పుట్టినరోజు సందర్భంగా వి ఎస్ టి కాలనీలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో పాల్గొని తిరుమలరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు వివిధ పార్టీల నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొనడం జరిగింది.



# సూపర్వైజర్లకు సర్వేపై అవగాహన కల్పించి సర్వేను వేగవంతం చేయాలి..

**- తహసిల్దార్, ఎంపీడీవోలను ఆదేశాలు**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక నల్లగొండ నవంబర్ 12:సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు చూయించేందుకు ప్రజలు ఆధార్ ,రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం వంటివి సిద్ధంగా ఉంచుకునేలా గ్రామాలలో టామ్, టామ్ వేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మంగళవారం ఆమె నల్గొండ జిల్లా ,నిడమనూరు మండలం లోని పలు గ్రామాలలో సర్వే ను తనిఖీ చేశారు.ముందుగా నిడమనూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వీధిలో సర్వే నిర్వహిస్తున్న ఇండ్లకు వెళ్లి ఎన్యూమరేటర్ చంద్రకళతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు సర్వే చేశారని ? ఇంకా ఎన్నీ ఉన్నాయని ? ఆ బ్లాక్లో మొత్తం ఎన్ని ఇండ్లు ఉన్నాయని ? వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎవరైనా ప్రజలు ఇండ్లలో లేనట్లయితే వారు ఎక్కడ నివాసం ఉంటే అక్కడ రాష్ట్రంలో ఎక్కడైనా నమోదు చేయించుకోవచ్చని, అయితే సర్వే నుండి ఏ ఒక్కరు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.మండలంలో సర్వే నెమ్మదిగా నడుస్తున్నదని, అందువల్ల వేగవంతం చేయాలని తహసిల్దార్ కృష్ణ చారి, ఎంపిడిఓ వెంకటేశం, స్పెషలాఫీసర్ కృష్ణవేణి లను ఆదేశించారు. సూపర్వైజర్లు వారి పరిధిలోని గ్రామాల వారిగా, అలాగే ఇండ్లవారిగా జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.అనంతరం వల్లభాపురం గ్రామంలో సర్వే తనిఖి సందర్భంగా ఇప్పటివరకు అక్కడ తక్కువ ఇండ్లు సర్వే చేయడంపై పంచాయతీ కార్యదర్శి మోహన్ ను సర్వేను వేగవంతం చేయాలని, అలాగే ఆధార్,రేషన్ కార్డ్, ధరణి పాస్ బుక్



వంటివి ప్రజలు సిద్ధంగా ఉంచుకునేలా గ్రామంలో టామ్,టామ్ వేయించాలని,ఈ విషయాలు ముందే ప్రజలకు తెలియజేస్తే ఎన్యుమరేటర్ వెళ్లే సమయానికి వీటన్నిటినీ సిద్ధంగా ఉంచుకుంటారని ఆదేశించారు.ప్రతి ఎన్యుమరేటర్ ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు.ఆ తర్వాత ఇదే మండలం తుమ్మడం గ్రామంలో సర్వే ను తనిఖీ చేయగా, సూపర్వైజర్ శ్రీనివాస్ పని తీరు సరిగా లేకపోవడం, సర్వే పూర్తి నెమ్మదిగా నడుస్తుండడం, మూడు రోజుల్లో 30 ఇండ్లు చేయలేకపోవడం, వంటి కారణాలతో వెంటనే సూపర్వైజర్ ను మార్చాలని, అతని రెమ్యునరేషన్ ఆపివేయాలని స్పెషలాఫీసర్, తహసిల్దార్ ను ఆదేశించారు.అనంతరం రాజన్న గూడెం గ్రామంలో సర్వేను పరిశీలించారు. అక్కడి ఎన్యుమరేటర్ గంగరాజు కుటుంబ యజమానుల నుండి సమాచార సేకరణలో ఇబ్బంది పడుతున్నారని గమనించి మరోసారి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు సర్వేపై పూర్తి అవగాహన కల్పించాలని తహసిల్దార్, ఎంపీడీవోలను ఆదేశించారు.

# సమగ్ర ఇంటింటి సర్వే లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)సైనిక్ పూరి లోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో సామాజిక ,ఆర్థిక , ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అనంతరం ఎన్యుమరెటర్ లకి ఇంటింటి కుటుంబ వివరాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డీసీ జగన్ జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# యువ ఓటర్లకు ఎన్ఎస్ఎస్ అవగాహన...

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 12:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రం జీజేసి లో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యువ ఓటర్లకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్–అనిల్ కుమార్ లు మాట్లాడుతూ.. ఓటు తోనే సరైన పాలకులను ఎంచుకోవచ్చని, ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినట్లయితే సివిజిల్ యాప్ లో, 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు సైతం ఫిర్యాదు చేయవచ్చన్నారు.18సం.లు నిండిన వారంతా కొత్త ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని, ఆఫ్ ఆఫ్ లైన్,ఆన్లైన్ లో ఎలా నమోదు చేసుకోవాలో సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కవిరాజ్, నాగేశ్వరరావు, బాబు, వెంకటేశ్వర్లు, సతీష్, సుధాకర్ అధ్యాపకేతర



బృందం ప్రదీప్, కక్కెర్ల లక్ష్మణ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

**- మాలమహానాడు జిల్లా కార్యదర్శి కూనమళ్ళ కమలాకర్**

నర్సంపేట నవంబర్ 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట డివిజన్ కేంద్రంలోని మాలమహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశం నర్సంపేట మండల అధ్యక్షులు అశోద నర్సింగం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశానికి మాలమహానాడు జిల్లా కార్యదర్శి కూనమళ్ళ కమలాకర్ ముఖ్య అతిధిగ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దళిత బంద్ 10 లక్షలు కాదు 12 లక్షలు ఇస్తాము అని చెప్పిన ఈ ప్రభుత్వం దళిత బంధు అడుగుతున్న దళితులను దళిత బందుకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే హుజురాబాద్ కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడం దౌర్జన్యంగా అతనిపై దాడి చేయడం ఎంతవరకు మంచిది కాదని చెప్పడం జరిగింది.దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్న ఈ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెప్తామని దళితుల ఓట్లతో గెలిచిన ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రెండవ విడత దళిత బంద్ పది లక్షల రూపాయల ఇచ్చి దళితుల పట్ల వారి యొక్క చిత్తశుద్ధిని



నిరూపించుకోవాలని కోరడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మాల మహానాడు ఉపాధ్యక్షుడు పోతరాజు నరసయ్య చెన్నారావుపేట మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య కోతి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ అమర వీరులకు సర్దార్ సర్వాయి పాపన్న సేన సంతాప సభ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)ఆంధ్రప్రదేశ్ లో సర్దార్ పాపన్న ఫ్లెక్స్ కడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన నలుగురు గౌడ బిడ్డలు తాటిపర్రు గ్రామానికి చెందిన బొల్లా వీర్రాజు, మారిశెట్టి మణికంఠ,పామర్తి నాగేంద్ర, కాసగాని కృష్ణ మృతికి తెలంగాణ రాష్ట్రం గౌడ సంఘాల జేఏసీ సంతాప సభ ఉప్పల్ రింగ్ రోడ్ సర్దార్ సర్వాయి పాపన్న భవనలో సర్దార్ పాపన్న సీనిమా నిర్మాత,హీరో పంజాల జైహింద్ గౌడ్, పంజాల శ్రవన్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ( 12.11.2024 ) ఉదయం 11:30 గంటలకు నిర్వహించి ఘణ నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గౌడ సంఘాల ప్రముఖులు హాజరయ్యారు వీరిలో ముఖ్యంగా గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్, ఉపాధ్యక్షులు ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్, సంయుక్త కార్యదర్శి యల్మకంటి మీరయ్య గౌడ్, రంగరాజు గౌడ్, అంబాల నారాయణ గౌడ్ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎలికట్టె విజయకుమార్ గౌడ్ గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు, మొగిలయ్య గౌడ్, ఏడుకొండలు గౌడ్ జై గౌడ సేన అధ్యక్షుడు దేశం మహేష్ గౌడ్, పన్యాల మమత గౌడ్ నవ సంఘర్షణ సమితి మహిళా అధ్యక్షురాలు , చెందూరు లింగమ్ గౌడ్, ఉడుతల బాలక్రిష్ణ గౌడ్ నూతన గౌడ సంఘం అధ్యక్షుడు, కిషన్



నాయక్ నవ సంఘర్షణ సమితి జాతీయ కోఆర్డినేటర్, రంగ భాస్కర్ సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర నాయకుడు సారా సాయికుమార్ గౌడ్, ఉపెందర్ గౌడ్ అంబాల మల్లేష్ గౌడ్ లింగ స్వామి గౌడ్ నాని నితీష్ బాబు లు పాల్గొని ఘణ నివాళులు అర్పించడం జరిగినది.

# ప్రజలకు మంచి చేయడమే ఉద్దేశం

**- సమాజంలో మార్పు రావాలి**

**- రాజకీయాల్లో రావడానికి ఉద్యోగంలో ఎదురైనా అనుభవాలే ప్రధాన కారణం**

**- మాజీ డిఎస్పీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి గంగాధర్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక): సంచార జాతిలో జన్మించి ఉన్నత ఉద్యోగం సాధించి ఉద్యోగాన్ని సైతం వదులుకొని యువతకు, ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతోనే పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని ఎమ్మెల్సీ అభ్యర్థి మధనం గంగాధర్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం నిర్వహించి మీడియా సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గంగాధర్ మాట్లాడారు. చిన్నతనం నుండి భిక్షువుగా, బాల కార్మికుడిగా, పేపర్ బాయ్ గా పనిచేసి ఎస్సైగా ఉద్యోగం సాధించి డిఎస్పి వరకు ప్రమోషన్లు పొందానని తెలిపారు. అలాగే తన సర్వీసులో అనేక అవార్డులు రివార్డులు సొంతం చేసుకున్నానని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో యువ నాయకత్వం ఎంతో అవసరం ఉందని వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నానన్నారు. 26ఏండ్లు గా పోలీస్ శాఖలో వివిధ హెూదాల్లో పని చేశానని.. నా సొంత జిల్లా నిజామాబాద్ అని చెప్పారు. తాను రాజకీయాల్లోకి రావడానికి ఉద్యోగ జీవితంలో ఎదురైనా అనుభవాలు ప్రధాన



కారణమన్నారు.నాకు తోచిన విధంగా సోషల్ సర్వీస్ చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజా క్షేత్రంలోకి వస్తె ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందనే ఆలోచన తో వచ్చనని తెలిపారు. యువత రాజకీయాలలోకి రావాలని సూచించారు.నాలాంటి వ్యక్తులు రాజకీయాల్లోకి వస్తె ఆదరిస్తారని ఆశిస్తున్నారు.ఈ నెల 23నుండి డిసెంబర్ 9వరకు ఓటు హక్కు నమోదు కి మరొకసారి అవకాశం కల్పించిందన్నారు. సమాజంలో వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటూ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని, విద్యావంతులందరూ తనను ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# అమరజీవి తోకల కొమురారెడ్డి వీర మరణాన్ని స్ఫూర్తిగా తీసుకుందాం

**- మేతె లింగారెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు**

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 12(తెలంగాణ పత్రిక)హసన్ పర్తి మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో మంగళవారం రోజు తోకల హంసరెడ్డి ఆధ్వర్యంలో తోకల కొమురారెడ్డి 49 వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి మాట్లాడుతూ దేశంలో సమ సమాజ వ్యవస్థ ఏర్పడాలని, భూస్వామ్య వ్యవస్థ అంతం కావాలని రైతు రాజ్యం రావాలని నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్న సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై 1960లో సిపిఐ పార్టీలో చేరి హన్మకొండ తాలూకా లో పాలేరుల ,రైతాంగ సమస్యలపై బంజరు భూములు పంచాలని ఎల్లాపూర్ నివాసి అయిన కామ్రేడ్ పాడి మల్లారెడ్డి తో కలిసి ప్రజా పోరాటాలను ఉదృతం చేస్తున్న సమయంలో నాటి కాంగ్రెస్ గుండాల చేతిలో1979 లో హత్యకు గురి కావడం జరిగిందని మోతె లింగారెడ్డి తెలిపారు. మధ్య తరగతి కుటుంబం లో పుట్టిన కామ్రేడ్ తోకల కొమరా రెడ్డి ప్రాణ త్యాగం నేటి కార్మిక వర్గానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. 49 సంవత్సరాలుగా కామ్రేడ్ కొమరారెడ్డి వర్ధంతి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తోకల కొమరారెడ్డి కుమారుడు హంస రెడ్డి శాంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తోకల హంసరెడ్డి, కొమురా రెడ్డి మనుమడు కార్తీక్ రెడ్డి గజమాల వేసి నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, నిమ్మర కొమ్ముల గోపాలరావు, గోపరాజు అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పత్తి వెంటనే కొనుగోలు చేసే పత్తి రైతులను ఆదుకోవాలి

**- నాడెం శాంతి కుమార్, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్,**

**- నర్సంపేట నియోజకవర్గం, వరంగల్ జిల్లా**

నర్సంపేట నవంబర్ 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి)కాటన్ అసోసియేషన్ (సీసీఐ) నిర్ణయంతో రైతులు ఇబ్బందులకుగురవుతున్నారు. సీజన్ ప్రారంభంలో వర్షాభావ ఆ తర్వాత భారీవర్షాలతో పత్తిచేలుజాలు పట్టిపోయాయితెగుళ్లు, చీడపీడల బెడద కూడా ఈ సారి తీవ్రంగా ఉంది. ఫలితంగా దిగుబడి ఎకరానికి 10-12 క్వింటాళ్లకు బదులు. 5- 6 క్వింటాళ్లకు పడిపోయింది. ఒకపక్క పంట దిగుబడి తగ్గి ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ కూలీలు ఖర్చులు ఎక్కువైపోయి ఆర్థిక భారంతో ఆందోళన చెందుతున్న రైతన్నలు. పండించిన ఆ కాస్త పంట నైనా అమ్ముకొని పంట పెట్టుబడి కొరకు చేసిన అప్పులు కొంత మేరకైనా తీరుద్దామని లోపే సీసీఐ ఎల్ 1,2,3 నిబంధనలు పెట్టడం వలనసోమవారము నుండి జిన్నింగ్ మిల్లర్ల సమ్మెతో కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతు సోదరులు ఆందోళన చెందుతున్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతులను ఆదుకుంటున్నామని గొప్పలు చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పత్తి రైతుల సమస్య మీద ఒక అవగాహన లేకుండా గాలికి వదిలేసినారు.తెలంగాణ జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ వారి కొనుగోలు బందు పెట్టడంతో రైతు సోదరులు రోడ్డు మీద పడే పరిస్థితి కల్పించిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వాలు కనువిప్పు కలిగి వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి పత్తిని కొనుగోలు చేయించి రైతు సోదరులను ఆదుకోవాలని ఒక రైతు బిడ్డగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

## గ్రూప్ 3 పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

**- అలసత్వం ప్రదర్శించిన, నిబంధనలు అతిక్రమించిన చర్యలు కఠిన తప్పవు**

**- ప్రతి సెంటరుకు ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ను,నియమించడం జరిగింది**

**- విద్యార్థులు పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్ళడానికి అనుమతి లేదు**

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్**





వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలంగాణ పత్రిక గ్రూప్ 3 పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు డిపార్ట్మెంటల్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్,రూట్ ఆఫీసర్స్,ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించి అధికారులకు వారి బాధ్యతలపై అవగాహన కల్పించారు. వనపర్తి జిల్లాలో మొత్తం 8312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు రాయనున్నారు.వీరికి వనపర్తి, కొత్తకోటలో కలిపి 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణ మాదిరిగానే గ్రూప్ 3 పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాలని,ఏమాత్రం అలసత్వం ప్రదర్శించిన,నిబంధనలు అతిక్రమించిన చర్యలు కఠినంగా ఉంటాయనీ హెచ్చరించారు. ప్రతి సెంటరుకు ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ను,నియమించడం జరిగిందని,వారు చీఫ్ సూపరింటెండెంట్,రూట్ ఆఫీసర్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్ తో సమన్వయం చేసుకుంటూ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు ఉన్నాయా లేవా అని చూసుకొని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పరీక్ష కేంద్రంలోని ఒక్కో రూమ్ లో విద్యార్థులను ఏ విధంగా కూర్చోబెట్టాలి అనేది ముందుగానే సూక్ష్మ ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. పరీక్ష రోజున డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ తో పాటు ఏ ఒక్క వ్యక్తి మొబైల్ ఫోన్ తో పరీక్షా కేంద్రంలోకి వెళ్ళడానికి వీలు లేదని తెలిపారు.కేవలం చీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే అనుమతి ఉంటుందని అదికూడా ఛాంబర్ దాటి బయటికి తీసుకెళ్ళడానికి వీలు లేదన్నారు. ప్రతి ఇన్విజిలేటర్ తో పాటు విద్యార్థులు ప్రతి ఒక్కరినీ చెక్ చేసి పంపించాలని ఆదేశించారు.నవంబర్ 17 న ఉదయం 10 గంటల నుండి 12.30 వరకు జరిగే పరీక్షకు విద్యార్థులను ఉదయం 8.30 నుండి 9.30 వరకు అనుమతించాలని, 9.30 తర్వాత వచ్చే విద్యార్థులకు అనుమతి లేదన్నారు.అదే మధ్యాహ్నం పరీక్ష 3 నుండి 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందనీ వీరికి మధ్యాహ్నం 2.30 తర్వాత అనుమతి లేదన్నారు.పరీక్షా కేంద్రానికి వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా తన ఒక గుర్తింపు కార్డును (ఒరిజినల్ ) తీసుకొని రావాల్సి ఉంటుందని ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు విద్యార్థి అతనేనా కాదా అనేది ధృవీకరించుకొని లోపలికి పంపించాలన్నారు.ప్రతి విద్యార్థికి బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులు పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్ళడానికి అనుమతి లేదని సూచించారు.పరీక్ష సమయం పూర్తి అయ్యాక మాత్రమే ఒ.యం.ఆర్ షీట్ తీసుకొని విద్యార్థిని బయటికి పంపించాలని, పరీక్ష జరుగుతుండగా మధ్యలో ఎట్టి పరిస్థితుల్లో బయటికి వదలడం జరగొద్దని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ లు పరీక్ష జరుగుతున్న సమయంలో ఆకస్మిక తనిఖీకి నిర్వహిస్తూ పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రూట్ ఆఫీసర్లు కేటాయించిన రూట్ ల వారీగా సమయానికి ప్రశ్న పత్రాలు, ఒ.యం.ఆర్ షీట్ లు పరీక్ష కేంద్రాలకు తరలించడం, పరీక్ష పూర్తి కాగానే భద్రంగా స్ట్రాంగ్ రూమ్ కు తరలించే బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్, పరీక్షల నోడల్ అధికారి సంచిత్ గంగ్వార్, రీజినల్ కోడినేటర్ రామ్ నరేష్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ కాలనీలో సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున నగర్ కాలనీ లో నూతన కార్యవర్గం మరియు అధ్యక్షులు అశోక్ చారి అభ్యర్థన మేరకు మల్లికార్జున నగర్లో వివిధ శాఖల అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన చేసి పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి వాడికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించడం జరిగింది,అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ వీధి నెంబర్ 4,5,6,7 లో బాగా దెబ్బతిన్న సిసి రోడ్లకు కొత్త సిసి రోడ్లకు ప్రతిపాదనలు తయారు చేయాలని, చెరువు కట్ట నుండి వచ్చే కుక్కల బెడదకు చైన్ లింకు వెల్సింగ్ ఏర్పాటు చేయాలని, పెద్దమ్మ టెంపుల్ ప్రహరీ గోడకు కాంక్రీట్తో కూడా ఏర్పాటు చేయుటకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని, చెరువు నుండి వచ్చే ట్రంక్ లైన్ లో మట్టి నిండిందని వాటిని వెంటనే క్లియర్ చేసే విధంగా చూడాలని, కొన్ని వీధుల్లో ఎలక్ట్రికల్ స్తంభాలను మరియు స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది, పైన ప్రతిపాదించిన పనులన్నిటికీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నిధులు శాంక్షన్ చేయించి పనులు పూర్తి చేస్తానని కాలనీ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ హామీ ఇవ్వడం జరిగింది, కార్యక్రమంలో జిహెచ్ఎంసి వివిధ శాఖల అధికారులు సిబ్బంది డి ఈ వినీల్ కుమార్ గౌడ్, ఏ ఈ వినీత్ రావ్ వాటర్ వర్క్స్ ఏఈ సత్యనారాయణ సూపర్వైజర్ ఉపేందర్, శానిటేషన్ సూపర్వైజర్ జగన్, ఎలక్ట్రికల్ స్ట్రీట్ లైట్స్ బాలరాజ్ , హార్టికల్చర్ బాలు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, శ్యామ్ మల్లికార్జున్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ,టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,



## మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట నవంబర్ 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి) దుగ్గొండి మండలం మందపల్లి గ్రామంలో కరెంటు షాక్ తో మరణించిన కీ"శే" వరికెల గోవర్ధన్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మరియు నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ , మరియు దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు ,రేవూరివెంకట్ రెడ్డి ,గ్రామ పార్టీ అధ్యక్షులు రాజేశ్వర చార్యులు ,నర్సంపేట బ్లాక్ యూత్ వర్కింగ్ అధ్యక్షులు ద్యాగం శివాజీ, మండల యూత్ వర్కింగ్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ మరియు సుకినే నాగరాజు, మండల నాయకులు బండారి ప్రకాష్ , అమ్మ రోహిత్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాళోజి జాతీయ స్మారక పురస్కార అవార్డు గ్రహీత


**- కవి కేశవరాజు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమంతిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామం నివాసి కవి కేశరాజు వేంకట ప్రభాకర్ రావు హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారు, మరియు భారత్ కల్చరల్ అకాడమీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం లో పాల్గొన్నారు, వీరు భాషాభివృద్ధికి చేస్తున్న కృషిని ,భారత కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగబాల సురేష్ కొనియాడారు, అందుకుగాను కాళోజి జాతీయ స్మారక పురస్కారం అందించి దుశ్శాలువతో సన్మానం చేసినారు. పురస్కారం అందుకున్న కేశరాజు వెంకట ప్రభాకర్ రావు ని,సినీ గేయ రచయిత నంది అవార్డు గ్రహీత అయిన సాధనాల వెంకట స్వామి నాయుడు,ప్రముఖ రచయిత్రి శశిబాల పలువురు ప్రముఖులు అభినందించారు .



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీ.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు ప్రముఖులు

ఎలిగేడు, నవంబర్12, (తెలంగాణ పత్రిక)- ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు నివాసంలో సుల్తానాబాద్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ చందర్ రావు మరియు గట్టేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజమౌళి , విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు లక్ష్మి నారాయణ, మరియు వేగోలపు శంకర్, అదేవిధంగా వారి అనుచరులు బి.ఆర్.ఎస్ పార్టీని వీడి గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారందరికీ



కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి సదారంగా ఆహ్వానించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 12:సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ నల్గొండ జిల్లా, హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాలియా పరిధిలో కోతలు ఎప్పుడు పూర్తవుతాయని ? రైతులు ప్రైవేటు మిల్లులు, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువెళ్తున్నారా? ఈ ప్రాంతంలో ఏ రకం ధాన్యం ఎక్కువగా పండుతున్నదని ? జిల్లా కలెక్టర్ అడిగారు.ఈ ప్రాంతంలో సన్నధాన్యం ఎక్కువగా పండుతుందని, డిసెంబర్ 15 నాటికీ కోతలు పూర్తవుతాయని, ప్రైవేటు మిల్లులకు కూడా రైతులు ధాన్యాన్ని తీసుకువెళ్తారని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, రైతులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. మహేంద్ర రకం దాన్యం త్వరగా తేమ శాతం తగ్గడం లేదని, ధాన్యం ఉత్పత్తి తక్కువగా వస్తున్నదని, అందువల్ల ఈ విషయంపై ఒక నిర్ణయం తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేసారు.కొనుగోలు కేంద్రంలో ఉన్న బి పి టి, మహేంద్ర ,ఇతర అన్ని రకాల ధాన్యాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.అంతేకాక తేమ శాతాన్ని సైతం పరిశీలించారు.కాగా మార్కెట్ కు వచ్చిన ఎక్కువ శాతం దాన్యం పూర్తి నాణ్యత ప్రమాణాలు లేకుండా రావడం గమనించి, చేత్తా, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఒకవేళ సరైన తేమ శాతంతో ధాన్యం కేంద్రాలకు వస్తే వెంటనే కొనుగోలు చేయాలని, అనవసరంగా జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ చెప్పారు.ఎంతమంది హమాలీలు ఉన్నారని? ఎన్ని లారీలు ఉన్నాయని ?అడిగి తెలుసుకోగా ,30 మంది హమాలీలు ఉన్నారని, అవసరం బట్టి లారీలను ఏర్పాటు చేస్తున్నామని కాంట్రాక్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.వచ్చేవారం ఎక్కువగా ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున ,ఎక్కువ లారీలనుఏర్పాటు చేయాలని, అలాగే 60 మంది హమాలీలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఎం. దుర్గారెడ్డి ,ఎంపీడీవో సుజాత, తహసిల్దార్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## అమరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం..!

**- ఈనెల 16న దుబ్బాకలో ముగింపు సభ**

**- పీడీఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక): ప్రగతిశీల విద్యార్థి ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థి అమరవీరుల ఆశయ సాధన కోసం విద్యార్థులంతా ఉద్యమించాలని పీడీఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ పిలుపునిచ్చారు. విద్యార్థి అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం సిద్దిపేటలోని జిఎన్ఆర్ కళాశాలలో సంస్మరణ సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్వి. శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ దోపిడీపీడనలేని సమ సమాజం కోసం తపించి జార్జిరెడ్డి మొదలు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి , కోలాశంకర్, రంగవల్లి, స్నేహలత , మారోజు వీరన్న లాంటి అనేకమంది విప్లవ వీర కిశోరాలు తమ విలువైన ప్రాణాలను అర్పించారని అన్నారు. పీడీఎస్యు సిద్ధం పది దశాబ్దాల కాలంగా శాస్త్రీయ విద్యాసాధన కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థి ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల వారోత్సవాలను వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ముగింపు సభను నవంబర్ 16వ తేదీన దుబ్బాక డివిజన్ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గణేష్, సంఘం నాయకులు చెప్యాల యాదగిరి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా లక్ష దీపోత్సవం



**- కార్తీకదీపం వెలిగించి మొక్కలు చెల్లించుకున్న మహిళలు**

పాలకుర్తి,నవంబర్ 12(తెలంగాణ పత్రిక):శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి దేవాలయ కళ్యాణమంటప ప్రాంగణం లో మేళ తాళాల మధ్య భజన సంకీర్తనల మధ్య అత్యంత వైభవోపేతముగా లక్ష దీపోత్సవం, ఆహా అభిషేకం నిర్వహించారు. మహిళలు పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి మొక్కలు చెల్లించుకున్నారు. లక్ష దీపోత్సవంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, స్వామివారి ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. అనంతరం లక్ష దీపోత్సవంలో అనంతరం పాలకుర్తి మండలం ధర్దేపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి సువర్ణ సోమయ్య, ఇమ్మడి ధనప్రియ- కిరణ్ ల ఆధ్వర్యం 1000 మందికి మహన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు. సూపర్డెంట్, కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అమ్మఒడి102 వాహన సేవలు



ఏటూరు నాగారం ములుగు నవంబర్12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం ముత్తాపూర్ గ్రామానికి చెందిన గీత అనే గర్భిణీ స్త్రీ కి ప్రసవ సమయం రావడంతో వైద్యుల సూచన మేరకు ఆసుపత్రిలో చేరాలని సూచించగా అర్ధరాత్రి 102 అమ్మ ఒడి వాహనానికి సమాచారం అందించగా తక్షణమే స్పందించిన అమ్మ ఒడి వాహన కెప్టెన్ నవీన్ గర్భిణీ స్త్రీ ఇంటికి చేరుకొని సురక్షితంగా అమ్మఒడి వాహనంలో జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లి ఆసుపత్రిలో చర్పించడం జరిగిందని ములుగు జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. ఇదివరకు గర్భిణీ స్త్రీలు నెలవారి చెకప్ ల కోసం వివిధ గ్రామాల నుండి మండల కేంద్రాల్లోని సామాజిక ఆసుపత్రులకు లేదా జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రులకు పగటిపూట మాత్రమే తీసుకెళ్లి మరల ఇంటి వద్ద చేర్చేవారు, కానీ ఇప్పటినుండి రాత్రి సమయాల్లో కూడా పురిటి నొప్పులు వచ్చి ప్రసాదం దగ్గర పడి వైద్యులు చెప్పినట్లుగా ఆసుపత్రిలో చేరండి అని చెప్పిన గర్భిణీ స్త్రీలు 24 గంటలు ఏ సమయంలోనైనా 102 కి కాల్ చేసి సమాచారం అందించిన వెంటనే ఇంటికి వచ్చి తీసుకెళ్తారని అన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో ప్రసవం అయిన బాలింతలు జిల్లా మరియు మండల కేంద్రాల ఆసుపత్రుల నుండి వారి స్వస్థలం మారుమూల ప్రాంతాల వరకు 102 వాహనాల్లో ఉచితంగా తీసుకెళ్లి ఇంటి వద్ద చేరుస్తారని జిల్లా వ్యాప్తంగా ఉన్న గర్భిణీ స్త్రీలు బాలింతలు ఈ ఉచిత సేవలువినియోగించుకోగలరని జిల్లా 108 102 అత్యవసర వాహనాల కార్య నిర్వహణ శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు.

## కోతి విగ్రహాన్ని ప్రతిష్టించిన గాంధీనగర్ యువకులు



- విద్యుత్ షాక్ తో మృతి చెందిన కోతి..
- కోతి విగ్రహాన్ని అందజేసిన పోటు సుధీర్ రెడ్డి మౌనిక దంపతులు..
- మహా అన్నప్రసాదం ఏర్పాటు.

చిగురుమామిడి, నవంబర్12(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో విద్యుత్ శాఖతో మృతి చెందిన కోతి విగ్రహాన్ని గాంధీనగర్ యూత్ సభ్యులు మంగళవారం ప్రతిష్టించారు.నవంబర్ 2న గాంధీ చౌరస్తా వద్ద విద్యుత్ షాక్ కు గురైన కోతిని కాపాడేందుకు గాంధీనగర్ యూత్ సభ్యులు చాలా ప్రయత్నం చేసినప్పటికీ ఆ కోతి రెండు రోజుల తర్వాత మృత్యువాత పడింది. దీంతో గాంధీనగర్ యూత్ సభ్యులు పొన్నం శ్రీనివాస్,ధరణి కన్స్ట్రక్షన్స్,నారాయణపురం శ్రీనివాస్, అనుమోజు వెంకటరమణ,కోనేటి భాస్కర్, పన్యాల శ్రీధర్ రెడ్డి తదితరుల సహాయంతో కోతి గద్దెను నిర్మించారు.కీర్తిశేషులు పోటు కనకా రెడ్డి జ్ఞాపకార్థం పోటు సుధీర్ రెడ్డి మౌనిక కుటుంబ సభ్యులు కోతి విగ్రహాన్ని బహుకరించారు.అర్చకులు నాగయ్య శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం హనుమాన్ భక్తులకు, ప్రజలకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని బొమ్మ దేని రవీందర్ సహకారంతో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గాంధీనగర్ యూత్ సభ్యులు చకిలం శ్రీనివాస్,కాశవేణి రాజు, పెనుకుల తిరుపతి, గొడుగుల ఆంజనేయులు, కమిలికారి శ్యామ్, వడ్లూరి నరేష్, పెనుకుల సంపత్, అనుమోజు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబం సర్వే తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 12: జిల్లా కలెక్టర్ హాలియా మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వను తనిఖీ చేశారు. ఆరవ వార్డు లో 95 గృహాలకు గాను, ఇప్పటివరకు 34 గృహాల సర్వే పూర్తి చేయడం జరిగిందని ఎన్యుమరేటర్ కృష్ణవేణి జిల్లా కలెక్టర్ కు తెలుపగా , సర్వే తీరును పరిశీలించిన అనంతరం ఆమె సంతృప్తి వ్యక్తం చేసి సర్వే బాగా చేస్తున్నారని అభినందించారు.అనంతరం ఆమె ఊట్కూరు గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమను పరిశీలించారు. కొనుగోలు చేసి మిల్లులకు పంపించేందుకు బ్యాగులలో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని చెప్పారు. వాతావరణం వర్షం వచ్చే అవకాశం ఉన్నందున సరైన తేమతో వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి పంపించాలని ఆదేశించారు.జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఎం. దుర్గారెడ్డి ,ఎంపీడీవో సుజాత, తహసిల్దార్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# కెసిఆర్ హయాంలో ఇచ్చిన 50 కోట్ల రూపాయల జీవో 34కు నల్ల సిరాభిషేకం చేసిన సిపిఐ కౌన్సిలర్లు

- మానుకోట మున్సిపాలిటీకి 50 కోట్ల కేటీఆర్ ఆవిష్కరించిన పైలాన్ చుట్టూ నల్ల వస్త్రం చుట్టి నల్ల జెండాలతో సిపిఐ వినూత్న నిరసన ఆందోళన
- కెసిఆర్-బీఆర్ఎస్ ప్రభుత్వం మానుకోట మున్సిపాలిటీకి ఇచ్చిన 50 కోట్ల గారడి జీవో నెంబర్ 34 పై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరపాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 12( తెలంగాణ పత్రిక)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నేడు సిపిఐ కౌన్సిలర్లు సిపిఐ ఆధ్వర్యంలో నాడు కెసిఆర్ ఇచ్చిన 50 కోట్ల జీవో నెంబర్ 34 కు నల్ల సిరాబీషేకం నిర్వహించారు.అనంతరం మానుకోట మున్సిపాలిటీకి 50 కోట్ల కేటీఆర్ ఆవిష్కరించిన పైలాన్ చుట్టూ నల్ల వస్త్రం చుట్టూ నల్ల జెండాలతో సిపిఐ వినూత్న నిరసన ఆందోళన చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ మానుకోట మున్సిపాలిటీ ప్రజలను నాడు కెసిఆర్,బీఆర్ఎస్ ప్రభుత్వం 50 కోట్లు ఇస్తున్నామని మభ్యపెట్టి దగా చేసిందన్నారు.కోట్లు..కోట్లు.. 50 కోట్లు అంటూ మానుకోట మున్సిపాలిటీ వార్డుల అభివృద్ధి లేకుండా చేశారన్నారు.కెసిఆర్,కేటీఆర్ లు మానుకోట జిల్లాకు తమ పదేళ్ల కాలంలో గుండు సున్నా ఇచ్చారన్నారు.నాడు మాజీ ఎమ్మెల్యే వార్డుల్లో తిరిగి ఇష్టం వచ్చినట్టు గొప్పలకు పోయి వార్డుకు 50 లక్షలు ఇస్తాం..మా కేసీఆర్..మా కేటీఆర్ ఇచ్చారని ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు.వార్డుకు 50 లక్షలు అంటూ 50 పైసలు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మానుకోట జిల్లాకు, పట్టణానికి తమ హయాంలో నిధుల విషయంలో వైఫల్యం చెందిందన్నారు.కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 50 కోట్ల గారడీ జీవో నెంబర్ 34 పై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానుకోట మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు విడుదల చేసి మానుకోట అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కేసీఆర్ బూటకపు జీవో నెంబర్ 34 పై నల్ల సిరా తో అభిషేకం చేసి వినూత్న నిరసన తెలిపి అనంతరం కేటీఆర్ ఆవిష్కరించిన పైలాన్ చుట్టూ నల్ల వస్త్రం నల్లజెండాలతో నిరసన తెలపడం జరిగింది.అంతకుముందు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో 18,27,29 వార్డులలో సిపిఐ శ్రేణులు టెండర్లు వేసి నిధులు రాని రోడ్లపై నిరసన ఆందోళనలు మూడు వార్డుల్లో చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్



సారధి రెడ్డి,పెరుగు కుమార్,దేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న,వీరవెల్లి రవి,వెలుగు శ్రావణ్,నర్రా శ్రావణ్,మాలోతు రవీందర్, ఎండి మహమూద్,ఆబోతు అశోక్,జలగం ప్రవీణ్,వంకాయలపాటి చిరంజీవి,చిదిరాల జ్ఞానేశ్వర్,తోట రాజకుమారి, మందశంకర్,హర్షవర్ధన్,నక్క నాగార్జున,రాగం మల్లయ్య, చిలువేరు వికాస్, రేషపల్లి సాయిబోళ్ల,భద్రయ్య, కూరాకుల పాల్ ,గారా రవిచంద్రబోస్ ,కోన సత్యం, వేణు ,రాజేష్ ,లక్ష్మణ్, పామర్ మురళి ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విధినిర్వహణ మా బాధ్యత-మాకంటూ ఆత్మగౌరవం ఉంటుంది

- కడుపుకోతకు గురైన తల్లిదండ్రుల బాధను ఎవరైనా అర్థం చేసుకోవాల్సిందే..
- నిష్పక్షపాతంగా పనిచేస్తున్న పోలీసులకు సైతం కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని ప్రజలు మరవద్దు
- నిర్మల్ జిల్లా పోలీస్ అసోసియేషన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-12-తెలంగాణ పత్రిక:- బాసర ట్రిబుల్ ఐటీ లో స్వాతి ప్రియ పియుసి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం జిల్లాలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే అందుకు పలువురు విద్యార్థి సంఘం నాయకులు ముఖ్యంగా ఏబీవీపీ నాయకులు విద్యార్థిని మృతిపై ఆందోళన వ్యక్తం చేస్తూ ట్రిబుల్ ఐటీ ప్రధాన ద్వారం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన విషయం కూడా తెలిసిందే, అదే సమయంలో ట్రిబుల్ ఐటీ లో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది సైతం వారిని చదరగొట్టే సమయంలో ఏబీవీపీ నాయకులు ఒకరికి గాయాలైన విషయం తెలిసిందే అదే అంశంపై సోమవారం రోజే నిర్మల్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారి స్పందించి లాటి చార్జి చేసిన అంశంపై సమగ్ర విచారణ జరిపి తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విషయం సోమవారం నుండి మంగళవారం వరకు సామాజిక మాధ్యమాలతో పాటు ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియాలో సైతం వచ్చిన విషయం తెలిసిందే. అయితే స్వాతి ప్రియా ఆత్మహత్య చేసుకున్న తర్వాత ట్రిబుల్ ఐటీ యాజమాన్యం అందించిన సమాచారం మేరకు బాసర పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై గణేష్ మరియు బాసర ట్రిబుల్ ఐటీ పోలీసుల ఆధ్వర్యంలో స్వాతి ప్రియ మృతదేహాన్ని భైంసాఏరియా ఆసుపత్రికి తరలించారు. కారణం ఇలాంటి ఘటన జరిగింది అని యాజమాన్యం నుండి సమాచారం అందుకున్న బాసర ఎస్సై గణేష్ హుటాహుటిన ట్రిబుల్ ఐటీ చేరుకొని భైంసా ఏరియా ఆసుపత్రికి స్వాతి ప్రియుడు తీసుకెళ్లారు అక్కడికి తీసుకెళ్లిన తర్వాత ఆస్పత్రి వర్గాలు స్వాతి ప్రియ అప్పటికే మృతి చెందిందని తెలియజేయడంతో అక్కడే ఉన్న మార్చురీ గదిలో స్వాతి ప్రియా మృతదేహాన్ని ఉంచాల్సి వచ్చింది. దీంతో ట్రిబుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద ఆందోళన మరోవైపు భైంసా ఏరియా ఆసుపత్రి వద్ద స్వాతి ప్రియ తల్లిదండ్రులు సోమవారం సాయంత్రం చేరుకున్నాక తమ బిడ్డ ఒక గంట ముందు తమకు ఫోన్ చేసి మాట్లాడిందని గంట తర్వాత ఆత్మహత్యకు ఎలా పాల్పడుతుందని విలపిస్తూ కూతురు చనిపోయిందని బాధలోనో లేక తమకు సమాచారం ఇచ్చినప్పటికీ మేము వచ్చే వరకు ఎందుకు ఆగలేదంటూ పోలీసులపై తల్లి ఉజ్వల మండిపడుతూ ఎస్సై గణేష్ కాలర్ పట్టుకుని అడుగుతున్న వీడియో కాస్త వైరల్ అవ్వడంతో.. మంగళవారం ఉదయం జిల్లా పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల కి తల్లి ఉజ్వలపై కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఫిర్యాదును అందించారు. కన్నబిడ్డ చనిపోయింది అన్న బాధలో తన తల్లి ఉజ్వల అలా ప్రవర్తించినప్పటికీ నిష్పక్షపాతంగా నిబద్ధతతో పనిచేస్తున్న పోలీస్ సిబ్బందిని మరింత నిరుత్సాహపరిచేలా ఆ వీడియో వార్తల్లో పదేపదే రావడంతో ఆ ఉద్రిక్త వాతావరణంలో విధి నిర్వహణ సక్రమంగా చేసినందుకు ఆ తల్లి కాలర్ పట్టుకోవడం జిల్లా పోలీసులను ఒకంత బాధపరిచేలా చేసిందని ఎస్పీకి అందించిన ఫిర్యాదు పత్రంలో ఉన్న సారాంశం అది. నిజానికి నిర్మల్ జిల్లా పోలీసులు "నిర్మల్ పోలీస్ మీ పోలీస్" లో భాగంగా జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయాలలో చాక చక్యంగా వ్యవహరిస్తూ ఎలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు శాయశక్తుల పని చేస్తున్నారని గుర్తుచేశారు. అలాంటిది పోలీసు వారికి సైతం కుటుంబం ఉంటుందని ఆ వీడియో చూసిన పోలీసుల కుటుంబ సభ్యులను సైతం ఒకానొక సమయంలో నిరుత్సాహపరిచే విధంగా ఉండడమే కాకుండా కాస్త బాధపడే అంశమేనని తమకి సైతం భార్య, పిల్లలు, కుటుంబాలు అన్ని ఉన్నాయని ప్రజలు సంయమనం పాటిస్తూ పోలీసులకి సహకరిస్తే



తప్పకుండా ఎలాంటి సంఘటనలు అయినా ప్రజలకు అండగా ఉండేందుకు మరియు న్యాయం జరిగేలా తమ వైపు నుండి తప్పకుండా పని చేసి తీరుతామని తెలుపుతూ జిల్లా పోలీసు ఉన్నతాధికారికి స్వాతి ప్రియా తల్లిపై కేసు నమోదు చేయాలి అంటూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కన్న కూతురు చనిపోయిన సంగతి తెలుసుకున్న తల్లి బాధలో ఉండి పోలీసులను అడిగినట్లు భావిస్తున్నామని ఆ ఘటన జరిగిన తర్వాత ఆ సందర్భంలో ఎవరున్నా కడుపుకోతకి గురైన బాధితులు స్పందించే తీరు స్వాగతిస్తున్నామని తెలుపుతూ పోలీసులను సైతం కొంచెం అర్థం చేసుకునే విధంగా వ్యవహరించి ఉండి ఉంటే బాగుండేదని కోరుతూ జిల్లా ఉన్నతాధికారికి జిల్లా పోలీస్ అసోసియేషన్ తరపున విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు.

# ప్రతీ ఇంటిని సందర్శిస్తూ పక్కాగా సమగ్ర సర్వే చేపట్టాలి

- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-12-తెలంగాణ పత్రిక:- జిల్లా వ్యాప్తంగా ప్రతి నివాస ప్రాంతంలోని ప్రతి ఇంటిలో సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని ఎ.ఎన్ రెడ్డి కాలోని, రాంనగర్ లలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే కోసం హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ సందర్భంగా ఇళ్లకు అతికించిన స్టిక్కర్లపై నమోదు చేసిన వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వే ఫారంలోని ప్రశ్నావళి ప్రకారం నిర్ణీత నమూనాలో సమాచారాన్ని సేకరిస్తున్నారా లేదా అన్నది తనిఖీ చేశారు. ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్యూమరేటర్ కు సూచించారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాల సేకరణ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? కొత్తగా గమనించిన అంశాలు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా నిర్ణీత కోడ్ లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలని సూచించారు. ప్రతీ ఎన్యూమరేటర్ రోజుకు సగటున కనీసం 15 ఇళ్లను సందర్శిస్తూ సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్యూమరేటర్లకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ, సర్వే ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్లను ఆదేశించారు. ప్రతీ ఎన్యుమరేటరు సమయానికి నిర్దేశించిన ఎన్యుమరేషన్ బ్లాకుల్లో సర్వేను చేపట్టాలన్నారు. సర్వే నిర్వహించే కుటుంబాల సభ్యులు ఎవరైనా అందుబాటులో లేనట్లయితే వారి గుర్తింపు పత్రాల ఆధారంగా వారి వివరాలు నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకు పూర్తయిన సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



కమిషనర్ ఖమర్ అహ్మద్, మెప్మా పిడి సుభాష్, తహసీల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు పెంచాలని కలెక్టర్‌కి వినతి పత్రం

- కలెక్టర్ ని కలిసి విన్నవించుకున్న ఆశా వర్కర్లు

భీమారం నవంబర్12 (తెలంగాణపత్రిక ):ఆశా వర్కర్లు జీతాలు పెంచాలని సమస్యల పరిష్కారం కోసం జిల్లా అధ్యక్షురాలు ఆకుల వాణి ఆధ్వర్యంలో కలెక్టర్ దీపక్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్నామని ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖకు మధ్య వారధిగా ఉన్నామని వారు తెలిపారు. మాకు ఏ పని చెప్పినా చేస్తున్నామని గ్రామాలలో ప్రతి ఆశా వర్కర్ ఎనిమిది గంటలు పనిచేస్తున్న ఇన్సెంటివ్ మాత్రం 9750 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని పెరుగుతున్న ధరలకు మా జీతాలు సరిపోవటం లేదని తెలిపారు. ఇంకా డిఏ లాంటి సౌకర్యాలు లేవని ముఖ్యంగా ఉద్యోగ భద్రత 18 వేల జీతం ఏఎన్ఎం జిఎన్ఎం పోస్టులలో ఆశా వర్కర్లకు వెయిటేజీ మార్కుల వర్తింపు ఉండాలని యాక్సిడెంట్లలో ఆశా వర్కర్ల కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా హెల్త్ కార్డులు ప్రభుత్వ పథకాలు అన్ని ఆశా



వర్కర్లకు అందేలా చూడాలని అన్నారు. కార్యక్రమం లో అధ్యక్షురాలు ఆకుల వాణి, ఉపాధ్యక్షురాలు లీల, సహాయ కార్యదర్శి స్వప్న, కార్యదర్శి సుజాత, కోశాధికారి శ్రీలత,గీత, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ కు అతి ఉత్కృష్ట సేవా పతకం

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 12(తెలంగాణ పత్రిక)పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు కేంద్ర ప్రభుత్వం అందజేసే అతి ఉత్కృష్ట సేవా పతకానికి కేయుసి పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న మల్లారెడ్డి తో పాటు హనుమకొండ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కే. మహేష్ లు ఎంపికైనారు. అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికైన మల్లారెడ్డి దామెర మండలం కొగిలివాయి గ్రామానికి చెందిన కాగా, 1990 సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖ లో చేరి గూడూరు, కొత్తగూడ, సంగెం,సుబేదారి పోలీస్ స్టేషన్ లో పనిచేయడం పోలీస్, జిల్లా అధికారుల నుండి పలు రివార్డులు, ప్రశంస పత్రాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నుండి సేవ, ఉత్తమ సేవా పతకాలను మల్లారెడ్డి అందుకున్నాడు. అలాగే హనుమకొండ జిల్లా, ఉప్పల్ కమలాపూర్ ప్రాంతానికి చెందిన మహేష్ 1996 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో చేరి సిసిఎస్, మీల్స్ కాలనీ, జనగామ పోలీస్ స్టేషన్ లో సమర్ధవంతంగా నిర్వహించారు.